ఆదివారం
27•08•2017

హైదరాబాద్
• వెల.5 రూ.

• సంపుటి 7 • సంచిక 80
• పేజీలు : 18 + 24

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

ఆదివారం
27•08•2017
హైదరాబాద్

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | KHAMMAM | NALGONDA | MAHABUBNAGAR | NIZAMABAD

భూ సర్వే అందరి బాధ్యత

రైతు సంఘాల ఏర్పాటు, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన పూర్తయ్యేంత వరకూ హైదరాబాద్ రావద్దు

ప్రజలతోనే ఉండండి.. కార్యక్రమాలను విజయవంతం చేయండి

ఎన్నికల సంగతి నేను చూసుకుంటా.. మళ్లీ అధికారం మనదే

టీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

దేశంలో ఏ రాష్ట్రంలో చేయనివిధంగా చేపడుతున్న రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన, రైతు సంఘాల ఏర్పాటు కార్యక్రమాలు విజయవంతమయ్యేలా చూడాలని టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. రెండు కార్యక్రమాలు పూర్తయ్యేదాకా పార్టీ ప్రజాప్రతినిధులెవ్వరూ హైదరాబాద్‌లో కనిపించొద్దని చెప్పారు. రైతులతోనే ఉండి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో అస్తవ్యస్తంగా ఉన్న భూ రికార్డులను ప్రక్షాళన చేయడమనే మహాయజ్ఞాన్ని ప్రభుత్వం చేపట్టిందని, దీనిద్వారా ఎన్నో సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన అన్నారు. ఏ భూమి ఎవరిదో తెలియడం ద్వారా వివాదాలు, ఘర్షణలకు చోటు ఉండదన్నారు. భూ రికార్డులను ప్రక్షాళనచేసే కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములై, విజయవంతం చేయాలన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ కమిటీలు, భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాల గురించి సమగ్రంగా వారికి వివరించారు. రైతుల భూములకు సంబంధించి రికార్డుల్లో స్పష్టత ఉంటే వారు రుణాలు తీసుకోవడం సులువవుతుందని, భూమిపై హక్కుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. 'కష్టపడి తెలంగాణ సాధించుకున్నం. దీనిని బంగారు తెలంగాణగా మార్చుకోవాలి. ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కరిస్తే వారే మనల్ని గెలిపించుకుంటరు. దీనికి మీరందరూ కష్టపడి పనిచేయాలి. గ్రామాల్లో అందుబాటులో ఉండాలి. ఈ కార్యక్రమం పూర్తి అయ్యేవరకు నియోజకవర్గంలోనే ఉండాలి. హైదరాబాద్‌లో ఎవ్వరూ కనపడొద్దు. ఏమైనా పనులుంటే వాయిదా వేసుకోండి' అని సీఎం కేసీఆర్ చెప్పారని సమాచారం. రైతు కమిటీలు, భూ రికార్డుల ప్రక్షాళన నియోజకవర్గాల వారీగా ఏ విధంగా చేశారు? ఎంతవరకు చేయగలిగారు? అనేది నివేదిక రూపంలో అందించాలని కేసీఆర్ సూచించారు. జిల్లాస్థాయిలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సమన్వయంచేసే బాధ్యత

మిగతా 4వ పేజీలో



శనివారం తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్. చిత్రంలో డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, పార్టీ నేత కే కేశవరావు, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఈటల రాజేందర్, లోక్‌సభలో టీఆర్ఎస్‌పక్ష నేత జితేందర్‌రెడ్డి ఉన్నారు.

ఇదీ షెడ్యూలు

- సెప్టెంబర్ 1నుంచి 9వ తేదీకల్లా గ్రామ, మండల, జిల్లాస్థాయి రైతు సంఘాల సమన్వయ సమితులు ఏర్పాటు చేయాలి.
- గ్రామ కమిటీలో 15 మంది, మండల కమిటీలో 24 మంది సభ్యులుగా ఉంటారు. గ్రామ కమిటీలో అన్ని సామాజిక వర్గాలు ఉండేలా కమిటీల కూర్పు చేయాలి. ఇందులో మూడో వంతు మహిళా రైతులు కూడా ఉండాలి.
- గ్రామ కమిటీలో ఉన్నతో మండల కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.
- వీరికి సెప్టెంబర్ 10 నుంచి 14వ తేదీ వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలి.
- సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు రెవెన్యూ గ్రామం యూనిట్‌గా రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన చేయాలి.

ఆడబిడ్డలకు కేసీఆర్ బతుకమ్మ కానుక

కోటిమందికి చీరెలు

కులమతాలకు అతీతంగా 18ఏండ్లు నిండిన పేద మహిళలందరికీ అందజేత

సెప్టెంబర్ 18 నుంచి 20 వరకు పంపిణీ.. రేషన్‌షాపుల వారీగా ఇవ్వాలని నిర్ణయం

చీరెల నాణ్యతపై ముఖ్యమంత్రి సంతృప్తి.. పంపిణీని పర్యవేక్షించాల్సిందిగా కలెక్టర్లకు ఆదేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

బతుకమ్మ పండుగ రోజు తెలంగాణలోని ప్రతి పేద ఆడబిడ్డ మురిసిపోయేలా రాష్ట్ర సర్కారు కానుకను ఇవ్వనున్నది. నేతన్నకు భరోసా కల్పిస్తూనే.. కులమతాలకు అతీతంగా రాష్ట్రంలోని సోదరీమణులకు చీరెలను ఇచ్చేందుకు సర్వం సిద్ధంచేసింది. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని 18 ఏండ్లు నిండిన పేద మహిళలందరికీ చీరెలను కానుకగా ఇవ్వనున్నట్టు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. రాష్ట్రంలోని 1,04,57,610 మందికి రేషన్‌షాపుల వారీగా సెప్టెంబర్ 18 నుంచి 20వ తేదీ వరకు చీరెలను పంపిణీ చేయనున్నట్టు వెల్లడించారు. కులమతాలకు అతీతంగా పేద మహిళలందరికీ అందజేయనున్నట్టు తెలిపారు. పవర్‌లూం, హ్యాండ్లూమ్ కార్మికులకు ఉపాధి కల్పించడానికి.. వారు తయారుచేసిన చీరెలను కొనుగోలు చేసి పంపిణీకి సిద్ధం చేస్తున్నట్టు కేసీఆర్ చెప్పారు. బతుకమ్మ కానుకగా చీరెలు పంపిణీ చేసే కార్యక్రమంపై ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శుక్రవారం ప్రగతిభవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రులు, ఎంపీలు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించాల్సిందిగా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. పంపిణీ చేసే చీరెల

మిగతా 4వ పేజీలో

డేరాబాబా ఘోరం!



శుక్రవారం పంచ్‌కులాలో డేరా సచ్చా సౌదా కార్యకర్తల విధ్వంసకాండలో అగ్నికి ఆహుతవుతున్న వాహనాలు. (ఇన్‌సెట్) డేరా సచ్చాసౌదా సంస్థ అధినేత బాబా గుర్మీత్ రాంరహీం

రేప్ కేసులో సచ్చాసౌదా అధినేతను దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు

రెచ్చిపోయిన బాబా గుర్మీత్ అనుచరులు..

మండిపోయిన హర్యానా, పంజాబ్.. ఢిల్లీ, రాజస్థాన్‌లోనూ అల్లర్లు..

36 మంది బలి.. 250 మందికి గాయాలు.. భారీగా ఆస్తుల ధ్వంసం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై పంజాబ్ -హర్యానా హైకోర్టు ఆగ్రహం

మోదీ బీజేపీకి కాదు దేశమంతటికీ ప్రధాని అంటూ తీవ్ర వ్యాఖ్యలు

రేపు గుర్మీత్‌కు శిక్ష ఖరారు.. నివురుగప్పిన నిప్పలా పరిస్థితి

హర్యానా రాష్ట్రంలో ప్రశాంతతకు మారుపేరైన పంచ్‌కులా రణరంగంగా మారింది. ఒక చిన్న పొరపాటు.. రెండు రాష్ట్రాల్లో పరిస్థితిని అల్లకల్లోలం చేసింది! లక్షలమంది గుమిగూడుతున్నా.. 144 సెక్షన్ విధించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం.. 36 మరణాలకు.. వందల మంది గాయపడేందుకు, భారీ స్థాయిలో ఆస్తుల విధ్వంసానికి కారణమైంది! పంచ్‌కులా కేంద్రంగా పనిచేసే డేరా సచ్చా సౌదా సంస్థ అధినేత బాబా గుర్మీత్ రాంరహీంను ఒక రేప్ కేసులో సీబీఐ కోర్టు దోషిగా తేల్చడాన్ని జీర్ణించుకోలేకపోయిన ఆయన అనుచరులు.. హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో శుక్రవారం కనీవినీ ఎరుగని రీతిలో విధ్వంసం సృష్టించారు. ఈ అల్లర్లు పొరుగునే ఉన్న ఢిల్లీ, యూపీ రాష్ట్రాలకు కూడా పాకాయి. పంచ్‌కులాలో ఒక దశలో పోలీసులు సైతం ప్రాణాలు అరచేతపట్టుకుని పారిపోయారంటే ఏ స్థాయిలో అరాచకం రాజ్యమేలిందో అర్థం చేసుకోవచ్చు. చివరకు సైన్యం రంగంలోకి దిగడంతో పరిస్థితి సద్దుమణిగినట్టు కనిపిస్తున్నా.. సోమవారం గుర్మీత్‌కు శిక్ష ఖరారు చేయనున్న నేపథ్యంలో పంజాబ్, హర్యానాల్లో వాతావరణం నివురుగప్పిన నిప్పులా మారింది!

వివరాలు 7వ పేజీలో



శనివారం ఖైరతాబాద్‌లో వాననీటిని తొలగిస్తూ ట్రాఫిక్ విధుల్లో పోలీసులు

దంచికొట్టిన వాన

కోరుట్లలో అత్యధికంగా 14.6 సెంటీమీటర్లు.. హైదరాబాద్‌లో 12.8 సెం.మీ.

అల్పపీడనంగా మారనున్న ఉపరితల ఆవర్తనం!.. మరో మూడ్రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రెండు రోజులుగా భారీ వర్షాలు కురిశాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు పలు చోట్ల వానలు పడ్డాయి. జగిత్యాల జిల్లా కోరుట్లలో అత్యధికంగా 14 .6 సెంటీమీటర్ల వర్షం కురిసిందని స్థానిక అధికారులు తెలిపారు. వాగులు వంకలు పొంగిపొర్లాయి. హైదరాబాద్ నగరంలో 12.80 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో లోతట్టు ప్రాంతాలు

మిగతా 4వ పేజీలో



డిప్యూటీ సీఎం కడియం శ్రీహరితో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో ఎంపీ కే కేశవరావు కూడా ఉన్నారు



శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నమస్కరిస్తున్న టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు

భూ సర్వే అందరి బాధ్యత

మూడోపేజీ తరువాయి...

జిల్లా మంత్రులు తీసుకోవాలని ఆదేశించారు.

81 ఏండ్ల తర్వాత మళ్లీ సర్వే

'81 సంవత్సరాల క్రితం నిజాం పాలనలో భూ సర్వే చేశారు. అప్పటినుంచి ఇప్పటి దాకా భూ సర్వే చేపట్టలేదు. ఎనిమిది దశాబ్దాల కాలంలో అనేక మార్పులు సంభవించాయిగానీ అవన్నీ రికార్డుల్లో సరిగ్గా నమోదుకాలేదు. దీంతో భూ రికార్డుల్లో గందరగోళం ఉంది. వాటన్నింటికీ ఈ కార్యక్రమంద్వారా పరిష్కారం చూపవచ్చు' అని సీఎం అన్నారని తెలిసింది. రైతులకు ప్రభుత్వం అందించే పెట్టుబడి పథకానికి ఈ రికార్డుల ప్రక్షాళన కీలకంగా ఉంటుందని చెప్పినట్టు సమాచారం. గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న భూ రికార్డుల ఆధారంగా 85% పైగా వివాదాలు లేని భూములున్నాయని, ఈ భూముల రికార్డుల ప్రక్షాళన సులువుగా పూర్తి అవుతుందని కేసీఆర్ చెప్పినట్టు తెలిసింది. భూమి రికార్డుల్లో పేర్లు సరిగ్గా లేకపోవడంతో వారికి బ్యాంకుల్లో రుణాలు దొరుకడం కష్టమవుతున్నదని, దీంతో వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరుగాల్సి వస్తున్నదని సీఎం పేర్కొన్నారని సమాచారం. వీటన్నింటికీ స్వస్తి పలుకాలంటే భూ రికార్డుల ప్రక్షాళన ఎంతగానో దోహద పడుతుందని సీఎం చెప్పారని తెలిసింది.

రెండు దశలుగా ప్రక్షాళన..

భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా మొదటిదశలో ఎలాంటి వివాదాలు లేని భూముల రికార్డులను సవరించాలని సీఎం అన్నారు. 'కుటుంబసభ్యులు మరణించి, వారసత్వంగా మార్చుకునే వారు, కుటుంబసభ్యుల మధ్య భూముల పంపకాలు జరిగి, రికార్డుల్లో పేర్లు మార్చుకోనివి, తెల్లకాగితాలపై క్రయ విక్రయాలు జరిగిన వాటిని మార్చి రికార్డులకు తుది రూపం ఇస్తారు. ఈ రికార్డులను ఆన్‌లైన్‌లో ఉంచుతారు. గ్రామస్థుల సమక్షంలో వివాదాస్పద భూముల జోలికి వెళ్లకుండా రికార్డుల ప్రక్షాళన చేయాల్సి ఉంది. మొదటి దశ ప్రక్రియనంతటినీ సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 15వరకు పూర్తి చేయాలి' అని ప్రజాప్రతినిధులకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేశారని తెలిసింది. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనతో.. దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలు కొలిక్కి వస్తాయని సీఎం అన్నారు. భూవివరాలతోపాటు యాజమానుల వివరాలు తెలుస్తాయని, బినామీల పేర్లు సైతం వెలుగులోకి వస్తాయని అన్నారు. రైతులకు, భూ యజమానులకు మేలుచేసేలా, వివాదాలు లేకుండా ఉండేందుకు రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన చేపడుతున్నట్టు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆపరేటర్లను నియమించి డాటాను నమోదుచేసే ప్రక్రియను చేపట్టనున్నట్టు చెప్పారు.



టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యేందుకు తెలంగాణ భవన్‌కు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ అక్కడి రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న దృశ్యం

15 మందితో గ్రామ కమిటీ..

సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీకల్లా గ్రామ, మండల, జిల్లాస్థాయి రైతు సంఘాల సమన్వయ సమితులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామ కమిటీలో 15 మంది, మండల, జిల్లా కమిటీల్లో 24 మంది చొప్పున సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర కమిటీని 42మందితో ఏర్పాటుచేస్తారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా గ్రామ కమిటీల కూర్పు ఉండాలి. ఇందులో మూడో వంతు మహిళా రైతులు కూడా ఉండాలి. గ్రామ కమిటీలో ఉన్న వారిలో నుంచి మండల కమిటీలను ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. రాష్ట్రస్థాయి కమిటీని ముఖ్యమంత్రి నియమిస్తారు. వీరికి సెప్టెంబరు 10 నుంచి 14వరకు మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తారు.

తహసీల్దార్ కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు

భవిష్యత్‌లో తహసీల్దారు కార్యాలయాలనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలుగా మార్చనున్నట్టు సమావేశంలో సీఎం కేసీఆర్ చెప్పారని తెలిసింది. రిజిస్ట్రేషన్‌చేసే అధికారాన్ని తహసీల్దారుకే కల్పించే అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారని సమాచారం. క్రయ విక్రయాలకు సంబంధించిన వివరాలను నాలుగు రోజుల్లో తహసీల్దార్ తన కార్యాలయంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పాసుపుస్తకాలు, పహాణీల నిర్వహణను కూడా మరింత సరళం చేయాల్సి ఉందన్నారు. కొత్త పాసుపుస్తకాలు ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని సీఎం తెలిపారని సమాచారం. రెవెన్యూ రికార్డులన్నింటినీ ప్రక్షాళన చేయడానికి రికార్డుల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేసుకోవడానికి కొత్త విధానాన్ని తీసుకురానున్నామని సీఎం చెప్పారని తెలిసింది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల చట్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, అవసరమైన మార్పులు చేయాల్సి ఉందన్నారు. దీనికోసం చట్ట సవరణ చేయాల్సి ఉంటుందని తెలిపారని సమాచారం. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన ఒకసారి పూర్తి అయ్యాక కొత్త విధానాన్ని తీసుకువస్తే ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని, రికార్డుల్లో ఎప్పటికప్పుడు మార్పులు జరిగి సమగ్ర వివరాలు ఉంటాయని చెప్పారని తెలిసింది. ఆన్‌లైన్లోనే వివరాలు నమోదు చేసేలా కొత్త విధానాన్ని తీసుకొస్తున్నట్లుగా చెప్పినట్లు సమాచారం.

వారిది ఓట్ల యావే...

'ఎన్నికల సంగతి నేను చూసుకుంటా. మీరు ప్రజలు, రైతులతో ఉండండి. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయండి' అని పార్టీ ప్రజాప్రతినిధులకు కేసీఆర్ చెప్పారని సమాచారం. 'అత్యధిక స్థానాల్లో మనదే గెలుపు అని అన్ని సర్వేలు చెప్తున్నాయి. 2019లో అధికారం మనదే. ప్రజల మద్దతు మనకే ఉంది' అని సీఎం అన్నారని తెలిసింది. 'మన దౌర్భాగ్యం కొద్దీ ప్రతిపక్ష పార్టీలకు ఎప్పుడు రాజకీయాలు, ఓట్ల మీదనే యావ ఉంటది. ప్రభుత్వం మీద బురదజల్లే అవకాశాలకోసం ఎదురుచూస్తున్నారు. గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ఇదే అవకాశం కోసం చూశారు. కానీ వారు సఫలం కాలేకపోయారు' అని సీఎం చెప్పారని తెలిసింది. భూ సర్వే కార్యక్రమాన్ని మనం అందరం కలిసి విజయవంతం చేసుకోవాలని సీఎం చెప్పారని సమాచారం. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, మహమూద్ అలీ, టీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు కే కేశవరావు, టీఆర్‌ఎస్ లోక్‌సభాపక్ష నేత జితేందర్‌రెడ్డి, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

సింగరేణి ఎన్నికలకు సమాయత్తంకండి

సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలకు సమాయత్తం కావాలని కోల్‌బెల్ట్ ప్రాంత టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. అక్టోబర్ 5న జరిగే ఎన్నికల్లో మరోసారి టీఆర్‌ఎస్ విజయదుందుభి మోగించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఈ ప్రాంత టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులతో మంత్రులు సమావేశమై, క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో కలిసి ఎన్నికలకు వెళ్లాలని కోరారు.

అనుమతి లేకుండా బోరువేస్తే లక్ష జరిమానా...

- నిరుపయోగ బావిని మూసివేయకపోతే రూ.50వేలు..
- బోరు ప్రమాదాలపై నివారణకు కార్యాచరణ
- హైకోర్టుకు నివేదించిన ప్రభుత్వం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: బోరు బావు ప్రమాదాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. బోర్ల తవ్వకానికి మార్గదర్శకాలు, వాటి వల్ల ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఉండడానికి పటిష్ఠమైన కార్యాచరణ చేపట్టినట్లు ఉమ్మడి హైకోర్టుకు నివేదించింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఈ మార్గదర్శకాలను రూపొందించినట్లు రాష్ట్ర రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి వివరించారు. ఇటీవల వికారాబాద్ సమీపంలోని ఒక బోరుబావిలో ఓ చిన్నారి పడి మృతి చెందిన ఘటనకు సంబంధించి హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. నిరుపయోగ బోరుబావుల పూడ్చివేతపై సుప్రీం కోర్టు మార్గదర్శకాలు అమలయ్యేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని పిటిషనర్ కోరారు. ఈ కేసులో హైకోర్టు ఆదేశంపై ప్రభుత్వం తరపున తీసుకునే చర్యల గురించి రాష్ట్ర రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి హైకోర్టుకు నివేదించారు.

రిజిస్ట్రేషన్ తప్పనిసరి..: బోర్లు తవ్వే రిగ్గు వాహనాల యజమానులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. డ్రిల్లింగ్ ఏజెన్సీలు ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థలు, ప్రైవేట్ సంస్థలైనప్పటికీ 30 రోజుల్లో భూగర్భజలశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవలిసిందే. ప్రతి రెండేండ్లకు రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధరించుకోవాలి. రిజిస్ట్రేషన్ లేని రిగ్గుల యజమానులపై మొదటిసారి జరిమానా వేస్తారు, తరువాత క్రిమినల్ కేసు నమోదు చేస్తారు..బోరు తవ్వాలనుకునే ప్రైవేట్ వ్యక్తులు, ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థలు తప్పనిసరిగా తహసీల్దార్ నుంచి అనుమతి తీసుకోవాలి. అనుమతి లేని పాయింట్లలో బోరు తవ్వితే రిగ్ యాజమానికి రూ.లక్ష జరిమానా విధించడం జరుగుతుంది. బోరు తవ్విన మూడు రోజుల్లోగా ఆ ప్రాంత తహసీల్దార్‌కు బోర్ తవ్విన సమాచారాన్ని బోరు యాజమాని తెలియచేయాలి. నిరుపయోగంగా ఉంచిన బోర్లను స్థలయాజమానులు తప్పనిసరిగా మూసివేయాలి. ఒకవేళ మూసివేయని పక్షంలో ఆ సమాచారాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలి. సమాచారం అందగానే తహసీల్దార్ సంబంధిత స్థలయాజమానికి నోటీసులు జారీచేసి, బోరుబావిని మూసివేయించాలి. ఏడు రోజుల్లోగా మూసివేయకపోతే స్థలయాజమానికి రూ.50 వేల జరిమానా విధించడంతోపాటు అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలి. వికారాబాద్ సమీపంలోని బోరులో పడిన చిన్నారిని రక్షించేందుకు తీవ్రంగా ప్రయత్నించినట్లు ముఖ్య కార్యదర్శి హైకోర్టుకు నివేదించారు.

• సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



బతుకమ్మ పండుగకు పేదలందరికీ చీరెలను అందజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ కాలనీలో శనివారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జెడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ, వైస్ ఎంపీపీ పొన్నాల భూలక్ష్మి తదితరులు.

కోటిమందికి చీరెలు



శుక్రవారం ప్రగతిభవన్‌లో బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షలో చీరెల నాణ్యతను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు చూపుతున్న చేనేత జౌళిశాఖ డైరెక్టర్ శైలజా రామయ్యర్

మూడోపేజీ తరువాయి...

నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. పంపిణీ చేసే విధానంపై అధికారులతో మాట్లాడారు. షెడ్యూల్‌ను ఖరారు చేశారు.

కులమతాలకు అతీతంగా..

'తెలంగాణ ప్రజలంతా కులమతాలకతీతంగా బతుకమ్మ, దసరా పండుగను జరుపుకొంటారు. ఇది రాష్ట్ర పండుగ. తెలంగాణ ప్రజల జీవితాలతో ముడిపడిన పండుగ. కుటుంబ బంధాలకు ఈ పండుగ ప్రతీక. ప్రతీ ఆడపడుచు తన సొంతింటికి వెళ్లి ఆనందంగా జరుపుకొనే వేడుక. ఈ పండుగను ప్రజలంతా మరింత సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో పేద మహిళలందరికీ చీరెలను కానుకగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు, క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశాం. కానీ బతుకమ్మ చీరెలను మాత్రం రాష్ట్రంలోని హిందూ, ముస్లిం, క్రైస్తవులతోపాటు అన్ని కులాలు, అన్ని మతాలకు చెందిన పేద మహిళలందరికీ పంపిణీ చేయాలని నిర్ణయించాం' అని సీఎం కేసీఆర్ ప్రకటించారు.



సిరిసిల్లలో వివిధ రంగుల్లో తయారైన బతుకమ్మ చీరెలు

నేతన్నలకు ఉపాధి...

'మరమగ్గాలు, చేనేత మగ్గాలను ఆధారం చేసుకుని బతికే కార్మికుల పరిస్థితి దారుణంగా ఉంది. పనిలేక కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి వచ్చింది. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అందుకే ఈ చీరెలను వారి ద్వారానే కొనుగోలు చేస్తున్నది. కార్మికులకు ఉపాధి దొరికి, పనికి హామీ లభిస్తున్నది. బతుకుకు భరోసా ఏర్పడుతున్నది. చీరెల పంపిణీతో మహిళల పండుగ సంబురం రెట్టింపు అవడంతో పాటు నేత కార్మికులు ఉపాధి పొంది సంతృప్తి పడుతున్నారు. ఇది మాకు ఎంతో ఆనందంగా ఉంది. మరమగ్గాలను ఆధునీకరించే పని వేగంగా పూర్తిచేస్తున్నాం. నూలు, రసాయనాలను 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నాం. దీనిద్వారా నేత కార్మికులకు లాభం జరుగుతుంది. ఈ చర్యలతో నేత కార్మికులు దుర్భర పరిస్థితి నుంచి బయటపడుతారు' అని ముఖ్యమంత్రి చెప్పారు.

రేషన్ షాపుల్లో పంపిణీ

'రాష్ట్రంలో 1.4 కోట్లకు పైగా ఉన్న పేద మహిళలకు పంపిణీ చేయడానికి అంతే సంఖ్యలో చీరెలను తయారుచేయాలని ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చాం. ఇవి తయారవుతున్నాయి. ఉత్పత్తి కేంద్రాల నుంచి సెప్టెంబర్ రెండో వారానికల్లా జిల్లా కేంద్రాలకు చేరుకుంటాయి. జిల్లా కేంద్రం నుంచి రేషన్ షాపులకు పంపిస్తారు. సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో మహిళలకు పంపిణీ చేస్తారు. రేషన్ దుకాణానికి మహిళ రాలేని పరిస్థితి ఉంటే ఆమె భర్త, తల్లిగానీ, తండ్రిగానీ వచ్చి తీసుకుపోవచ్చు. రేషన్ షాపుల్లో ఆధార్‌కార్డు లేదా ఓటరు గుర్తింపుకార్డు, మరేదైనా ఫొటో గుర్తింపుకార్డు చూపించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారు' అని సీఎం కేసీఆర్ వివరించారు. బతుకమ్మ చీరెల పంపిణీని విజయవంతం చేయాలని కోరుతూ మంత్రులు, ఎంపీలు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులకు లేఖ రాయాలని మంత్రి కేటీఆర్‌ను సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, కమిషనర్ సీవీ ఆనంద్, చేనేత జౌళిశాఖ డైరెక్టర్ శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి నర్సింగరావు, సీఎంవో అదనపు ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, స్మితా సబర్వాల్, రాజశేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, టెస్కో జీఎం యాదగిరి, చేనేత జౌళిశాఖ జేడీ పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ముహూర్తం



సూర్యోదయం: 6.05 గంటలకు



సూర్యాస్తమయం: 6.30 గంటలకు

హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, భాద్రపదమాసం, శుక్లపక్షం, షష్ఠి రాత్రి 10.44 వరకు. నక్షత్రం: స్వాతి సాయంత్రం 5.46 వరకు తదుపరి విశాఖ. అమృతఘడియలు: ఉదయం 8.16 నుంచి ఉదయం 9.52 వరకు. రాహుకాలం: సాయంత్రం 4.57 నుంచి సాయంత్రం 6.30 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 4.50 నుంచి సాయంత్రం 5.40 వరకు. వర్జ్యం: రాత్రి 11.56 నుంచి రాత్రి 1.32 వరకు.

లోకం పోకడ



నా బైకు కొట్టుకుపోతే పోయింది... కారు దొరికింది!

చీరెల పంపిణీ బాధ్యత అధికారులదే

- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ ఎస్పీ సింగ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో గ్రామం యూనిట్‌గా బతుకమ్మ చీరెలు పంపిణీ చేపట్టనున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ తెలిపారు. వచ్చేనెల 18 నుంచి మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా 1,04,57,610 మంది పేద మహిళలకు సుమారు రూ.200కోట్ల విలువచేసే చీరెలను అందజేయనున్నట్టు పేర్కొన్నారు. శనివారం సచివాలయం సీ-బ్లాక్‌లో బతుకమ్మ చీరెల పంపిణీపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ ఎస్పీ సింగ్ మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నాటికి ఆహారభద్రత కార్డుల అప్‌డేటెడ్ జాబితా ప్రకారం 18 ఏండ్లు నిండిన మహిళలందరికీ కులమతాలకు అతీతంగా గ్రామస్థాయిలో చీరెల పంపిణీని చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. మున్సిపాలిటీల పరిధిలో పురపాలక కమిషనర్లు, ఇతర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు పంపిణీ బాధ్యత తీసుకోవాలని, చీరెలను భద్రపర్చేందుకు గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు, అనువైన గోదాంలను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. వచ్చే వారం నుంచి అన్ని జిల్లాలకు చీరెలను పంపిణీ ప్రారంభిస్తామని, 17లోపు గ్రామాల్లోని గోదాంలకు చేర్చాలని సూచించారు. గ్రామాల్లో పంపిణీ చేయాల్సిన ఉద్యోగులను.. కలెక్టర్లు ముందుగానే గుర్తించుకోవాలని, జిల్లాలవారీగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. పంపిణీకి సంబంధించి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని చెప్పారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో జీహెచ్‌ఎంసీ అధికారులు చీరెలు పంపిణీ చేస్తారని ఎస్పీ సింగ్ తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు శాంతకుమారి, స్మితా సబర్వాల్, ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్, చేనేత, హస్తకళల శాఖ డైరెక్టర్ శైలజారామయ్యర్, సెర్ప్ సీఈవో పౌసమిబసు తదితరులు పాల్గొన్నారు.



శనివారం సచివాలయంలో తెలంగాణకు హరితహారం కార్యక్రమంపై సమీక్షిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్

మొక్కలు నాటడంలో వేగం పెంచండి

వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ పేర్కొన్నారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంపై శనివారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రత్యేకంగా సమీక్షిస్తున్నారని సీఎస్ ఎస్పీ సింగ్ చెప్పారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటడాన్ని మరింత వేగవంతం చేయాలని చెప్పారు. ఆయా శాఖల పరిధిలో మొక్కలు విస్తృతంగా నాటేలా చైతన్యపర్చాలని సూచించారు. మున్సిపాలిటీల్లో మొక్కల పెంపకానికి ప్రత్యేక వ్యూహం ఉండాలని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో అధికారులకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటేందుకు రెసిడెన్షియల్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సంస్థలను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి కే రామకృష్ణారావు, అటవీశాఖ ముఖ్యకార్యదర్శి రజత్‌కుమార్, ఆర్‌అండ్‌బీశాఖ ముఖ్యకార్యదర్శి సునీల్ శర్మ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్, వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ బీ జనార్దన్‌రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ చిరంజీవులు, ఎక్సైజ్‌శాఖ కమిషనర్ చంద్రవదన్ తదితరులు పాల్గొన్నారు.

25% సీట్లు నిండని డిగ్రీ కాలేజీల మూత!

- రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయం
- యూనివర్సిటీలకు అధికారాలు.. ఈ ఏడాది నుంచి అమలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు, అస్తవ్యస్తంగా తయారైన ప్రైవేటు డిగ్రీ కాలేజీలను గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి కఠిన చర్యలకు సిద్ధమైంది. ప్రతిసెక్షన్‌లో కనీసం 25 శాతం కంటే తక్కువ సీట్లు నిండిన కాలేజీలను మూసివేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన అధికారాలను ఆయా వర్సిటీలకు అప్పగించింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఆన్‌లైన్ డిగ్రీ ప్రవేశాల ప్రక్రియలో ఏయే కాలేజీలు, ఏయే కోర్సుల్లో 25 శాతం కంటే తక్కువగా సీట్లు నిండాయో వాటి జాబితాను రూపొందించాలని అన్ని వర్సిటీల వీసీలకు ఆదేశాలు జారీచేసింది. 25 శాతం కంటే తక్కువ సీట్లు నిండిన కోర్సులు, కాలేజీలను కొనసాగించడం ప్రైవేటు యాజమాన్యాలకు సాధ్యంకాదని, బోధన, బోధనేతర సిబ్బంది వేతనాలు చెల్లించడానికి కూడా వసూలుచేసే ఫీజులు సరిపోవని విద్యామండలి అధికారులు అంచనా వేశారు. ఆయా కోర్సులు, కాలేజీలను బలవంతంగా కొనసాగించడం కంటే, మూసివేయడమే మంచిదనే అభిప్రాయానికొచ్చారు.

మిగులనున్న రెండు లక్షలు సీట్లు

రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో నాలుగు లక్షలకుపైగా సీట్లు ఉన్నాయి. వాటిలో 50 శాతం సీట్లు కూడా నిండలేదు. ఇంజినీరింగ్, మెడిసిన్, ఫార్మసీ వృత్తి విద్యాకాలేజీల్లో సీట్లు దొరుకని విద్యార్థులు డిగ్రీ కాలేజీల వైపు ఆకర్షితులవుతున్నారు. దోస్త్-2017 కౌన్సెలింగ్‌లో నాలుగోవిడుత ప్రక్రియ కొనసాగుతున్నది. మూడు విడుతల్లో 1.80 లక్షల సీట్లు నిండాయి. నాలుగో విడుత కౌన్సెలింగ్ పూర్తయిన తర్వాత రెండు లక్షల సీట్లు మిగులుతున్న నేపథ్యంలో 25 శాతం నిబంధనను అమలుచేయాని అధికారులు నిర్ణయించారు. నాణ్యమైన విద్యావిధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలంటే కఠినమైన నిర్ణయాలను తీసుకోక తప్పదని ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి తెలిపారు.

దంచికొట్టిన వాన

మూడోపేజీ తరువాయి...

జలమయమయ్యాయి. అధికారులు సత్వరమే సహాయక చర్యలు చేపట్టారు. శుక్రవారం రాత్రి 8 గంటల తర్వాత ఏకబిగిన నాలుగు గంటల పాటు వర్షం కురిసింది. వెస్ట్‌జోన్ పరిధిలోని శేరిలింగంపల్లిలో అత్యధికంగా 12.80 సెంటీమీటర్ల వాన పడింది. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 5.37 సెంటీమీటర్ల వానపడింది. రామచంద్రాపురం, అమీన్‌పూర్‌లో 10 సెంటీమీటర్ల వర్షం కురిసినట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు కురిశాయి. నల్లగొండ జిల్లా వేములపల్లిలో అత్యధికంగా 8.2 సెం.మీ వాన పడింది. ఆదిలాబాద్, నిర్మల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. రాజధానిలో కురిసిన వర్షానికి మూసీ నది ఉప్పొంగింది. దీని ప్రభావంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని పిలాయిపల్లి, మక్తఅనంతారం, భట్టుగూడెం- పెద్దరావులపల్లి, జూలూరు -రుద్రవెల్లి మధ్యన రాకపోకలు నిలిచిపోయాయి. బీబీనగర్ నుంచి పోచంపల్లికి రాకపోకలు స్తంభించాయి.

మూడ్రోజులు భారీ వర్షాలు..

వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం 24 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఒడిశానుంచి దక్షిణ తమిళనాడువరకు కోస్తా ఆంధ్ర, రాయలసీమ మీదుగా తెలంగాణపై ద్రోణి ఏర్పడినట్టు వివరించారు. ఈ రెండింటి ప్రభావంతో తెలంగాణపై నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నట్టు తెలిపారు. ఆది, సోమ, మంగళవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో చాలా ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కొన్ని చోట్ల అతిభారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్టు తెలిపారు. మూడ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



శనివారం సచివాలయంలో రాజ బహద్దూర్ వేంకట రామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులకు ఉత్తర్వుల కాపీ అందజేస్తున్న హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి

రెడ్డి హాస్టల్‌కు మరో ఐదెకరాలు

కేటాయిస్తూ రెవెన్యూ శాఖ కార్యదర్శి ఉత్తర్వులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాజ బహద్దూర్ వేంకట రామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి రంగారెడ్డి జిల్లా బుద్వేల్‌లో రాష్ట్రప్రభుత్వం మరో ఐదెకరాలు భూమిని కేటాయించింది. మంగళవారం రెడ్డిహాస్టల్ కాంప్లెక్స్ శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అదనంగా ఐదెకరాల భూమిని కేటాయిస్తామని హామీఇచ్చారు. గతంలో ఇచ్చిన పదెకరాలకు తోడుగా అదనంగా ఐదెకరాలను కేటాయిస్తూ రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి బీఆర్ మీనా మెమో జారీచేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి శనివారం రాత్రి సచివాలయంలో తన చాంబర్‌లోని ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులకు అందించారు. బుద్వేల్ గ్రామంలోని సర్వేనంబర్ 325లో భూమి కేటాయింపు చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి సూచించారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు, వృద్ధాశ్రమం తదితరాల నిర్మాణాల కోసం రాజ బహద్దూర్ వేంకట రామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో ఇటీవల పదెకరాలను కేటాయించడంతోపాటు రూ.10 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే.

1న నల్లబ్యాడ్జీలతో నిరసన

- ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ కారం రవీందర్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)కు నిరసనగా సెప్టెంబర్ 1న నల్లబ్యాడ్జీలు ధరించి అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన తెలుపుతామని తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ కారం రవీందర్‌రెడ్డి తెలిపారు. 30న నిరసన ర్యాలీలు చేపడుతామన్నారు. తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు శనివారం సీఎస్ ఎస్పీ సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణలో లక్షమంది ఉద్యోగులు సరైన జీతాలు లేక సతమతమవుతున్నారని రవీందర్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఇంటర్‌జేఏసీ చైర్మన్ పీ మధుసూదన్‌రెడ్డి, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు శివశంకర్ సీపీఎస్ వ్యతిరేక ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. సీఎస్‌ను కలిసినవారిలో సెక్రటరీ జనరల్ వీ మమత, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి రాజేందర్, టీజీవో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, నగరశాఖ అధ్యక్షుడు ఆర్ ప్రతాప్, సహాయ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, టీజీవో హైదరాబాద్ అధ్యక్షుడు ఎంబీ కృష్ణయాదవ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్, టీటీయూ అధ్యక్షుడు మణిపాల్‌రెడ్డి, టీయూటీఎఫ్ అధ్యక్షుడు స్వామిరెడ్డి నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, గోల్కొండ సతీశ్, తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్నాథం ప్రవీణ్ ఉన్నారు.

కాళేశ్వరంపై ఎన్జీటీ విచారణ వాయిదా

న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తన విచారణను 29వ తేదీకి వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌తోపాటు పిటిషనర్ వాదనలకు వివరణ ఇవ్వడానికి సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ శుక్రవారం నాటి విచారణకు హాజరయ్యారు. ప్రిన్సిపల్ ధర్మాసనంలోని జస్టిస్ స్వతంత్రకుమార్ దీన్ని విచారించడానికి సిద్ధంగా లేనని పేర్కొంటూ తదుపరి విచారణను మరో బెంచ్‌కు మార్చారు. జస్టిస్ జావీద్ నేతృత్వంలోని రెండో బెంచ్ ఈ పిటిషన్‌పై 29వ తేదీన విచారణ కొనసాగించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు లేకుండానే ప్రభుత్వం నిర్మిస్తున్నదని, పనులను నిలిపివేసేలా ఆదేశించాలని గతనెల విచారణ సందర్భంగా పిటిషనర్ విజ్ఞప్తి చేయగా, అనుమతి పొందిన ప్రాజెక్టులో భాగంగానే కాళేశ్వరంను నిర్మిస్తున్నదని ప్రభుత్వ న్యాయవాది వాదించిన విషయం తెలిసిందే.

మోడికుంటవాగు రెండోదశ పనులకు అనుమతులివ్వండి

న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మోడికుంటవాగు మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు రెండోదశ పనులకు అటవీ-పర్యావరణ అనుమతులు ఇవ్వాలని కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్‌కు మహబూబాబాద్ ఎంపీ ప్రొఫెసర్ సీతారాంనాయక్ విజ్ఞప్తిచేశారు. మొదటిదశ పనులకు కేంద్ర అటవీ-పర్యావరణ అనుమతులు లభించినా సమైక్య రాష్ట్రంలో ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో రెండోదశకు అనుమతులు రాలేదని చెప్పారు. సీఎం కేసీఆర్ ఈ ప్రాజెక్టుపై దృష్టిసారించి భూసేకరణ ప్రక్రియను పూర్తిచేశారన్నారు. కాగా అధికారులతో మాట్లాడి, జలవనరుల మంత్రిత్వశాఖకు వివరాలిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.



హైదరాబాద్ కవాడిగూడ డివిజన్ దోమలగూడ మైసమ్మబండకు చెందిన టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త సాయికిరణ్ ఇటీవల బస్సు ప్రమాదంలో మృతిచెందగా.. ఇన్సూరెన్స్ కింద ఆయన కుటుంబసభ్యులకు శుక్రవారం రూ. 2 లక్షల చెక్కును అందజేస్తున్న హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి తదితరులు. **- కవాడిగూడ**

ఆన్‌లైన్‌లో రాజీవ్‌స్వగృహ ఇండ్ల విక్రయాలు

- ఉద్యోగుల సొంతింటి కల నెరవేస్తున్న ప్రభుత్వం
- వెబ్‌సైట్ ప్రారంభోత్సవంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



హైదరాబాద్‌లో ఉద్యోగులకు ఇండ్ల కేటాయింపు వెబ్‌సైట్ ఆవిష్కరణలో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, సీఎస్ ఎస్పీ సింగ్, టీఎన్జీవో అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఉద్యోగుల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాజీవ్‌స్వగృహ ఆధ్వర్యంలో నిర్మించిన ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తక్కువ ధరకు విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని గృహనిర్మాణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చెప్పారు. ఉద్యోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ కావాల్సిన సదుపాయాలను కల్పిస్తున్నారని అన్నారు. రాష్ట్ర గృహనిర్మాణశాఖ నిర్మించిన ఇండ్లను ఆన్‌లైన్‌లో విక్రయించేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. సంబంధించిన వెబ్‌సైట్‌ను హైదరాబాద్‌లో శనివారం మంత్రి ప్రారంభించారు. www.tsswagruha.cgg.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా వివరాలను పొందవచ్చని మంత్రి పేర్కొన్నారు. మొదటిదశలో బండ్లగూడ, పోచారంలలో మొత్తం 3710 ఫ్లాట్లను అమ్ముతున్నామని చెప్పారు. బండ్లగూడలో నిర్మాణం పూర్తైన ఫ్లాట్‌ధర చదరపు అడుగుకు రూ.1900, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్లను రూ. 1700, పోచారంలో నిర్మాణం పూర్తైన ఫ్లాట్లను చదరపు అడుగుకు రూ.1700 చొప్పున, సెమీ ఫినిష్డ్ వాటికి రూ.1500ల చొప్పున ధర నిర్ణయించామని వివరించారు. ఇది గొప్ప విషయమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ అన్నారు. ఇది ఉద్యోగులకు లభించిన వరమని ఎమ్మెల్యే వీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ రాజేంద్ర నిమ్జే, స్పెషల్ చీఫ్ సెక్రటరీ చిత్రా రామచంద్రన్, హౌసింగ్ కార్పొరేషన్ సీఈ సత్యమూర్తి, టీఎన్జీవో అధ్యక్షుడు కారం రవీందర్ రెడ్డి, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి సత్యనారాయణ, టీఎన్జీవో ప్రధానకార్యదర్శి మామిండ్ల రాజేందర్, వివిధ ఉద్యోగసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇలా బుక్ చేసుకోవాలి

ఆన్‌లైన్‌లో ఫ్లాట్లు కొనాలని భావించే ఉద్యోగులు సైట్‌లోకి వెళ్లి తన ఐడీ నంబరుతో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. మొబైల్‌నంబర్, మెయిల్ ఐడీ, చిరునామాను పొందుపరుచాలి. దరఖాస్తు పూర్తయిన వెంటనే బండ్లగూడ, పోచారంలో అందుబాటులో ఉన్న ఫ్లాట్ల వివరాలు ప్రత్యక్షమవుతాయి. ఏ బ్లాకులో ఉంది? ఏ ఫ్లోరు వంటివి తెలుస్తుంది. నచ్చిన ఫ్లాటును ఎంపిక చేసుకోగానే.. ప్లాన్, ప్లింత్ ఏరియా, ధర వంటివి తెలుస్తాయి. ఫ్లాట్ ఎంపిక చేసుకున్న 30 నిమిషాల్లోపు ఆన్‌లైన్‌లోనే రూ.లక్ష చెల్లించాల్సి ఉంటుంది. నెట్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డుల్లో ఏదో ఒకటి వినియోగించవచ్చు. ఈ మొత్తం ఫ్లాటు ధరలో సర్దుబాటు చేస్తారు. 75 రోజుల్లో ఫ్లాటు సొమ్మును చెల్లించాల్సి ఉంటుంది.

సీఎం కేసీఆర్‌కు శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు

రాజీవ్‌స్వగృహ ఇండ్లను ఉద్యోగులకు తక్కువ ధరకు ఇచ్చేలా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే, టీజీవో వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ శనివారం సీఎం కేసీఆర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో గురుకుల పరీక్ష హాల్‌టికెట్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఈ నెల 27, 28వ తేదీల్లో నిర్వహించనున్న గురుకుల మెయిన్స్ పరీక్ష హాల్‌టికెట్లు వెబ్‌సైట్‌లో ఉంచినట్లు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణీప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ భాషా పండితులు, పీజీటీ ఇంగ్లిష్ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను కూడా పొందుపరిచినట్లు ఆమె వివరించారు.

27 మంది ఉద్యోగులకు పదోన్నతులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: 27 మంది ఉద్యోగులకు డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్స్ కమిటీ పదోన్నతి కల్పించింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌మిశ్రా సారథ్యంలోని డీపీసీ శనివారం సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది. పదోన్నతి పొందిన ఉద్యోగులతో ఆదివారం జీవో జారీ చేయనున్నారు. డీపీసీ కమిటీ కన్వీనర్‌గా ముఖ్యకార్యదర్శి అధర్‌సిన్హా వ్యవహరిస్తున్నారు.

31 నుంచి డీఈఈసెట్ వెబ్ కౌన్సెలింగ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని డీఎడ్ కాలేజీల్లో సీట్ల భర్తీ కోసం 31 నుంచి డీఈఈసెట్-2017 రెండోవిడుత వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని డీఈఈసెట్ కన్వీనర్ తెలిపారు. శనివారం షెడ్యూల్ జారీచేశారు. ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 9 వరకు ర్యాంకులవారీగా కాలేజీలను ఎంపిక చేసుకోవాలని, సెప్టెంబర్ 12న సీట్లు కేటాయిస్తామని చెప్పారు. సీట్లు పొందిన విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టు చేయడానికి సెప్టెంబర్ 15 వరకు గడువు విధించినట్టు పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం http://tsdeecet.cgg.gov.in వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు.

వృద్ధషేక్‌లతో వివాహాల కట్టడికి ఆర్డినెన్స్!

- నిబంధనలు రూపొందించిన మైనారిటీ సంక్షేమశాఖ
- న్యాయశాఖ పరిశీలనకు ఫైలు
- సర్కార్ అనుమతిస్తే ఆర్డినెన్స్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

వృద్ధ అరబ్‌షేక్‌లతో తెలంగాణ ముస్లిం యువతుల వివాహాలను కట్టడి చేసి.. అమాయక యువతులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమైంది. విదేశీయులు ముఖ్యంగా అరబ్‌దేశాలకు చెందిన పురుషులతో ముస్లిం యువతుల వివాహం విషయంలో కఠినమైన నిబంధనలను రూపొందించి ఆర్డినెన్సు రూపంలో తీసుకురానుంది. ఇటీవల వెలుగుచూస్తున్న వరుస ఘటనల నేపథ్యంలో అరబ్బు, ఇతర ముస్లిం దేశాలకు చెందిన వ్యక్తులు తెలంగాణ ముస్లిం అమ్మాయిలను వివాహం చేసుకోవాలంటే ఉండాల్సిన అర్హతలు, పాటించాల్సిన విధి, విధానాలకు సంబంధించి మైనారిటీ సంక్షేమశాఖ అధికారులు ఆర్డినెన్సును రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందుకోసం ఆశాఖ కొన్ని ప్రతిపాదనలతో కూడిన ఒక నివేదికను రూపొందించింది. ఈ నివేదికను మైనారిటీ సంక్షేమశాఖ అధికారులు న్యాయశాఖ పరిశీలనకు పంపించారు. ప్రతిపాదనలు అమల్లోకి వస్తే వృద్ధ అరబ్బుషేక్‌లతో జరుగుతున్న పెండ్లిళ్ల విషయంలో మోసాలను అరికట్టవచ్చని, ఇలాంటివారి వలలో పడే ముస్లిం అమ్మాయిలు, వారి తల్లిదండ్రులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని మైనారిటీ సంక్షేమశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ముస్లిం ఒలేమాలు, ముఫ్తీలు, మత పెద్దలను మైనారిటీ సంక్షేమశాఖ కార్యదర్శి ఉమర్ జలీల్ సంప్రదించి వారి అభిప్రాయాలను సేకరించినట్టు సమాచారం. న్యాయశాఖ పరిశీలన తర్వాత నివేదికను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు వద్దకు పంపించనున్నారు. సీఎం సలహాలు, సూచనలు తీసుకున్న మీదట ప్రతిపాదనల్లో మార్పులు చేర్పులు చేసి ఆర్డినెన్సు రూపంలో తీసుకురావాలని ఆలోచిస్తున్నారు.

ప్రతిపాదనల్లోని ముఖ్యమైన అంశాలు ఇవే..

- వధువు, వరుడి మధ్య వయోభేదం పదేండ్లకు మించకూడదు.
- పెండ్లిచేసే సమయానికి అమ్మాయికి కచ్చితంగా 18 ఏండ్లు నిండి ఉండాలి.
- వరుడు, వధువు వయసును నిర్ధారించడానికి జనన ధృవీకరణ పత్రాన్ని ఖాజీలు తప్పనిసరిగా పరిశీలించాలి.
- అరబ్బు షేక్‌లు, ఇతర ముస్లిం దేశాలకు చెందిన పురుషులు తెలంగాణ ముస్లిం అమ్మాయిని వివాహం చేసుకోవాలంటే వారి స్వదేశం నుంచి ప్రభుత్వ, పోలీసుల అనుమతి తీసుకొని.. సంబంధిత పత్రాలను తీసుకురావాల్సి ఉంటుంది. ఆ పత్రాలను తెలంగాణ పోలీసులకు చూపించి వారి అనుమతి లభించిన తర్వాతే వివాహం చేసుకోవాల్సి ఉంటుంది.
- ఈ అనుమతి పత్రాలన్నింటిని పరిశీలించిన తర్వాతే ఖాజీలు వివాహం జరిపించాలి.
- నిబంధనలు పాటించకుండా వివాహాలు చేసే ఖాజీలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారు.
- పెండ్లి అనంతరం వధువును వెంటతీసుకువెళ్లిన వరుడు.. తన స్వదేశంలోని భారత రాయబార కార్యాలయానికి వివాహానికి సంబంధించిన సమాచారాన్ని అందించాలి.

గట్టి నిఘాను ఏర్పాటుచేశాం



గల్ఫ్‌దేశాలకు చెందిన వృద్ధషేక్‌లు పెండ్లిళ్ల పేరుతో చేస్తున్న మోసాలపై తెలంగాణ ప్రభుత్వం గట్టి నిఘాను ఏర్పాటు చేసిందని ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ తెలిపారు. ఇలాంటి పెండ్లిళ్లను ప్రోత్సహించే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని, ఖాజీల లైసెన్సులు రద్దుచేసి జైలుకు పంపిస్తామన్నారు. ఇటీవల వెలుగు చూసిన ఓ పెండ్లి విషయంలో ఖాజీపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి ఘటనలు తగ్గిపోయాయన్నారు. పెండ్లికి సంబంధించి వధువు, వరుడి వయసును ఇస్లాంలో పేర్కొనలేదన్నారు. అయినా ఆడపిల్లలు మోసపోకుండా చర్యలు చేపడుతామన్నారు.

కర్ణాటక నుంచి నీళ్లు విడుదల చేయించండి

- తెలుగు రాష్ట్రాల్లో బోసిపోయిన కృష్ణా ప్రాజెక్టులు
- తాగునీటికీ విషమ పరిస్థితి
- కేంద్ర జలవనరులశాఖకు కృష్ణాబోర్డు లేఖ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలోని కృష్ణా ప్రాజెక్టులు ఇన్‌ఫ్లోలు లేక బోసిపోయాయని, ఈ నేపథ్యంలో తాగునీటికోసం నీళ్లు అందుబాటులోలేని విషమ పరిస్థితి నెలకొందని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు చైర్మన్ శ్రీవాత్సవ కేంద్రానికి సమాచారం అందించారు. ఈ మేరకు రెండ్రోజుల కిందట కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి అమర్జీత్‌సింగ్‌కు లేఖరాశారు. ఈ నీటి సంవత్సరంలో ఇప్పటివరకు శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలకు ఇన్‌ఫ్లోలు లేకపోవడంతో తాగునీటి అవసరాలపై రెండు రాష్ట్రాలు ఆందోళన వ్యక్తంచేస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 22న విజయవాడలో జరిగిన కృష్ణాబోర్డు సమావేశంలో ఇదే అంశంపై చర్చించారు. కేంద్రాన్ని సంప్రదించి, ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి దిగువకు నీటి విడుదలకోసం చర్యలు తీసుకోవాల్సిందిగా రెండు రాష్ట్రాలు కృష్ణాబోర్డును కోరాయి. అంగీకరించిన చైర్మన్ శ్రీవాత్సవ అందుకు అనుగుణంగా కేంద్రానికి లేఖ రాశారు. ఎగువన ఉన్న కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్, ఉజ్జయినితోపాటు మహారాష్ట్ర ప్రాజెక్టుల్లో పూర్తిస్థాయి నీటి నిల్వ చేరుకుందని, వచ్చిన ఇన్‌ఫ్లోలను ఆయా రాష్ట్రాలు సాగునీటి కోసం వినియోగిస్తుండటంతో దిగువకు చుక్క నీరు కూడా రావడం లేదని ఆ లేఖలో తెలిపారు. ఆగస్టు మూడో వారంలోకి వచ్చిన తర్వాత కూడా రెండు రాష్ట్రాల్లోని కృష్ణా బేసిన్‌లో ఆశాజనకంగా వర్షాలు లేవని, దీంతో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే స్పష్టమైన సంకేతాలున్నాయని పేర్కొన్నారు. మరో నెలలో నైరుతి రుతుపవనాల సమయం కూడా పూర్తవుతుందని, ఈ నేపథ్యంలో కేంద్రం జోక్యం చేసుకొని, కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి దిగువకు నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చిన నీటిని కృష్ణా బేసిన్‌లో ప్రొరాటా ప్రాతిపదికన పంపిణీకి చర్యలు తీసుకోవాలని బోర్డు చైర్మన్ కేంద్ర జల వనరుల శాఖకు విజ్ఞప్తిచేశారు. కానీ ఇలాంటి పంపకాలను ట్రిబ్యునల్ మాత్రమే చేపడుతుందని, ఈ క్రమంలో లేఖలో పేర్కొన్న ప్రొరాటా ప్రాతిపదికన పంపిణీ ఎలా సాధ్యమవుతుందని సాగునీటి రంగ నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇలాకాకుండా తాగునీటి అవసరాలకోసం కొంత నీటిని వదులాలని కర్ణాటకను ఒప్పించేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరాల్సిందిగా సూచిస్తున్నారు.


‘డి.బి.ఎస్’ సర్జరీతో ‘వణుకుడు’ వ్యాధి నియంత్రణ

‘పార్కిన్సన్స్’ డిసీజ్‌కు యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక చికిత్సలు

డిపార్ట్‌మెంట్ ఆఫ్ న్యూరాలజీ & న్యూరో సర్జరీ
యశోద హాస్పిటల్స్-హైదరాబాద్
సికింద్రాబాద్-సోమాజిగూడ-మలక్‌పేట
ఫోన్: 81210 22333

పార్కిన్సన్స్ డిసీజ్. సాధారణ భాషలో దీనిని వణుకుడు వ్యాధి అంటున్నారు. ఇది నరాలకు సంబంధించిన వ్యాధి. మెదడులోని వివిధ భాగాలు శరీరంలోని నాడీ వ్యవస్థకు మధ్య సమాచార మార్పిడి (కమ్యూనికేషన్)కి తోడ్పడే కీలకమైన డొపమైన్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేసే నాడీ కణాలు దెబ్బతినటం, క్షీణించటం కారణంగా ఏర్పడుతుంది. దీనితో మెదడు దేహంలోని అవయవాలను అదుపు చేయగల సామర్థ్యాన్ని కోల్పోతుంది. దీంతో శరీర భాగాలు ప్రత్యేకించి చేతులు, కాళ్లు, తల వణుకుతుంటాయి. శరీరంలోని కండరాలు బిగుతుగా తయారవుతాయి. మాట్లాడే విధానంలో తీవ్రమైన మార్పులు వస్తాయి. వ్యక్తి బలహీనంగా తయారవుతారు. ఈ వ్యాధి నెమ్మదిగా పెరుగుతూ తీవ్రస్థాయికి చేరుకుంటుంది. అరవై సంవత్సరాలు పైబడిన వారే ఎక్కువగా పార్కిన్సన్స్ వ్యాధికి గురవుతుంటారు. కొన్ని కుటుంబాలలో మాత్రం వంశపారంపర్యంగా వస్తూ చిన్నవయస్సు వారిలో కూడా కనిపిస్తుంది. మనదేశంలో కోటి మందికిపైగా ఈ వ్యాధితో బాధపడుతున్నారు.

ప్రస్తుతం పార్కిన్సన్ వ్యాధి చికిత్స సమూలంగా మారిపోయింది. ఈ వ్యాధిగ్రస్థులు తమను వేధిస్తున్న లక్షణాలను అదుపుచేసుకొని సాధారణ జీవితం గడిపేందుకు ఇదివరకు ఎన్నడూ లేని స్థాయిలో వైద్య(ఔషధ)పరమైన, సర్జికల్ చికిత్సలు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డి.బి.ఎస్.) సర్జరీ వాటిలో ముఖ్యమైనది. పార్కిన్సన్ వ్యాధి మధ్యస్థాయిలో ఉండి శారీరక పరిమితులు ఎదుర్కొంటున్న వ్యక్తులలో వ్యాధి లక్షణాలను అదుపు చేయటంతో పాటు వాడుతున్న మందుల నుంచి గరిష్ట ప్రయోజనం పొందేందుకు ఇది తోడ్పడుతున్నది. మందుల ప్రయోజనం అగుపిస్తూ-అదృష్యమవుతున్న స్థితిలో మధ్య ఊగిసలాడుతుంటే పార్కిన్సన్ వ్యాధి గ్రస్థులకు డి.బి.ఎస్. అత్యుత్తమ శస్త్రచికిత్సగా గుర్తింపు పొందుతోంది. అదే విధంగా శరీరం విపరీతంగా చలిస్తుండే పార్కిన్సన్ పేషంట్లూ దీని వల్ల ప్రయోజనంపొందగలుగుతున్నారు. డి.బి.ఎస్. కు సంబంధించి వ్యాధిగ్రస్థులు, వారి బంధు మిత్రులు తరచూ వేసే ప్రశ్నలు, వాటికి నిపుణుల సమాధానాలు ఈ శస్త్రచికిత్సను అర్థం చేసుకొని నిర్ణయం తీసుకోవటానికి ఉపయోగ పడతాయి.



డిబిఎస్ సర్జరీ అంటేఏమిటి దీనిలో ఏం చేస్తారు?

డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్(డి.బి.ఎస్.) సర్జరీలో ఓ సన్నని (నూడుల్ అంత మందంలో ఉండే) ఎలక్ట్రోడును మెదడులో ఎంపికచేసిన భాగాల వద్దకు పంపుతారు. దీనికి ఓ కంప్యూటరైజ్డ్ పల్స్ జనరేటరును జతచేసి చాతీ ప్రాంతంలో చర్మం క్రింద అమరుస్తారు. గుండెకు అమర్చే పేస్ మేకర్ లాగానే ఈ స్టిమ్యులేటర్ తాలుకూ తీగలు కూడా పైకి కనిపించకుండా మొత్తం చర్మం క్రిందనే ఉండేట్లు ఏర్పాటు చేస్తారు. గరిష్టస్థాయిలో ఉపశమనం కలిగించే విధంగా డాక్టర్లు ఈ స్టిమ్యులేషను సరిచేస్తుంటారు. చాతీలో అమర్చిన పల్స్ జనరేటర్ సమీపంలోకి ప్రోగ్రామింగ్ కంప్యూటర్‌ను తీసుకెళ్లి క్లినిక్‌లో డాక్టర్ లేదా నర్స్ ఈ మార్పులు చేయగలుగు తారు. స్టిమ్యులేటింగ్ ఎలక్ట్రోడ్ సాయంతో మెదడు కణజాలపు అసహజ పని తీరును సరిచేస్తుంటుంది. డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ పార్కిన్సన్స్ వ్యాధి చికిత్సకు సంబంధించి పెద్ద ముందడుగు.

డి.బి.ఎస్. ఎలా పని చేస్తుంది?

పార్కిన్సన్స్ వ్యాధిగ్రస్థులలో డొపమైన్‌ను ఉత్పత్తి చేసే కణాలు అంతరించటం వల్ల మెదడులోని గ్లోబస్ పాల్లిడస్ (జిపిఐ), సబ్ థాల్మిక్ న్యూక్లియస్ (ఎస్.టి.ఎన్.) లలో అసాధారణమైన చర్యలు మొదలవుతాయి. పేసింగ్ ద్వారా వీటికి నిరంతరాయంగా, నిర్దిష్ట ఫ్రీక్వెన్సీలలో విద్యుత్తును అందించటం ద్వారా అసాధారణ చర్యలను అదుపుచేయగలుగుతాం. అందువల్ల డి.బి.ఎస్. నేరుగా డోపమైన్ తయారుచేసే కణాలపై పనిచేయదు. మెదడులో డొపమైన పరిమాణాన్ని ప్రభావితం చేయదు. అందుకు బదులుగా డొపమైన లోపం వల్ల జిపిఐ, ఎస్.టి.ఎన్.లలో ఏర్పడిన విపరీత విద్యుత్ విడుదల పరిస్థితిని మారుస్తుంది.

డిబిఎస్ సర్జరీవల్ల ప్రయోజనాలు ఏమిటి?

ఈ శస్త్రచికిత్స వల్ల లభించే ప్రథమ ప్రయోజనం పార్కిన్సన్స్ వ్యాధిగ్రస్థు(పిడి)లకు మందులు వేసుకుంటున్నప్పుడు ఉపశమనం లభిస్తుంది. పైగా విపరీతమైన శారీరక కదలికలను అదుపుచేస్తుంది. దీనికోసం వాడే మందుల డోసేజ్ తగ్గించేందుకు వీలు కల్పిస్తుంది. ఈ ప్రక్రియ పి.డి.లో తరచూ కనిపించే కదలికలేని-కదలగల స్థితుల చక్రభ్రమణాన్ని ఛేదిస్తుంది. వ్యాధిగ్రస్థులలో కదలికల అస్థవ్యస్థ స్థితిని అదుపుచేసి రోజు వారీ పనితీరును మెరుగుపరుస్తుంది. లెవడోపా వంటి మందును వాడటం వల్ల నెమ్మదితనం, బిగుసుకుపోవటం, కాళ్లు కదిలించలేని స్థితి (జెయిట్ డిసార్డర్) వంటి నుంచి లభించే ఉపశమనం ఆ ఔషధం వాడకుండానే డిబిఎస్ ద్వారా వస్తుంది. వ్యాధి లక్షణాల తీవ్రత తగ్గుతుంది. అదే విధంగా డిబిఎస్ వల్ల పి.డి.కి వాడే మందులను పూర్తిగా మానివేయటం సాధ్యం కాదు. దానీ వాటి డోసేజ్, వాడే మందుల సంఖ్య తగ్గుతుంది.

డిబిఎస్ పరికరాన్ని ఎవరు ప్రోగ్రామ్ చేస్తారు? పేషంట్లు స్వతంతంగా డి.బి.ఎస్. పరికరాన్ని నియంత్రించటానికి వీలుంటుందా?

డిబిఎస్ సర్జరీ పూర్తయిన వారం రోజుల తరువాత పేషంటును డిస్చార్జ్ చేస్తారు. ఇంటికి తిరిగి వెళ్లి తరవాత ఒకటి లేదా రెండు వారాల తరువాత ఒకసారి ఆస్పత్రికి వచ్చి శస్త్రచికిత్స కుట్లు విప్పించుకోవాలి. అదే సమయంలో సర్జన్, న్యూరాలజిస్టు క్లినిక్‌లో పేషంటు పరిస్థితిని సమీక్షిస్తారు. ప్రారంభంలో పరీక్షలు, సమీక్షలు యశోద హాస్పిటల్స్ సికింద్రాబాదులో జరుగుతాయి. సర్జరీ అనంతరం కొద్దిరోజులలో స్టిమ్యులేటర్ ఆక్టివేషన్ జరుపుతారు. ఆ పైన పేషంటు తన ఇష్టానుసారం, అవసరాన్ని బట్టి ఆస్పత్రికి వచ్చి చూపించుకుంటూ ఉండవచ్చునని అందువల్ల పార్కిన్సన్స్ వ్యాధి చికిత్సలో భాగంగా డి.బి.ఎస్. సర్జరీ చేయించుకోవలసి వచ్చిన పక్షంలో అందుకు అనుగుణమైన ఏర్పాట్లు ఉన్న ఆస్పత్రిని ఎంపిక చేసుకోవటంలో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది.

సాధారణంగా 4 నుంచి 6 సం.ల తరువాత పల్స్ జనరేటరును మార్చి కొత్తది అమర్చాల్సి వస్తుంది. అవుట్ పేషంటుగా చేయించుకోగల ఈ ప్రక్రియకు గరిష్టంగా గంట సమయం పడుతుంది. డి.బి.ఎస్. సర్జరీ తరువాత పేషంటుకు బ్యాటరీతో పనిచేసే పరికరం ఒకటి అందజేస్తారు. దీనితో డి.బిఎస్. పరికరం పనిచేస్తున్నదా ఆగిపోయిందా చూసుకోవచ్చు. బాటరీలైఫ్ ఎంత ఉంది తెలుసు కోవచ్చు. వైద్య నిపుణులు నిర్దేశించిన పరిమితులకు లోబడి స్టిమ్యులేషన్లను పెంచుకోవటానికి, తగ్గించుకోవటానికి దీనితో వీలుపడుతుంది. సాధారణంగా పార్కిన్సన్ వ్యాధిలో డిబిఎస్ నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటుంది.

డి.బి.ఎస్. పరికాలను అమర్చిన తరువాత ఎంతకాలానికి దాని ఫలితాలు పూర్తిస్థాయిలో కనిపిస్తాయి?

డి.బి.ఎస్. సర్జరీ తరువాత పార్కిన్సన్ వ్యాధి లక్షణాల నుంచి ఉపశమనం లభించటానికి కొద్ది గంటల నుంచి కొన్ని రోజుల వరకూ సమయం పడుతుంది. ఈ విధంగా వేర్వేరు వ్యాధిగ్రస్థులలో భిన్నమైన వ్యవధి తీసుకోవటానికి కారణాలు ఏమిటో ఇంకా వెల్లడి కాలేదు. కొంత మందిలో కొన్ని సమస్యలు వేగంగా ప్రతిస్పందిస్తే మరికొన్ని ఎక్కవ సమయం తీసుకుంటున్నాయి. అదే సమయంలో డి.బి.ఎస్. నుంచి పూర్తి ప్రయోజనం పొందటానికి వ్యాధిగ్రస్థులు వాడే పార్కిన్సన్ వ్యాధి మందులు- వాటి డోజ్లలో చేసేమార్పులు, మల్టిపుల్ ప్రోగ్రామింగ్ సెషన్లు అవసరం అవుతాయి. మొత్తం మీద డి.బి.ఎస్. సర్జరీ వల్ల పూర్తి ఫలితాలు అంది ఉపశమనం లభించటానికి కొద్ది నెలలు పడుతుంది.



డాక్టర్ ఆనంద్ బాలసుబ్రమణియం
సీనియర్ న్యూరో సర్జన్
యశోద హాస్పిటల్స్, సికిందరాబాద్.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
ఆదివారం, 27 ఆగస్టు 2017
WWW.NTNEWS.COM

ప్రాజెక్టుల దశ తిరిగింది

సాగునీటి రంగం



శ్రీధర్‌రావు దేశ్‌పాండే

పాలమూరు జిల్లాది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక విషాద గాథ. పాలమూరు ఎత్తిపోతల పథకాలవి అంతకంటే విషాద చరిత్ర. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుతో ఎక్కువగా నష్టపోయింది పాలమూరు జిల్లానే. హైదరాబాద్ రాష్ట్రంగా కొనసాగి ఉండి ఉంటే అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ద్వారా దాదాపు 7 లక్షల ఎకరాలకు సాగు నీరు అందేది. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు వల్ల ఈ అవకాశం పూర్తిగా పోగొట్టుకున్నది. జిల్లా మొత్తం విస్తీర్ణం 43.73 లక్షల ఎకరాలు. సాగుకు యోగ్యమైనది 35 లక్షల ఎకరాలు. ఇందులో ఒక లక్ష ఎకరాలకు సాగునీరు అందించే జూరాల ప్రాజెక్టు, 87 వేల ఎకరాలకు బదులు 30 వేల ఎకరాలే పారే ఆర్డీఎస్, 2.5 లక్షల ఎకరాలకు బదులు 0.75 లక్షల ఎకరాలు పారే మైనర్ ఇరిగేషన్ చెరువుల వల్ల నికరంగా 2 లక్షల ఎకరాలకే సాగు నీరు అందే పరిస్థితి ఉన్నది. సీమాంధ్ర పాలనలో సాగునీరు అందించే ఆలోచనే లేని కారణంగా పాలమూరు ప్రజలకు బతుకుదెరువు కోసం వలసలే గతి అయ్యాయి. ప్రతిపాదిత భీమా, కల్వకుర్తి , నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాలు నిరంతరం ఫైళ్లలో మగ్గుతూ వచ్చాయి.

తెలంగాణ ఉద్యమం వల్ల పాలమూరు ప్రజల్లో చైతన్యం వచ్చిన కారణంగా 2003 లో కల్వకుర్తి, 2004 సంవత్సరంలో భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలకు మోక్షం వచ్చింది. కానీ 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదాకా పదేండ్లయినా పూర్తికాని స్థితిలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే 8 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి. కృష్ణానది ఈ జిల్లా గుండా 300 కి.మీ.లు పారుతుంది. తుంగభద్ర నది కూడా ఈ జిల్లా సరిహద్దుగా పారుతుంది. అయినా సాగుకు నోచుకోని పరిస్థితి ఉన్నది.

2016 సెప్టెంబరు 8న సాగునీటి మంత్రి హరీశ్‌రావుగారు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లిఫ్ట్ 2, 3 పంప్ హౌజ్‌ల వద్ద పంపులను ప్రారంభించిన సంగతి ఎరుకే. అంతకు కొద్ది రోజుల ముందు భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాల పంపులను ప్రారంభించి ఈ వానకాలం పంటల కోసం మొదటిసారి పాక్షికంగా సాగునీరు అందించాలని సంకల్పించారు. 2016-17 సంవత్సరంలో ఈ నాలుగు ఎత్తిపోతల పథకాల కింద 4.5 లక్షల ఎకరాలకు , 2017ఖరీఫ్ నాటికి 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యానికి అనుగుణంగానే ప్రభుత్వ కార్యాచరణ సాగుతున్నది.

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రారంభమైన కాడినుంచి అడుగడుగునా ఉమ్మడి ప్రభుత్వం వివక్షాపూరితంగా వ్యవహరించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి కల్వకుర్తి ప్రాజెక్టును చేపట్టి ముప్పై ఏండ్లు గడిచాయి. ముఖ్యమంత్రి దత్తత జిల్లా సాగునీటికి మాత్రం నోచుకోలేదు. సీమాంధ్రలోని ప్రాజెక్టులు మాత్రం వేగంగా సాగాయి. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తూములను పెంచుకునే పనులు ఉరుకులు పరుగులతో పూర్తి చేసుకున్నారు. రాయలసీమలో సుమారు 250 నిలువ సామర్థ్యం కలిగిన కృత్రిమ రిజర్వాయర్లు కట్టుకున్నారు. పులిచింతల కట్టుకున్నారు. పోలవరం ఆలస్యమవుతున్నదన్న కారణంతో ప్రత్యామ్నాయంగా ప్రారంభమైన తాడిపూడి, పుష్కర ఎత్తిపోతలు పూర్తయ్యాయి. తెలంగాణ ప్రాజెక్టులు మాత్రం అనేక సమస్యల్లో కూరుకుపోయి మూలన పడ్డాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2005లో జలయజ్ఞంలో భాగంగా తెలంగాణలో 19 భారీ ప్రాజెక్టులను, 12 మధ్యతరహా ప్రాజెక్టులను, 2 ప్రాజెక్టుల ఆధునీకీకరణ (నిజాంసాగర్, నాగార్జునసాగర్), వరంగల్, ఖమ్మం జిల్లాల్లో గోదావరి కరకట్టల నిర్మాణం ప్రతిపాదించి ప్రారంభించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి వీటిల్లో రెండు ప్రాజెక్టులు మాత్రమే పూర్తయ్యాయి. అవి నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన అలీసాగర్ ఎత్తిపోతల పథకం, అర్గుల రాజారాం గుత్పా ఎత్తిపోతల పథకం. ఇక మిగతా ప్రాజెక్టులు పదేండ్లు గడిచినా అనేక సమస్యల్లో కూరుకుపోయి నత్తనడక నడిచాయి. సీమాంధ్ర పాలకులు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రాజెక్టులను ప్రారంభించారే తప్ప వాటిని చిత్తశుద్ధితో పూర్తిచేసి ప్రజలకు నీరందించలేదు. ప్రాజెక్టులకు భూ సేకరణ జరుపలేదు. అటవీ అనుమతులు పొందలేదు. రైల్వే, రోడ్ క్రాసింగులను సమన్వయం చేయలేదు. అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించలేదు. కాంట్రాక్టు చేపట్టిన ఏజెన్సీల ఒప్పంద సమస్యలున్నాయి. బిల్లుల చెల్లింపుల సమస్యలున్నాయి. కేంద్ర జల సంఘం లేవనెత్తిన సాంకేతిక అంశాలపై నివేదికలు సమర్పించలేదు. ప్రాజెక్టుల డిజైన్లను సకాలంలో పూర్తి చేయలేదు. సీమాంధ్ర పాలకులు ఈ విధమైన నిర్లక్ష్యం చూపడంతో ప్రాజెక్టులు ముందుకు సాగలేదు. జలయజ్ఞం ప్రతిపాదిత లక్ష్యాలను అందుకోలేకపోయింది. వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రాజెక్టులు ఆయకట్టుకు నీరిచ్చే దశకు చేరుకోలేకపోయాయి. ఇట్లా పూర్తికాని ప్రాజెక్టుల్లో కల్వకుర్తి కూడా ఒకటి.

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం: కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు గ్రామంలో రేగుమానుగెడ్డ వద్ద శ్రీశైలం జలాశయం నుంచి 3 స్టేజిల్లో 258 మీటర్ల ఎత్తుకు 4000 క్యూసెక్కుల నీరు పంపు చేస్తారు. ఈ నీరు శ్రీశైలం జలాశయం నుంచి అప్రోచ్ చానల్ ద్వారా మొదటి స్టేజీ పంప్‌హౌజ్ సర్జిపూల్ లోనికి పంపుల ద్వారా 95 మీటర్ల ఎత్తులో సిస్టర్న్‌కు చేరి అక్కడి నుంచి ఎల్లూరు బ్యాలెన్సింగ్ జలాశయానికి చేరుతుంది. నీరు ఇక్కడినుంచి వాలు కాలువ ద్వారా సింగోటం జలాశయానికి చేరుతుంది. అక్కడి నుంచి వాలు కాలువ , టన్నెల్ ద్వారా రెండో స్టేజీ పంప్‌హౌజ్ సర్జిపూల్‌కు చేరుతుంది. స్టేజి 2 పంపుహౌజ్ నుంచి పంపులు 86 మీటర్ల ఎత్తుకు నీటిని చేరవేస్తాయి. ఆ తర్వాత జొన్నలబొగుడ జలాశయానికి నీరు చేరుతుంది. ఇక్కడినుంచి వాలు కాలువ, టన్నెల్ ద్వారా స్టేజీ 3 లిఫ్ట్ సర్జిపూల్‌కు నీరు చేరుతుంది. ఈ మధ్యలో రిడ్జ్ కాలువ ద్వారా 13 వేల ఎకరాలకు , ఎడమవైపున పసుపుల బ్రాంచి కాలువ ద్వారా 44 వేల ఎకరాలకు, బుద్ధారం ఎడమ కాలువ ద్వారా 13 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తారు. చివరగా 117 మీటర్ల ఎత్తున ఉన్న గుడిపల్లిగట్టు జలాశయానికి నీరు చేరుతుంది. ఇక్కడి నుంచి ఎడమవైపున 160 కిలో మీటర్ల పొడవైన కల్వకుర్తి ప్రధాన కాలువ ద్వారా 1 లక్షా 80 వేల ఎకరాల ఆయకట్టుకు, కుడివైపున 80 కిలో మీటర్ల అచ్చంపేట ప్రధాన కాలువ ద్వారా 90 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తారు. ఇది కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సంక్షిప్త రూపం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారు, సాగునీటి శాఖా మంత్రి హరీశ్‌రావు గారు ప్రాజెక్టుల స్థితిగతులను ఇంజినీరింగ్ నిపుణులతో కూలంకషంగా సమీక్షించారు. పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకున్నది. నిరంతరం ప్రాజెక్టు పనులను ఇంజినీర్లతో, కాంట్రాక్టర్లతో సమీక్షిస్తున్నది. ప్రధాన అడ్డంకిగా ఉన్న భూ సేకరణపై ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రాజెక్టుకు అవసరమైన నిధులను వెనువెంటనే ప్రాధాన్య క్రమంలో విడుదల చేస్తున్నది. అవసరమైన అనుమతులను సత్వరమే జారీ చేస్తున్నది. రైల్వే, రోడ్డు క్రాసింగ్‌ల సమస్యను ఉన్నతస్థాయి సమావేశాలను నిర్వహించి పరిష్కరించడం, కీలకమైన పంపులు, మోటార్లను బిగించడం, వాటికి విద్యుత్ సరఫరా కోసం సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణం చేపట్టడం, తరచుగా ప్రాజెక్టులను సందర్శించడం, ప్రాజెక్టుల వద్ద నిద్ర మొదలైన విధాలుగా రెండేండ్లు శ్రమించి ప్రాజెక్టు పనులను 50 శాతం నుంచి 95 శాతానికి పూర్తి చేయగలిగింది.

గత ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టు పనులు 95 శాతం పూర్తయ్యాయనీ, ఈ ప్రభుత్వం రెండేండ్లల్లో 5 శాతం పనులను పూరి చేయలేకపోతున్నదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. కల్వకుర్తి ప్రాజెక్టు 95 శాతం అయ్యిందనడం పూర్తిగా అబద్ధం. 95 శాతం పూర్తయితే నీరెందుకు సరఫరా చేయలేకపోయారు? వాస్తవంగా పూర్తయ్యింది యాభై శాతం పనులే. ఎత్తిపోతల పథకాల్లో కీలకమైన పంప్‌హౌజ్‌ల నిర్మాణం పూర్తికాలేదు. పంపులు, మోటార్లను బిగించడం పూర్తికాలేదు. విద్యుత్ సరఫరాకు సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణం, ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పూర్తికాలేదు. పునరావాస పనులు పూర్తికాలేదు. ఇవన్ని కొత్త ప్రభుత్వం ముందు సవాళ్ళుగా ముందుకువచ్చాయి. వీటిని పరిష్కరించి రెండేండ్లలో ప్రాజెక్టులను పూర్తిచేయగలిగింది. 123 జీవో కింద భూసేకరణ చేయగలిగింది. మిగిలిపోయిన కాలువలను తవ్వించింది. వందలాది స్ట్రక్చర్ల, పంప్‌హౌజ్‌ల నిర్మాణం పూర్తిచేసింది. పంపులు, మోటార్లను బిగించి 2016-17 సంవత్సరంలో మహబూబ్‌నగర్‌లో 4 ఎత్తిపోతల పథకాల ద్వారా 4.5 లక్షల ఎకరాలకు నీరు మొదటిసారి అందించింది. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1.6 లక్షల ఎకరాలు, నెట్టెంపాడు ద్వారా 1.2 లక్షలు, భీమా ద్వారా 1.4 లక్షల ఎకరాలు, కోయిల్‌సాగర్ ద్వారా 8 వేల ఎకరాలు కొత్త ఆయకట్టుకు నీరందించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టుల దశ తిరిగిందనడంలో సందేహం లేదు.

> గత ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టు పనులు 95 శాతం పూర్తయ్యాయనీ, ఈ ప్రభుత్వం రెండేండ్లల్లో 5 శాతం పనులను పూరి చేయలేకపోతున్నదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. కల్వకుర్తి ప్రాజెక్టు 95 శాతం అయ్యిందనడం పూర్తిగా అబద్ధం. 95 శాతం పూర్తయితే నీరెందుకు సరఫరా చేయలేకపోయారు? వాస్తవంగా పూర్తయ్యింది యాభై శాతం పనులే. ఎత్తిపోతల పథకాల్లో కీలకమైన పంప్‌హౌజ్‌ల నిర్మాణం పూర్తికాలేదు. పంపులు, మోటార్లను బిగించడం పూర్తికాలేదు. విద్యుత్ సరఫరాకు సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణం, ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పూర్తికాలేదు. పునరావాస పనులు పూర్తికాలేదు. ఇవన్ని కొత్త ప్రభుత్వం ముందు సవాళ్ళుగా ముందుకువచ్చాయి. వీటిని పరిష్కరించి రెండేండ్లలో ప్రాజెక్టులను పూర్తిచేయగలిగింది. 123 జీవో కింద భూసేకరణ చేయగలిగింది. మిగిలిపోయిన కాలువలను తవ్వించింది. వందలాది స్ట్రక్చర్ల, పంప్‌హౌజ్‌ల నిర్మాణం పూర్తిచేసింది.

(వ్యాసకర్త: సాగునీటి మంత్రి ఓఎస్డీ)

మంచినీటి మహా యజ్ఞం

తెలంగాణం



సందీప్‌రెడ్డి కొత్తపల్లి

మానవులకు ప్రాణాధారం నీరు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నీటి ప్రాధాన్యాన్ని గుర్తించింది. సాగు, తాగునీరు కొరత తీర్చడానికి నడుం బిగించింది. 2014 ఎన్నికల ప్రచార సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ భవిష్యత్ తెలంగాణ స్వరూపాన్ని ఆవిష్కరించారు. అనేక సంక్షేమ పథకాలను టీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచారు. రుణమాఫీ, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం, కేజీ టు పీజీ ఉచిత విద్య, నియోజకవర్గ స్థాయిలో పెద్ద దవాఖానలు, జిల్లా కో సూపర్ స్పెషాలిటీ దవా ఖాన, వృద్ధులు, వితంతువులకు వెయ్యి, వికలాంగులకు 1500 పింఛన్ వంటి హామీలు ఇచ్చారు. ఇవన్నీ అమలవుతున్నాయి. కొన్ని అమలులో వివిధ దశల్లో ఉన్నాయి. అయితే గత ఎన్నికల మ్యానిఫెస్టోలో లేనటువంటి మిషన్ భగీరథ కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ముందు పెట్టుకున్నారు.

దాదాపు 40 వేల కోట్ల రూపాయల వ్యయంతో తెలంగాణలోని ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తానని ముఖ్యమంత్రి ప్రతిజ్ఞ చేశారు. నీళ్ల కోసం కిలోమీటర్లు నడిచిపోతున్న ఆడబిడ్డలకు భవిష్యత్‌లో ఆ కష్టం కలుగకుండా చూస్తానన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు కూడా అడుగమని ప్రతినబూనారు. ఇప్పుడు వచ్చే జనవరికి ఇంటింటికీ మంచినీళ్లు ఇచ్చి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పనులను వేగవంతం చేస్తున్నారు. ప్రపంచ చరిత్రలోనే ఇంత భారీ పథకాన్ని ఇంత తక్కువ సమయంలో అమలు చేసేందుకు ఏ ప్రభుత్వమూ సాహసించలేదు. ఏ పాలకుడు కూడా ఇలాంటి సవాల్ విసురలేదు. ప్రజలకిచ్చిన హామీ కన్నా 16 నెలల ముందు నీరందించి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మరి కేసీఆర్‌ను ఎవరడిగారని ఈ పథకాన్ని ఇంత పట్టుబట్టి ముందుకు తీసుకెళ్తున్నారన్నది ఇక్కడ ప్రధానాంశం.

తమకు ఇంటింటికీ నీళ్లు కావాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయలేదు. ఏండ్ల తరబడి ఎలా ఉన్నారో ఇప్పుడూ అలాగే సర్దుకుపోగలరు. ఎండాకాలంలో నాలుగు ట్యాంకర్లు పెట్టి నీళ్లు సరఫరా చేయడం, నాలుగు బోర్లువేసి పడలేదని ప్రచారం చేస్తే జనం దీని గురించి ఆలోచించే అవకాశమే ఉండదు. కానీ అందరిలా కేసీఆర్ ఆలోచించలేదు. ప్రజలకు నిత్యావసరం మంచినీరు అని గుర్తించారు. అందుకే రూ.40 వేల కోట్ల పథకాన్ని తల మీదికి ఎత్తుకున్నారు.

విపక్షాలు విమర్శలు చేస్తున్న రుణమాఫీని నాలుగు విడుతల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిచేశారు. ఆంధ్రాలో ఐదు విడుతలు పెట్టుకున్న చంద్రబాబు ఇంకా సాగదీస్తూనే ఉన్నారు. ప్రతిపక్ష నేతలు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టలేదని ఎద్దేవా చేస్తున్నారు. కేజీ టు పీజీ ఏమైందని ప్రశ్నిస్తున్నారు. నిజంగా కేసీఆర్ మిషన్ భగీరథను నెత్తికెత్తుకోకపోతే అందుకయ్యే 40 వేల కోట్లతో మిగతా పథకాలన్నీ చిటికెలో పూర్తయ్యేవి. డబుల్ బెడ్‌రూం ఇండ్లకు 18 వేల కోట్లు కేటాయించి ఇప్పుడు నిర్మాణాలు వేగవంతం చేశారు. రుణమాఫీ ఇప్పుడు పూర్తయింది. ఈ రుణమాఫీ విధానాన్ని తెలుసుకున్న ఇతర రాష్ట్రాల ప్రతినిధులు ఇక్కడికి వచ్చి పరిశీలించి ప్రశంసలు కురిపిస్తున్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రం పంజాబ్ నుంచి కొద్దిరోజుల కిందట ఓ బృందం ఇక్కడికి వచ్చి ఎలాంటి అక్రమాలు లేకుండా సాగిన రుణమాఫీని అభినందించింది.

మిషన్ భగీరథ పథకం దేశంలోని అనేక రాష్ట్రాలను ఆకర్షిస్తున్నది. అయితే దేశమంతా ప్రశంసలు వస్తున్నా.. ప్రపంచమంతా ఆదర్శమని పొగుడుతున్నా తెలంగాణ విపక్షాలు మాత్రం పసలేని విమర్శలను కురిపిస్తూనే ఉన్నాయి. అర్థంలేని ఆరోపణలతో కాలం వెళ్ళదీస్తున్నాయి. అయితే తెలంగాణ ఉద్యమంలో ఎన్నో విమర్శలు, ఆటుపోట్లు ఎదుర్కొన్న కేసీఆర్ విపక్షాల విమర్శలను తేలిగ్గా తీసుకున్నారు. తాను చేస్తున్న పని మీద స్పష్టమైన అవగాహనతో ఆయన విపక్షాల ప్రతిబంధకాలకు అందకుండా తెలంగాణ భవిష్యత్‌ను నిర్మిస్తూ వెళ్తున్నారు.

గత ప్రభుత్వాల మాదిరిగా రూపాయి, రెండు రూపాయలకు కిలోబియ్యం, రెం డేండ్లకు ఒకసారి రుణమాఫీ, మూడేండ్లకు ఒకసారి ఇన్‌పుట్ సబ్సిడీ విసిరేసి గొప్ప పాలకుడిగా ప్రచారం చేసుకోవడం పెద్ద విషయమేం కాదు. కానీ రక్షిత మంచి నీరు అనేది అందుబాటులో ఉంటే మనిషి తన ఆరోగ్యాన్ని తాను కాపాడుకుంటాడు. స్వచ్ఛమైన నీరు మనిషికి అందిస్తే సగం రోగాలు నయమవుతాయి. రక్షిత మంచినీరు లేక ఎంతోమంది పేదలు రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. చిన్నారులు అనారోగ్యం బారినపడి దవాఖానల పాలవుతున్నారు.

కలుషిత నీరు మూలంగా ప్రపంచంలో ఏటా 7.6 లక్షల మంది ఐదేండ్లలోపు చిన్నారులు చనిపోతున్నారు. వీరు కాకుండా 60 నుంచి 80 లక్షల మంది ప్రజలు కలుషిత నీరు తాగి వివిధ కారణాలతో మరణిస్తున్నారు. దాదాపు ప్రపంచంలోని 80 కోట్ల (783 మిలియన్లు) మందికి తాగడానికి స్వచ్ఛమైన నీరు లభించడంలేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి నాలుగు మరణాల్లో ఒకటి కలుషిత నీటి మూలంగా జరుగుతున్నవే. ఇక మనదేశంలో ఐదు శాతం మంది నీటిని కొనుక్కొని తాగుతున్నారు. తమ సంపాదనలో 20 శాతం నీళ్ల కొనుగోలుకే వెచ్చిస్తున్నారు. ఏడాదికి 1.5 లక్షల మంది నీటి సంబంధిత వ్యాధుల బారినపడి మరణిస్తున్నారు. నీరు పౌరుల ప్రాథమిక హక్కు. అది అందుబాటులో ఉంచడం పాలకుల కర్తవ్యం. అది అందించకుండా ఎన్ని ఇచ్చినా ప్రజలకు అవసరం లేనివే అనడంలో తప్పులేదు. నీళ్లు అనేది మనుషుల ప్రాథమిక హక్కు అని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా గుర్తించింది. కానీ పాలకులు మాత్రం ఇప్పటివరకు గుర్తించిన దాఖలాలు కనిపించవు.


రాబోయే ముప్పై ఏండ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మిషన్ భగీరథ పథకాన్ని రూపొందించారు. ఈ మేరకు గ్రామాల్లో ప్రజల అవసరాల మేరకు మంచినీరు అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. అవసరం అనుకుంటే మరోసారి సమీక్ష చేసి ట్యాంకుల సంఖ్య, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతారు. ఈ మేరకు అంతటా సమావేశాలు ఏర్పాటుచేసి సమీక్షలు జరుపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చెబుతున్నారు. వ్యక్తిగత రుణాల మాఫీ, తక్కువ ధరలకు వస్తువులు వంటి సంక్షేమ పథకాలతో వ్యక్తులు లాభం పొందుతారు. అయితే 'వ్యక్తి శ్రేయస్సు కన్నా సమాజ శ్రేయస్సు మిన్న' అని భావించారు కాబట్టే కేసీఆర్ దేశంలో ఎక్కడా, ఇన్నేండ్లలో ఏ పాలకుడు ప్రవేశపెట్టలేని 'మిషన్ భగీరథ' వంటి పథకాన్ని రూపొందించి అమలు చేయబోతున్నారు. భవిష్యత్తులో దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

> వ్యక్తిగత రుణాల మాఫీ, తక్కువ ధరలకు వస్తువులు వంటి సంక్షే మ పథకాలతో వ్యక్తులు లాభం పొందుతారు. అయితే 'వ్యక్తి శ్రేయస్సు కన్నా సమాజ శ్రేయస్సు మిన్న' అని భావించారు కాబట్టే కేసీఆర్ దేశంలో ఎక్కడా, ఇన్నేండ్లలో ఏ పాలకుడు ప్రవేశపెట్టలేని 'మిషన్ భగీరథ' వంటి పథకాన్ని రూపొందించి అమలు చేయబోతున్నారు. భవిష్యత్తులో దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.



ఇంతమంది ప్రాణాలు పోవటానికి కారకుడై, లైంగిక దాడులకు పాల్పడే రామ్ రహీమ్‌సింగ్ దేవుడెలా అవుతాడు? ఇంకా ఇంతమంది ఆయనను దేవుడని ఎలా నమ్ముతున్నారు?

శేఖర్ కపూర్




హంతకుడు, నేరగాడు, లైంగికదాడులకు పాల్పడే రామ్‌రహీమ్ సింగ్‌కు బీజేపీ ఎంపీ సాక్షీ మహరాజ్ మద్దతుగా నిలువటం ఆశ్చర్యమేమీ కాదు. అతనిపై కూడా ఇలాంటి ఆరోపణలే ఉన్నాయి. ఇద్దరూ ఒకే గూటి పక్షులు.

ప్రశాంత్ భూషణ్



పలుకుబడి కలిగి లైంగికదాడులకు పాల్పడిన వాడిపై ధైర్యంగా ఎదురు నిలిచి ఫిర్యాదుచేసిన ఇద్దరు మహిళలకు నా శాల్యూట్. ఇప్పటికైనా నిశ్శబ్దాన్ని బద్దలుకొట్టండి.

కైలాశ్ సత్యార్థి



గోప్యత హక్కుపై న్యాయస్థానం ఇచ్చిన తీర్పు వ్యక్తిగత స్వేచ్ఛే ప్రధానమని చాటిచెప్పింది. అది పౌరుడి స్వాతంత్ర్యం, ఇష్టానికి సంబంధం చినది. కొన్నిరకాల లైంగిక సంబంధాలను నేరంగా పరిగణించే 377 సెక్షన్ ఇక కాలం చెల్లి పోయింది.

బర్ఖాదత్

మేడిగడ్డ మన మేలుగడ్డ

విశ్లేషణ



గటిక విజయ్ కుమార్

కాలం కాకపోవడానికి కారణమేంటో కూడా కాలమే చెబుతుంది. చాలా సమస్యలకు పరిష్కారం చూపెడుతుంది. చాలా ప్రశ్నలకు జవాబు చెబుతుంది. సందేహాలను తీరుస్తుంది. ఇప్పుడు కాలం అలాంటి గొప్ప పాత్రనే పోషిస్తున్నది. ఎవరో చెప్పాల్సిన అవసరం లేదు. వాదనలు, ప్రతివాదనలు అక్కర్లేదు. కళ్ల ముందు కనిపిస్తున్న నిజం. ఏది మేలో, ఏది కీడో తేటతెల్లం కానే అయింది. ప్రాజెక్టుల 'రీ డిజైన్' అవసరమా? అని ప్రశ్నించిన వాళ్లతో పాటు అందరికీ ఇప్పుడు మేడిగడ్డే మేలుగడ్డలా కనిపిస్తున్నది. అక్కరకు రాని పాత ప్రాణహిత పథకాన్ని పాతర పెట్టిందే నయమనిపిస్తుంది. నిండు ఎండాకాలంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ వానాకాలం నాటి పరిస్థితిని ఊహించి చెప్పారు. గతేడాది మార్చి 31న శాసనసభలో ఇచ్చిన 'పవర్ పాయింట్ ప్రజెంటేషన్'లో ఏం చెప్పిండో.. ఇప్పుడు హైదరాబాద్ నుంచి ఉత్తరం దిక్కు చూస్తే అదే దృశ్యం ఆవిష్కృతమవుతున్నది.

ఈ ఏడాది ఇప్పటివరకు దుమ్ముగూడెం పాయింట్ నుంచి కిందికి ప్రవహించి సముద్రం పాలైన గోదావరి నీరు 500 టీఎంసీలకు పైమాటే. మేడిగడ్డ పాయింట్ నుంచి 330 టీఎంసీలు, తుపాకుల గూడెం పాయింట్ నుంచి 450 టీఎంసీలు కిందికి వెళ్లిపోయాయి. ఇదే సందర్భంలో ఇప్పటిదాకా ప్రధాన గోదావరి నది ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వచ్చి చేరిన నీరు కేవలం 17 టీఎంసీలు. ఈ నీరు కూడా గతవారం పది రోజుల నుంచి వచ్చినవే. సగం సీజన్ పూర్తయినా ఆగస్టు 15కు ముందు కనీసం ఒక్క టీఎంసీ కూడా రాలేదు. మహారాష్ట్ర దాటుకొని పోచంపాడు వరకు గోదావరి నీరు అందితేనే ఎస్సారెస్పీతో పాటు ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, లోయర్ మానేరులకు నీరు అందే విధంగా గతంలో ప్రాజెక్టులున్నాయి. కానీ శ్రీరాంసాగర్ దాకానే నీరు రాని పరిస్థితి తలెత్తడంతో ఈ ప్రాజెక్టులన్నీ వట్టిపోయాయి. ఈ పరిస్థితి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందే ఊహించారు. అందుకే శ్రీరాంసాగర్ కేంద్రంగా గోదావరి నీటిని సమర్థంగా, పూర్తిగా వినియోగించుకోలేమని నిర్ధారణకు వచ్చారు. మేడిగడ్డను కేంద్రంగా చేసుకుంటేనే గోదావరి నీటిని మన వాటా ప్రకారం వాడుకోవచ్చని నాటి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. అందుకోసమే ప్రాజెక్టులు రీ డిజైన్ చేస్తున్నట్లు వెల్లడించారు. దీన్ని సరిగ్గా అర్థం చేసుకోకుండా కొందరు విమర్శలు గుప్పించారు. కానీ నేటి పరిస్థితిని కళ్లారా చూస్తే నాడు కేసీఆర్ చెప్పిన మాటలు అక్షర సత్యాలని నిరూపణ అవుతున్నాయి.

గోదావరి బేసిన్‌లో తెలంగాణ వాటా 1006 టీఎంసీలు. ఎస్సారెస్పీకి కేటాయించిన 212 టీఎంసీలను 160కి తగ్గించడం ద్వారా తెలంగాణ వాటా 954 టీఎంసీలుగా నిర్ధారణయింది. అయితే ఈ నీటిని వాడుకోవడానికి అవసరమైన ప్రాజెక్టులు లేవు. ఉన్న ప్రాజెక్టులకు నీరు రావడం లేదు. ఎగువన ఉన్న మహారాష్ట్ర గోదావరిపై 140 బ్యారేజీలు, మంజీరాపై 44 బ్యారేజీలు నిర్మించి, పడ్డ చుక్కను పడ్డట్టు ఒడిలో దాచుకుంటున్నది. రైతులకు అందిస్తున్నది. కిందికి జారవిడువటం లేదు. ఫలితంగా గత కొన్నేళ్లుగా కందకుర్తి నుంచి వచ్చే ప్రధాన గోదావరి ఎప్పుడూ ఎండిపోతూనే కనిపిస్తున్నది. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి.

శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగస్టు 10న శంఖుస్థాపన చేసే నాటికి ఎస్సారెస్పీకి ఒక్క చుక్కరాలేదు. అదే సమయంలో మేడిగడ్డ, తుపాకులగూడెం, దుమ్ముగూడెంల ద్వారా మాత్రం 300 టీఎంసీలకు పైగా నీరు సముద్రం పాలైంది. గడిచిన కొన్నేళ్లుగా పరిస్థితిని గమనిస్తే కూడా ఎస్సారెస్పీకి పూర్తిస్థాయిలో నీళ్లొచ్చిన పరిస్థితి లేదు. 2014-15లో 14 టీఎంసీలు, 2015-16లో 2 టీఎంసీలు, ఈ ఏడాది ఇప్పటిదాకా 17 టీఎంసీలు మాత్రమే వచ్చాయి. భవిష్యత్తు కూడా ఇందుకు భిన్నంగా ఏమీ ఉండదు. మంజీరా నదిలో కూడా నీటి ప్రవాహం లేకపోవడం వల్ల నిజాంసాగర్, సింగూరు ప్రాజెక్టులు కూడా వట్టిపోతున్నాయి.

మహారాష్ట్ర కట్టిన బ్యారేజీలు మాత్రమే కాకుండా పోచంపాడు, మేడిగడ్డల వద్ద విభిన్న పరిస్థితి ఉండటానికి ఇతర భౌతిక కారణాలు కూడా ఉన్నాయి. తెలంగాణకు చేరిన గోదావరిని ప్రధానంగా ప్రాణహిత నది పరిపుష్టం చేస్తుంది. జబల్‌పూర్ నుంచి వచ్చే వార్ధా, వైన్ గంగ, అజంతా నుంచి వచ్చే పెన్‌గంగ తమ్మిడిహట్టి దగ్గర కలిసి ప్రాణహిత అవుతుంది. కాళేశ్వరం దగ్గర ప్రాణహిత గోదావరిలో కలుస్తుంది. కాళేశ్వరం వరకు నీరులేక ఎండిపోయి బక్కచిక్కిన చిన్న కాలువగా కనిపించే గోదావరి ప్రాణహిత కలిసిన తర్వాతే సమగ్ర మహానదీ స్వరూపం తీసుకుంటుంది.

ప్రాణహిత నది ఏటా దాదాపు 1200 టీఎంసీలకు పైగా నీటిని గోదావరికి అందిస్తున్నది. అందుకే కాళేశ్వరం (మేడిగడ్డ) దగ్గర నుంచి ఏటా సగటున 1710 టీఎంసీల నీరు దిగువకు వెళ్లిపోతుంది. దాని తర్వాత తుపాకుల గూడెం (దేవాదుల ప్రాజెక్టు దగ్గర)కు ఎగువన ఇంద్రావ తి నది వచ్చి చేరుతుంది. ఇంద్రావతి నది కూడా దాదాపు 400 టీఎంసీల నీటిని గోదావరికి అందిస్తుంది. ఇక కిందికి వెళితే తాలిపేరు నది 50-60 టీఎంసీలు గోదావరికి అందిస్తుంది. ప్రాణహిత, ఇంద్రావతి, తాలిపేరుతో పాటు గోదావరి నదికి ఇరువైపులా బాసర నుంచి భద్రాచలం వరకున్న వందలాది వాగులు పెద్ద మొత్తంలో నీటిని గోదావరికి అందిస్తాయి. దాని ఫలితంగానే ఏడాదికి కనీసం 500 టీఎంసీలు కూడా అందించలేని స్థితిలో తెలంగాణలో ప్రవేశించే గోదావరి నది భద్రాచలం వద్ద తెలంగాణ దాటే సరికి 3000 టీఎంసీల మహానది అవుతున్నది. ఇవన్నీ కూడా కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) అందించిన గణాంకాలే. గోదావరి నది తెలంగాణలో పరిపుష్టం అవుతుందనడానికి ఇంతకుమించిన సాక్ష్యాలు అవసరం లేదు. తెలంగాణ భూభాగంలో వచ్చి చేరిన నీటితోనే గోదావరి పరిపుష్టమైనా, దాని ఫలాలను మాత్రం ఇప్పటిదాకా తెలంగాణ అందుకోలేకపోయింది.

ఈ ఏడాది పరిస్థితిని గమనించిన వారికి కూడా ఈ విషయం స్పష్టంగా అవగతమవుతుంది. అందుకే అటు ప్రాణహిత, ఇటు ఇంద్రావతి, మరోవైపు తాలిపేరు ద్వారా గోదావరిలో వచ్చి చేరుతున్న నీటిని సమర్థంగా వినియోగించుకోవడానికే ముఖ్యమంత్రి ప్రాజెక్టులను రీ డిజైన్ చేశారు. ప్రాణహిత నది ద్వారా వచ్చే నీటిని వినియోగించుకోవడానికి మేడిగడ్డ కేంద్రంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. 1710 టీఎంసీల నీటి లభ్యత ఉన్న మేడిగడ్డ నుంచే గరిష్ఠంగా నీరు వాడటానికి ప్రణాళిక సిద్ధం చేసి వేగంగా పనులు అమలు చేస్తున్నారు. ఇంద్రావతి చేరిన తర్వాత తుపాకుల గూడెం, తాలిపేరు చేరిన తర్వాత సీతారామ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. మేడిగడ్డ నుంచే రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ దాకా నీటిని తరలించే ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకం కూడా చేపడుతున్నారు.

నది మీదనే అనేక బ్యారేజీల నిర్మాణం చేపట్టినందున తెలంగాణ భూభాగంలో గోదావరి ఎప్పుడూ నీటితో కళకళలాడుతుంది. శ్రీరాంసాగర్‌లో 90, మేడిగడ్డ వద్ద 16.17, తుపాకుల గూడెం వద్ద 6.94, దుమ్ముగూడెం వద్ద 1.3, అన్నారం వద్ద 10.87, సుందిళ్ల వద్ద 7.24, ఎల్లంపల్లి వద్ద 20, సదర్‌మాట్‌లో 1.58 టీఎంసీలు, కడెంలో 7 టీఎం సీలు, మిడ్ మానేరులో 25.9, లోయర్ మానేరులో 24, ఎగువ మానేరులో 2 టీఎంసీలు.. మొత్తం కలిపి 212.7టీఎంసీలు గోదావరి నది , దాని ఉప నదుల్లోనే ఉంటాయి. ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని ఎత్తిపోసి తెలంగాణలోని చెరువులు, రిజర్వాయర్లలో నింపే వెసులుబాటు ఉండటం వల్ల మరో 200 టీఎంసీల వరకు నీరు అందుబాటులోకి వస్తుంది. ఈ 400 టీఎంసీల నీటితో ఉత్తర తెలంగాణలోని 40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం కలుగుతుంది.

చాలామంది చాలా మాటలు చెబుతారు. అన్నింటినీ ప్రజలు నమ్మరు. చెప్పిన మాటలకు, తమ కళ్లతో చూసే వాస్తవ పరిస్థితికి మధ్య సామీప్యం ఉంటేనే నాయకుల పట్ల ప్రజలకు గురి కుదురుతుంది. ఇప్పుడు తెలంగాణ ప్రజలకు కేసీఆర్ పట్ల అట్లాంటి గురి కుదిరింది. కనువిప్పుకు మేడిగడ్డ కూడా ఓ కారణమయ్యింది.

> ఈ 400 టీఎంసీల నీటితో ఉత్తర తెలంగాణలోని 40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం కలుగుతుంది... చాలామంది చాలా మాటలు చెబుతారు. అన్నింటినీ ప్రజలు నమ్మరు. చెప్పిన మాటలకు, తమ కళ్లతో చూసే వాస్తవ పరిస్థితికి మధ్య సామీప్యం ఉంటేనే నాయకుల పట్ల ప్రజలకు గురి కుదురుతుంది. ఇప్పుడు తెలంగాణ ప్రజలకు కేసీఆర్ పట్ల అట్లాంటి గురి కుదిరింది. కనువిప్పుకు మేడిగడ్డ కూడా ఓ కారణమయ్యింది.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078,
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.



పుల్వామాలో పోలీస్ కాంప్లెక్స్ వద్ద ఉగ్రవాదులపై కాల్పులు జరుపుతున్న భద్రతా సిబ్బంది

కశ్మీర్‌లో ఆత్మాహుతి దాడి

- పోలీసు కాంప్లెక్స్‌పై ఉగ్రవాదుల కాల్పులు
- 8 మంది భద్రతా సిబ్బంది మృతి
- సిబ్బంది కుటుంబాలు సురక్షితం
- ముగ్గురు ముష్కరుల కాల్చివేత

శ్రీనగర్, ఆగస్టు 26: జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి తెగబడ్డారు. పుల్వామాలో శనివారం జిల్లా పోలీసు కాంప్లెక్స్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో ఎనిమిది మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. తెల్లవారుజామున జరిగిన ఈ ఘాతుకమైన దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను హోరాహోరీ పోరులో భద్రతా దళాలు మట్టుబెట్టాయి. విదేశీ కిరాయి ముష్కరులుగా భావిస్తున్న ఉగ్రవాదులు పోలీసు కాంప్లెక్స్‌లోకి ప్రవేశించారు. వారి కదలికలను పసిగట్టిన సీఆర్పీఎఫ్, పోలీసు, సైనిక అధికారులు వెంటనే ఎదురుదాడికి దిగారు. కాంప్లెక్స్‌లో నివసించే పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులను సురక్షితంగా బయటికి తరలించారు. సాయంత్రం 5 గంటల వరకు మొత్తం ముగ్గురు ఉగ్రవాదులు హతులయ్యారు. మూడు బ్లాకుల్లోకి దూరిపోయిన ఉగ్రవాదులు తమను సమీపిస్తున్న భద్రతా సిబ్బందిపై విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఉగ్రదాడిలో చనిపోయిన భద్రతా సిబ్బందిలో నలుగురు సీఆర్పీఎఫ్‌కు చెందిన జవాన్లు, ముగ్గురు స్పెషల్ పోలీసు విభాగం అధికారులు, ఒక పోలీసు కానిస్టేబుల్ ఉన్నారు. ఇది ఆత్మాహుతి దాడేనని సీనియర్ సైనికాధికారులు ధ్రువీకరించారు. ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లు ఆపరేషన్ చివరన ఉగ్రవాదులు అమర్చిన బాంబులను నిర్వీర్యం చేస్తూ ప్రాణాలు కోల్పోయారు. 'భద్రతా దళాలకు ఇది చాలా దుర్దినం.. తీవ్ర నష్టాలు వాటిల్లాయి' అని జమ్ముకశ్మీర్ పోలీసు డైరెక్టర్ జనరల్ ఎస్పీ వైద్ ఆవేదన వ్యక్తం చేశారు. 'మా జవాన్లు వీరోచితంగా పోరాడారు.. యావత్తు రాష్ట్రంలో ఉగ్రవాదం లేకుండా చేయాలన్న మా సంకల్పం మరింత బలపడింది' అని ఆయన పేర్కొన్నారు. ఈ దాడి వెనుక భద్రతా వైఫల్యం లేదని ఆయన స్పష్టం చేశారు. చనిపోయేందుకు తెగించి వచ్చే ఉగ్రవాదులను నిరోధించలేమని అన్నారు. సిబ్బంది కుటుంబాలు నివసించే బ్లాకుల్లోకి ఉగ్రవాదులు దూరారని, భద్రతాదళాలు మొత్తం అందరిని కాల్చి చంపాయని ఆయన వివరించారు. 'మాకు కొంత నష్టం జరిగినప్పటికీ మొత్తం మీద ఉగ్రవాదులను ఏరేశాం' అని ఆయన అన్నారు. ఒక ఉగ్రవాది తాను దాక్కున్న బ్లాకులోనుంచి బయటకు వచ్చి ఎడాపెడా కాల్పులు జరిపాడని, భద్రతాదళాలు అతడిని వెంటనే కాల్చి చంపాయని ఒక అధికారి చెప్పారు. ముందుజాగ్రత్త చర్యగా జిల్లా అధికారులు ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేశారు.

ముగ్గురు పాక్ రేంజర్ల కాల్చివేత

జమ్ముకశ్మీర్ రాజోరీ సెక్టార్‌లోని నియంత్రణరేఖపై సుందర్‌బని వద్ద శనివారం ఎలాంటి కవ్వింపు లేకుండా పాకిస్థానీ సైనిక రేంజర్లు కాల్పులు జరిపారని, ప్రతిగా భారత సైన్యం జరిపిన కాల్పుల్లో ముగ్గురు రేంజర్లు హతమయ్యారని బీఎస్ఎఫ్ ప్రతినిధి తెలిపారు. కాల్పుల విరమణ షరతును ఉల్లంఘించి పాక్ సైన్యం మోర్టార్లతో దాడికి దిగింది. బదులుగా బారత సైన్యం కాల్పులు జరిపినప్పుడు ముగ్గురు పాక్ రేంజర్లు చనిపోయారు. శుక్రవారం ఆర్ఎస్‌పురా సెక్టార్‌లో పాకిస్థానీ స్నైపర్ దాడిలో కేకే అప్పారావు అనే బీఎస్ఎఫ్ జవానుకు తూటా తగిలింది.

వాజపేయిజీ నరకయాతన అనుభవిస్తున్నా..!

నాటి ప్రధాని వాజపేయికి డేరాబాబా బాధితురాలు రాసిన లేఖ పూర్తి పాఠం..

ప్రధానమంత్రి శ్రీఅటల్ బిహారీ వాజపేయి, న్యూఢిల్లీ గారికి...

నేను పంజాబ్‌కు చెందిన బాలికను. హర్యానాలోని సిర్సాలో ఉన్న 'డేరా సచ్చా సౌదా'లో గత ఐదేండ్లుగా సాధ్విగా సేవ చేస్తున్నాను. నాతోపాటు ఇంకా ఎంతో మంది బాలికలు ఇక్కడ రోజూ 18 గంటలపాటు సేవలందిస్తున్నారు. అయితే మమ్మల్ని ఇక్కడ లైంగికంగా దోచుకుంటున్నారు. డేరా మహరాజ్ గుర్మీత్‌సింగ్ తన డేరాలో బాలికలపై లైంగికదాడులు చేస్తున్నారు. నేనో గ్రాడ్యుయేట్‌ను. మా కుటుంబానికి మహరాజ్‌పై మూఢవిశ్వాసం ఉంది. వారి వల్లే నేను సాధ్విగా మారాల్సివచ్చింది. నేను సాధ్విగా మారిన రెండేండ్లకు ఒక నాటి రాత్రి 10 గంటలకు మహరాజ్ గుర్మీత్‌సింగ్ ప్రత్యేక శిష్యురాలైన ఒక మహిళ నా వద్దకు వచ్చి మహరాజ్ నిన్ను తన గదికి రమ్మంటున్నాడని చెప్పింది. మహరాజ్ స్వయంగా పిలిచారని, మొదటిసారిగా ఆయన వద్దకు వెళ్తున్నానని నేను సంతోషంతో ఉప్పొంగి పోయాను. మెట్లెక్కి నేను మహరాజ్ గదిలోకి వెళ్లిన సమయంలో ఆయన చేతిలో రిమోట్ పట్టుకొని టీవీలో అశ్లీలచిత్రం చూస్తున్నారు. మంచంపై మెత్త పక్కన ఒక రివాల్వర్ ఉంది. అది చూసి నేను భయపడ్డాను. మహరాజ్ ఇలాంటి వాడని నేను ఎన్నడూ అనుకోలేదు. ఆయన టీవీ ఆఫ్ చేసి నన్ను తన పక్కన కూర్చోబెట్టుకున్నాడు. నాకు తాగడానికి నీళ్లిచ్చాడు. 'నిన్ను నాకు బాగా సన్నిహితురాలుగా పరిగణించాను. కనుకనే పిలిచాను' అని అన్నాడు. ఇది నాకు మొదటి అనుభవం. ఆయన నన్ను తన కౌగిలిలోకి తీసుకొని 'నిన్ను నా హృదయాంతరాళం నుంచి గాఢంగా ప్రేమిస్తున్నాను' అన్నాడు. తనతో శారీరక సౌఖ్యం పంచుకోవాలని ఉందన్నాడు. 'నా శిష్యురాలు కాగానే నీవు నీ సంపద, శరీరం, మనస్సు అన్నీ నాకు అర్పించావు, నీ అర్పణను నేను స్వీకరించాను' అన్నాడు. అయితే నేను ఒప్పుకోకపోవడంతో 'నేను దేవుడిని అనడంలో సందేహం లేదు' అన్నాడు. దేవుడైతే ఇలాంటి పనులు చేస్తాడా ? అని ప్రశ్నించాను. దాంతో ఆయన నాపై బిగ్గరగా అరిచి.. ఇలా చెప్పాడు...




(1) శ్రీకృష్ణుడు కూడా భగవానుడే. ఆయనకు 360 మంది గోపికలుండేవారు. వారితో ఆయన ప్రేమలీలలు ఆడేవారు. అయినా ప్రజలు ఆయనను దేవుడనే అనే వారు. కాబట్టి ఈ విషయంలో ఆశ్చర్యపడవలిసిందేమీ లేదు.

(2) నేనే నిన్ను ఈ రివాల్వర్‌తో చంపి ఇక్కడే పాతేస్తాను. నీ కుటుంబసభ్యులు నా భక్తులు. వారికి నాపై అంధవిశ్వాసం ఉంది. ఆ సంగతి నీకూ తెలుసు. వారు నాకు వ్యతిరేకంగా ఏమీ చేయరు.

(3) ఈ ప్రభుత్వాల వద్ద కూడా నాకు ఎంతో పలుకుబడి ఉంది. పంజాబ్, హర్యానా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు వచ్చి నాకు పూజలు చేస్తారు. నా నుంచి రాజకీయనేతలు సాయం తీసుకుంటారు. వారు నాపై ఎలాంటి చర్యలు తీసుకోలేరు. (నామాట వినకుంటే) నేను మీ కుటుంబసభ్యులను ప్రభుత్వ ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేయిస్తాం. నా 'సేవాదారు'లతో వారిని చంపేయిస్తాను. వారి హత్యకు ఎలాంటి సాక్ష్యాలు దొరుకనీయం. గతంలో డేరా మేనేజర్ ఫకీర్ చంద్‌ను మేం గూండాలతో చంపించిన సంగతి నీకు తెలుసు. ఆ హత్యను ఈనాటికీ ఎవరూ గుర్తించలేకపోయారు. డేరాకు రోజుకు కోటి రూపాయల ఆదాయం వస్తుంది. దాంతో మేం నాయకులను, పోలీసులను, జడ్జీలను కూడా కొనగలం..(అని బెదిరించాడు.)

...తరువాత మహరాజ్ నన్ను రేప్ చేశాడు. అప్పటినుంచీ గత మూడేండ్లుగా నా పై ఈ లైంగిక దాడులు కొనసాగిస్తూనే ఉన్నాడు.. 25-30 రోజులకు ఒకసారి నేను ఆయన గదికి వెళ్లాల్సి వచ్చేది. తన గదికి పిలిచిన బాలికలను ఆయన ఎంతో కాలంగా ఇలా రేప్ చేస్తున్నాడన్న సంగతి నాకు అర్థమైంది. వాళ్లలో చాలా మంది వయసు 35-40 ఏండ్ల మధ్య ఉంటుంది. పెండ్లీడు దాటి పోయింది కాబట్టి డేరాలో ఉండటం తప్ప వారికి వేరే గత్యంతరం లేదు. వాళ్లంతా బీఏ, ఎంఏ, బీఈడీ వంటి చదువులు చదివినవారే. అయినా డేరాలో ఇట్లా నరకయాతన అనుభవిస్తున్నారు. వారి కుటుంబాలు మహరాజ్‌ను గుడ్డిగా నమ్మడమే ఇందుకు కారణం. మేము తెల్లటి దుస్తులు ధరించాలి. తలకు పాగా చుట్టుకోవాలి. మగవారిని మేము కన్నెత్తి చూడకూడదు. అది మహరాజ్ ఆజ్ఞ. 5 నుంచి 10 అడుగుల దూరంలో ఉండే వారితో మాట్లాడాలి. జనం దృష్టిలో మేం 'దేవీలం'(దేవతలు). కానీ వేశ్యల్లా బతుకుతున్నాం. డేరాలో పరిస్థితి ఏమీ బాగా లేదని ఒకసారి నేను మా కుటుంబానికి చెప్పడానికి ప్రయత్నించా.. అయితే వారు నన్నే కసురుకున్నారు..'డేరా కంటె మరో మెరుగైన ప్రదేశం లేదు, నీవు భగవంతుని సన్నిధిలో ఉన్నావు' అని అన్నారు.



డేరా బాబా కొనుగోలు చేసిన భూమి చుట్టూ ఉన్న ప్రహరీ, డేరా పేరిట ఉన్న బోర్డు

నల్లగొండ జిల్లాలో 'డేరా' భూములు

చిట్యాల : లైంగిక దాడి కేసులో కోర్టు దోషిగా నిర్ధారించిన హర్యానా వివాదాస్పద అధ్యాత్మిక గురువు గుర్మీత్‌కు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెల్మినేడు గ్రామ పరిధిలో భూములున్నాయి. డేరా సచ్చా సౌదా సంస్థ పేరిట ఇక్కడ ఆధ్యాత్మిక కేంద్రాన్ని నెలకొల్పుతామని 2008, 2009ల్లో వెల్మినేడు రెవెన్యూ పరిధిలో దాదాపు 56 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఆధ్యాత్మిక కేంద్రం, పాఠశాలలను నెలుకొల్పుతామని చెప్పి కొందరు గ్రామస్తులను హర్యానాకు తీసుకెళ్లారు. అక్కడ వారు నిర్వహిస్తున్న ఆశ్రమాలను చూపారు. ఇందులో 7.24 ఎకరాల అసైన్డ్ భూమి ఉన్నది. 98 సర్వే నంబర్‌లో 3.30 ఎకరాలు, 102 సర్వే నంబర్‌లో 1.34 ఎకరాలు, 132 సర్వే నెంబర్‌లో రెండెకరాల అసైన్డ్ భూమి ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఈ విషయంలో గతంలో గ్రామస్తులు, ఇటీవల వార్డు సభ్యులు బొంతల రామకృష్ణారెడ్డి తదితరులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ భూమిని తమకే కేటాయించాలన్న ఆశ్రమ నిర్వాహకుల పిటిషన్‌ను విచారించిన హైకోర్టు స్థానిక రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల కొంతకాలంగా నిర్వాహకులు ఈ భూమి చుట్టూ ప్రహరీని నిర్మిస్తున్నారు. కాగా, డేరా సచ్చా సౌదా ఆశ్రమ నిర్వాహకులు కొనుగోలు చేసిన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకుంటామని తహసీల్దార్ విశాలాక్షి తెలిపారు. శనివారం తన సిబ్బందితో ఆ ప్రాంతాన్ని పరిశీలించాక ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆ భూమిలో 7.24 ఎకరాల అసైన్డ్ భూమి ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని, ఆ భూమిని స్వాధీనం చేసుకొని ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు.

డేరాబాబా ఘోరం!

రేప్ కేసులో సచ్చాసౌదా అధినేతను దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు



పంచ్‌కులలో డేరా సచ్చా సౌదా కార్యకర్తల విధ్వంస కాండలో దగ్ధమవుతున్న వాహనాలు.. (ఇన్‌సెట్‌లో) సిర్సాలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న సైన్యం

పంచ్‌కులా, ఆగస్టు 26: రేప్ కేసులో డేరా సచ్చా సౌదా అధిపతి బాబా గుర్మీత్ రాంరహీం సింగ్‌ను సీబీఐ కోర్టు దోషిగా తేల్చడంతో ఆయన అనుయాయులు రెచ్చిపోయారు. హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో భారీ విధ్వంసానికి పాల్పడ్డారు. ఈ అల్లర్లు పొరుగు రాష్ట్రాలకు కూడా విస్తరించాయి. ఈ సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో శుక్రవారమే 30 మంది చనిపోగా, గాయపడినవారిలో మరో ఆరుగురు చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. ఈ ఘటనల్లో మరో 250 మందికిపైగా గాయపడ్డారు. డేరా అనుచరుల అరాచకత్వంతో ప్రజాజీవనం స్తంభించిపోయింది. కోట్ల విలువైన ఆస్తులు బుగ్గిపాలయ్యాయి. రైళ్లు, బస్సులు ఎక్కడివక్కడ ఆగిపోయాయి. తనతోపాటు మరో మహిళా సేవకురాలిపై బాబా గుర్మీత్ లైంగికదాడి జరిపారంటూ 2002లో డేరా ఆశ్రమంలో పనిచేసే గుర్తుతెలియని యువతి రాసిన లేఖ ఆధారంగా సీబీఐ దర్యాప్తు జరిపింది. ఈ కేసులో రాంరహీం నేరానికి పాల్పడ్డారని సీబీఐ జడ్జి జగదీప్‌సింగ్ శుక్రవారం తీర్పు చెప్పారు. శిక్షను సోమవారం ఖరారు చేస్తానని ప్రకటించారు. వాస్తవానికి డేరా చీఫ్‌పై శుక్రవారం తీర్పు వెలువడనున్న నేపథ్యంలో రెండు మూడ్రోజుల ముందు నుంచే పంచ్‌కులాలో ఉద్రిక్త వాతావరణం నెలకొని ఉంది. అయితే, ప్రభుత్వం తగిన నిషేధాజ్ఞలు విధించకపోవడం, బాబా అనుచరులు విధ్వంసానికి పాల్పడే అవకాశాలు ఉన్నా, అడ్డుకోకపోవడంతో భారీ మూల్యమే చెల్లించాల్సి వచ్చింది. చివరకు కోర్టు తీర్పు వ్యతిరేకంగా రావడంతో బాబా అనుచరులు రెచ్చిపోయారు. ఫలితంగా.. ఆధునిక నగరమైన చండీగఢ్ శివార్లలో ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే పంచ్‌కులా పట్టణం రణరంగంగా మారింది. ప్రేమీలుగా చెప్పుకొనే ఆయన అనుచరులు పెద్ద సంఖ్యలో వాహనాలకు, భవనాలకు, రైల్వే స్టేషన్లకు నిప్పు పెట్టారు. సుమారు 28 వాహనాలను తగులబెట్టారు. డేరా సచ్చాసౌదా ప్రధాన కార్యాలయమున్న సిర్సాలోనూ, పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లోనూ హింస చెలరేగింది. మీడియా ప్రతినిధులను, వారికి చెందిన వాహనాలను, సాధనాలను ప్రత్యేకించి లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారు. వారిని అదుపుచేసేందుకు భద్రతా బలగాలు లాఠీచార్జీ చేసి, బాష్పవాయు గోళాలు ప్రయోగించాయి. అయినా పరిస్థితి అదుపులోకి రాకపోతే అక్కడక్కడా కాల్పులు జరిపాయి. ఒక దశలో సైన్యాన్ని కూడా దించాల్సి వచ్చింది. డేరా అనుయాయులపై రెండు రాజద్రోహం కేసులు నమోదయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నప్పటికీ అదుపులోనే ఉందని హర్యానా ప్రభుత్వం ప్రకటించింది. భద్రతాకారణాల రీత్యా గుర్మీత్‌ను పోలీసులు హెలికాప్టర్‌లో రోహతక్ జైలుకు తరలించారు. అయితే, ఆయనకు జైల్లో వీవీఐపీ సదుపాయాలు కల్పించారని, ఏసీ గదిని కేటాయించడంతోపాటు ఒక సహాయకుడిని నియమించారని వార్తలు వచ్చాయి. వాటిని అధికారులు ఖండించారు.

ప్రధాని తీవ్ర ఆందోళన

డేరా అనుచరుల హింసాకాండను ప్రధాని మోదీ ఖండించారు. హింసాకాండపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అందరూ శాంతి పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. అటు పంజాబ్‌లోని మాళ్వా ప్రాంతంలోని పది జిల్లాల్లో 32 చోట్ల హింసాకాండ తలెత్తినట్టు వార్తలు వచ్చాయి. ముందు జాగ్రత్త చర్యగా ఈ జిల్లాల్లో కర్ఫ్యూ విధించినట్టు పంజాబ్ సీఎం అమరిందర్‌సింగ్ చెప్పారు. పంజాబ్‌లోని మాలోత్, బలువానా రైల్వే స్టేషన్లను బాబా అనుచరులు పాక్షికంగా తగులబెట్టారు. పంచ్‌కులాలో 552 మందిని అరెస్టు చేసినట్టు హర్యానా అడ్వకేట్ జనరల్ పంజాబ్-హర్యానా హైకోర్టుకు తెలిపారు. 24 వాహనాలను, 79 రౌండ్ల తూటాలతో సహా ఐదు పిస్టల్స్‌ను, 52 రౌండ్లతో సహా రెండు రైఫిళ్లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

నష్టాన్ని డేరా నుంచి రాబట్టండి

రాంరహీం సింగ్ అనుచరుల హింసాకాండపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారించిన పంజాబ్-హర్యానా హైకోర్టు ధర్మాసనం పరిస్థితిని అదుపు చేసేందుకు బలప్రయోగాన్ని, అవవసరమైతే ఆయుధాలను వినియోగించాలని ప్రభుత్వాలను ఆదేశించింది. విధ్వంసకాండ వల్ల జరిగిన నష్టానికి డేరా ఆస్తులను వేలం వేసి పరిహారం రాబట్టాలని స్పష్టం చేసింది. కోర్టు తీర్పు వెలువడేందుకు మూడు రోజుల ముందునుంచే సీబీఐ కోర్టు విచారణ నిర్వహిస్తున్న పంచ్‌కులాలో బాబా అనుచరులు పెద్ద ఎత్తున గుమిగూడారు. భద్రతా బలగాలు కూడా భారీగానే మోహరించాయి. కానీ.. ఎలాంటి నిషేధాజ్ఞలు లేవు. దీంతో తీర్పు వెలువడ్డ మూడు గంటల్లోనే కోర్టు పరిసరాలు యుద్ధభూమిని తలపించాయి. పంచ్‌కులాతోపాటుగా ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, జమ్ముకశ్మీర్ తదితర రాష్ట్రాల్లో బాబా అనుచరులు వీరంగం వేసి కనీవినీ ఎరుగని స్థాయిలో విధ్వంసం సృష్టించారు. 144 సెక్షన్ కింద జారీచేసిన ఆదేశాల్లో స్పష్టత కొరవడటంవల్లనే ప్రస్తుత పరిస్థితి తలెత్తిందని అంటున్నారు. సదరు ఆదేశాలను జారీచేసిన డీసీపీ మనుషులు గుమిగూడడంపై కాకుండా కేవలం ఆయుధాలను కలిగి ఉండరాదు అని మాత్రమే సూచించడంవల్ల గందరగోళం ఏర్పడిందని భావిస్తున్నారు.

స్తంభించిన రైల్వే వ్యవస్థ

ఉత్తరరైల్వే విభాగం హర్యానాకు రాకపోకలు సాగించే 445 రైళ్లను రద్దు చేసింది. పంజాబ్-హర్యానా పరిస్థితి కారణంగా మొత్తం 485 రైళ్లపై ప్రభావం పడిందని ఉత్తరరైల్వే ప్రతినిధి నీరజ్‌శర్మ తెలిపారు. అల్లర్లు ఢిల్లీకి కూడా వ్యాపించాయి. ఆనంద్‌విహార్ రైల్వే స్టేషన్‌లో బాబా అనుచరులు రెండు బోగీలను తగులబెట్టారు. ఈ ఘటన దరిమిలా జాతీయ రాజధాని ప్రాంతంలోని పది జిల్లాల్లో నిషేధాజ్ఞలు విధించారు. యూపీలోని ఘాజియాబాద్ జిల్లాలో లోనీ పట్టణంలో బాబా అనుచరులు ఓ బస్సుకు నిప్పుపెట్టారు. డేరా అధిపతి జన్మస్థలమైన రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌లో అనుచరులు ఓ వాహనాన్ని తగులబెట్టారు. పంచ్‌కులాలో ఐదారు వందల మంది సైనికులను దించారు.

హర్యానాలో 'డేరా'ల జప్తు

- సిర్సా ప్రధాన కేంద్రాన్ని ఖాళీ చేస్తున్న జనం
- హింసపై కేంద్ర హోం మంత్రి సమీక్ష

న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ : డేరా సచ్చా సౌధా అధినేత గుర్మీత్‌సింగ్‌ను లైంగిక దాడి కేసులో సీబీఐ కోర్టు దోషిగా ప్రకటించిన నేపథ్యంలో చెలరేగిన హింస శనివారం సద్దుమణిగింది. పలుచోట్ల పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నా అదుపులోనే ఉన్నట్టు అధికారులు తెలిపారు. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, జమ్ముకశ్మీర్‌ల్లో నిషేధాజ్ఞలు అమలు చేయడంతో తాజాగా ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోలేదు. ఇంకా పలు జిల్లాల్లో కర్ఫ్యూ, మరికొన్ని చోట్ల 144 సెక్షన్ విధించారు. సోమవారం డేరాబాబాకు కోర్టు శిక్ష ఖరారు చేయనున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాయి. మరోవైపు డేరా సచ్చాసౌదాకు వ్యతిరేకంగా హర్యానా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఆ సంస్థకు చెందిన 30కిపైగా ధ్యాన కేంద్రాలను శనివారం జప్తు చేసింది. వివిధ జిల్లాల్లోని 30కి పైగా 'నామ్ చర్చా ఘర్ (ధ్యాన కేంద్రాలు)ను స్వాధీనం చేసుకున్నామని డీజీపీ ఆర్‌సీ మిశ్రా చెప్పారు. హర్యానాలోని సిర్సాలోగల డేరా ప్రధాన కార్యాలయం వద్ద కూడా ఉద్రిక్తత సడలింది. ప్రధాన కార్యాలయం పరిసరాలను ఖాళీ చేసి అందరూ బయటకు రావాలని సైన్యం మైకుల తో పదేపదే విజ్ఞప్తులు చేస్తున్నది. లోపల ఉండిపోయిన లక్షమంది వరకు అనుచరులు చిన్నచిన్న గుంపులుగా బయటకొస్తున్నారు. వారిలో చిన్నపిల్లలు, మహిళలు కూడా ఉన్నా రు. ప్రధాన కార్యాలయం లోపలకు వెళ్లే అన్ని దారులను పోలీసులతో కలిసి సైన్యం దిగ్బంధనంలో ఉంచింది.

కేంద్ర హోం మంత్రి సమీక్ష

హర్యానాలో చెలరేగిన హింసపై కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తన నివాసంలో శనివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, హోంశాఖ కార్యదర్శి రాజీవ్ మహర్షి, ఇంటెలిజెన్స్ చీఫ్ రాజీవ్ జైన్, పారా మిలిటరీ దళాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. హోంమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ తర్వాత రాజీవ్ మ హర్షి మీడియాతో మాట్లాడుతూ అల్లర్లకు నిర్దిష్టంగా ఫలానా వ్యక్తులు లేదా వ్య వస్థను బాధ్యులను చేయడంపై ఇప్పుడే ఒక నిర్ణయానికి రాలేమన్నారు. హర్యానాలోని పలు జిల్లా ల్లో ఇంకా కర్ఫ్యూ కొనసాగుతున్నదని, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో చాలా ప్రాంతాల్లో ముందుజాగ్రత్త చర్యగా 144వ సెక్షన్‌ను అమలుచేస్తున్నామని, వచ్చే నెల 8వ తేదీ వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని రాజీవ్ మహర్షి చెప్పారు. కశ్మీర్‌లో మిలిటెంట్ల చొరబాటు, పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం, దేశ అంతర్గత భద్రతపైనా చర్చించినట్లు తెలిపారు.

రామ్‌రహీమ్‌సింగ్‌కు జెడ్ క్యాటగిరీ భద్రత తొలిగింపు

గుర్మీత్‌కు కొనసాగుతున్న జెడ్ క్యాటగిరీ భద్రతను హర్యానా ప్రభుత్వం తొలిగించింది. అరెస్టు చేసి జైలుకు పంపగానే ఈ భద్రతను తొలిగించినట్లు హర్యానా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డీఎస్ దేశి తెలిపారు. జైల్లో కూడా ప్రత్యేక సౌకర్యాలేవీ కల్పించలేదని స్పష్టం చేశారు.

హర్యానా సీఎం రాజీనామాకు విపక్షాల డిమాండ్

పంచ్‌కుల సీబీఐ కోర్టు తీర్పు తర్వాత చెలరేగిన హింస నియంత్రణలోనూ విఫలమైన హర్యానా ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ డిమాండ్ చేశారు. రెండు రోజుల ముందే నిఘా వర్గాలు స్పష్టమైన లేఖ రాసినా దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైన హర్యానా సీఎంని బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ డిమాండ్ చేశారు. 144వ సెక్షన్ విధించినా వేల మంది డేరా అనుచరులు ఎలా అక్కడికి చేరుకున్నారని ప్రశ్నించారు. గుర్మీత్‌తో సన్నిహిత సంబంధాలు గల హర్యానా సీఎం ఖట్టర్ నేతృత్వం లోని ప్రభుత్వం ఆయన అనుచరులను నియంత్రిస్తుందని విశ్వసించలేమని సీపీఎం తెలిపింది. కాగా విపక్షాల రాజీనామా డిమాండ్‌ను హర్యానా సీఎం ఖట్టర్ తిరస్కరించారు.

డేరా కార్యకర్తల నుంచి ఏకే 47, పిస్టళ్లు స్వాధీనం

చండీగఢ్: డేరా బాబా కార్యకర్తల నుంచి ఒక ఏకే 47తోపాటు నాలుగు రైఫిళ్లు, ఐదు పిస్టళ్లు స్వాధీ నం చేసుకున్నట్టు హర్యానా డీజీపీ బీఎస్ సం ధూ తెలిపారు. కార్యకర్తలు, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందిపై రెండు తిరుగుబాటు కేసులు నమో దు చేసినట్టు శనివారం ప్రభుత్వం తెలిపింది. పంచకుల కోర్టులో హాజరుపరిచేందుకు బాబా ను కస్టడీలోకి తీసుకునేందుకు వెళ్లిన సీనియర్ పోలీసు అధికారిపై ఆయన అనుచరులు దాడి చేసినట్టు చీఫ్ సెక్రటరీ డీఎస్ ధేసీ చెప్పారు.

డిప్యూటీ ఏజీకి ఉద్వాసన

గుర్మీత్‌తో అంటకాగిన డిప్యూటీ అడ్వకేట్ జనరల్ (డీఏజీ) గుర్‌దాస్ సల్వారాను హర్యానా రాష్ట్ర ప్రభుత్వం తొలిగించింది. గుర్మీత్‌ను దోషిగా పంచ్‌కులలోని సీబీఐ ప్రత్యేక న్యా యస్థానం నిర్ధారించాక ఆయన వెంబడి డీఏజీ గుర్‌దాస్ తిరిగినట్లు వీడియో క్లిప్పింగ్స్‌లో బయటపడటంతో ప్రభుత్వం ఆయన్ను తొలిగించింది.

ఎంపీ సాక్షి మహరాజ్ మద్దతు

గుర్మీత్ రాం రహీంకు బీజేపీ ఎంపీ సాక్షి మహరాజ్ మద్దతుగా నిలిచారు. గుర్మీత్ చాలా సాధారణ వ్యక్తి అని అన్నారు. తనపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఒక వ్యక్తి చేసిన ఆరోపణ ఆధారంగా కోట్ల మంది మద్దతుదారులు గల గుర్మీత్ తప్పు చేశాడని భావించడం ఆశ్చర్యంగా ఉన్నదని చెప్పారు.

మీరు బీజేపీకే కాదు.. దేశానికి కూడా ప్రధాని

- హర్యానా.. భారత్‌లో భాగం కాదా?
- ప్రధాని మోదీపై పంజాబ్, హర్యానా సంయుక్త హైకోర్టు ఆగ్రహం



సామాన్యులపై దాడికి తెగబడిన గుర్మీత్ రాం రహీం మద్దతుదారులు

చండీగఢ్, ఆగస్టు 26: డేరా సచ్చా సౌధా అధిపతి గుర్మీత్ అనుచరుల హింసాకాండ, విధ్వంసాన్ని నిలువరించడంలో విఫలమైన కేంద్రం, హర్యానా ప్రభుత్వాలను పంజాబ్, హర్యానా ఉమ్మడి హైకోర్టు తీవ్రంగా మందలించింది. ప్రధాని నరేంద్రమోదీని కూడా వదిలి పెట్టలేదు. 'మీరు బీజేపీకి మాత్రమే కాదు.. దేశానికి ప్రధాని' అని శనివారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. కేంద్రం తరపున విచారణకు హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ సత్యపాల్ జైన్.. శాంతి భద్రతల అంశం రాష్ట్రానికి సంబంధించినదడంతో పై విధంగా వ్యాఖ్యానించింది. పంచ్‌కుల వాసి ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) విచారణకు స్వీకరించిన న్యాయస్థానం కేంద్రం వైఖరిని తప్పుబట్టింది. 'హర్యానా భారత్‌లో భాగం కాదా? పంజాబ్, హర్యానాలపై ఎందుకు సవతి ప్రేమ చూపుతున్నారు ?' అని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి ఎస్ సింగ్ సరోన్, జస్టిస్ అవినీష్ ఝిగ్నాన్, జస్టిస్ సూర్యకాంత్‌లతో కూడిన ఫుల్ బెంచ్ కేంద్రాన్ని నిలదీసింది.

రాజకీయంగా ఖట్టర్ లొంగిపోయారని మండిపాటు

అంతకుముందు హర్యానా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్ తీరుపై హైకోర్టు నిప్పులు చెరిగింది. ఓటు బ్యాంకు కోసం రాజకీయ దురుద్దేశంతో పంచ్‌కుల వంటి నగరం దగ్ధం కావడానికి కారణమయ్యారన్నది. 'మీ తప్పిదాన్ని కప్పిపుచ్చుకునేందుకు పంచ్‌కుల డీసీపీపై సస్పెన్షన్ వేటు వేశారు. తప్పుడు నిర్ణయాలు తీసుకున్న నేతలపై తీసుకున్న చర్యలు ఏమిటి?' అని నిలదీసింది. సిర్సాలోని డేరా సచ్చా సౌధా ప్రధాన కేంద్రం నుంచి పంచ్‌కులలోని సీబీఐ న్యాయస్థానం వరకు శుక్రవారం ఎన్ని కార్లను అనుమతించారో చెప్పాలన్నది. పంజాబ్, హర్యానా, చండీగఢ్‌లలో జరిగిన నష్టాన్ని డేరా సచ్చా సౌదా నుంచే వసూలు చేయాలని హర్యానా ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైతే బల ప్రయోగం చేయాలని పేర్కొన్నది. అధికారుల విధుల నిర్వహణలో మంత్రులు సహా ఏ రాజకీయ నాయకుడు జోక్యం చేసుకోవద్దని హెచ్చరించింది. రెచ్చగొట్టే ప్రకటనలు చేయొద్దని రాజకీయ, సాంఘిక, ఆధ్యాత్మిక నాయకులకు స్పష్టం చేసిన న్యాయస్థానం.. అటువంటి ప్రకటనలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైన అదనపు సైనిక బలగాలను కూడా పంపాలని కేంద్రానికి సూచించింది.

సీబీఐ కోర్టు న్యాయమూర్తికి కేంద్ర భద్రత

న్యూఢిల్లీ: డేరా సచ్చాసౌదా అధినేత గుర్మీత్ రాం రహీం సింగ్‌ను అత్యాచారం కేసులో దోషిగా ప్రకటించిన సీబీఐ కోర్టు న్యాయమూర్తి జగ్దీప్ సింగ్‌కు భద్రతా కారణాల దృష్ట్యా హైలెవల్ సెక్యూరిటీని కల్పించాలని కేంద్ర హోంశాఖ.. హర్యానా ప్రభుత్వానికి సూచించింది. నిఘా వర్గాల సమాచారాన్ని విశ్లేషించిన తర్వాత ఆయనకు సీఆర్పీఎఫ్ వంటి కేంద్ర బలగాలద్వారా రక్షణ కల్పించాలని హోంశాఖ నిర్ణయించింది.

డేరాబాబాకు బీజేపీ భూరీ విరాళం

- రూ.1.12 కోట్లు సమర్పించిన ముగ్గురు బీజేపీ మంత్రులు

న్యూఢిల్లీ: గుర్మీత్ రాం రహీమ్‌సింగ్ అలియాస్ డేరా బాబాకు ప్రస్తుత బీజేపీ ప్రభుత్వంతోపాటు గత పాలకులు సైతం మద్దతుదారులుగా ఉన్నారు. డేరా బాబా ఆశ్రమాన్ని పలుమార్లు సందర్శించి భూరి విరాళాలు ప్రకటించారు. ఎన్నికలకు ముందు డేరాబాబాను ప్రసన్నం చేసుకోవడానికి బీజేపీ, కాంగ్రెస్ నేతలు సైతం అర్రులు చాచారు. ముగ్గురు హర్యానామంత్రులు రాం బిలాస్ శర్మ, అనిల్‌విజ్, గ్రోవర్ డేరాబాబాకు ఇటీవల రూ.1.12 కోట్ల కానుక సమర్పించారు. వివాదాస్పద డేరాబాబాకు హర్యానాలోని బీజేపీ ప్రభుత్వంసహా, పలు పార్టీలు సైతం కొన్నేండ్లుగా మద్దతుగా ఉంటున్నాయి. తరచు ఆయా పార్టీల కీలక నేతలు డీఎస్ఎస్‌ను సందర్శించేవారు. ఆ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రామ్ బిలాస్ శర్మ ఇటీవల రూ.51 లక్షల చెక్కును డేరాబాబుకు కానుకగా ఇచ్చారు. సిర్సాలో ఉన్న డీఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని ఇటీవల సందర్శించిన రాష్ట్ర ఆరోగ్య, క్రీడాశాఖ మంత్రి అనిల్ విజ్ రూ.50 వేల విరాళం ప్రకటించారు. మరోమంత్రి మనిశ్ గ్రోవర్ సైతం రూ.11 లక్షల కానుకగా సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు.. డేరాబాబా భగవాన్ స్వరూపుడని కొనియాడారు. ప్రస్తుత పంజాబ్ సీఎం అమరీందర్‌సింగ్‌సహా పలువురు కాంగ్రెస్ నేతలు, హర్యానా మాజీ సీఎం భూపీందర్‌సింగ్ హుడా వంటి నేతలు కూడా ఎన్నికలకు ముందు డేరాబాబాను కౌగిలించుకున్న వారి జాబితాలో ఉన్నారు.

త్వరలో యాదాద్రి పవర్‌ప్లాంట్ పనులు

■ సమీక్షలో జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు వెల్లడి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పర్యావరణ, ఇతర అనుమతులు వచ్చిన నేపథ్యంలో యాదాద్రి అల్ట్రా మెగాపవర్ ప్లాంట్ నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని జెన్‌కో సీఎండీ డీ ప్రభాకర్‌రావు అన్నారు. రూ.17 వేల కోట్ల వ్యయంతో తలపెట్టిన ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీహెచ్ఈఎల్‌కు ప్రభుత్వం అప్పగించిందన్నారు. నిర్మాణ పనులకు సంబంధించిన అంశాలపై శనివారం జెన్‌కో సీఎండీ డీ ప్రభాకర్‌రావు అధ్యక్షతన విద్యుత్‌సౌధలో సమీక్ష జరిగింది. ప్రాజెక్ట్ డిజైన్ ఖరారుతోపాటు బీహెచ్ఈఎల్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి నిర్మాణానికి సంబంధించిన పరిపాలన, సాంకేతిక, వ్యయం అంశాలపై తుదినిర్ణయం తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రాజెక్ట్ పనులను ఒకేసారి పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని సీఎండీ ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. గతనెల 25న ఢిల్లీలో బీహెచ్ఈఎల్ అధికారులతో సీఎం కేసీఆర్ చర్చించి, రూపొందించిన మార్గదర్శకాలను సైతం వివరించారు.

శరవేగంగా కొత్తగూడెం, మణుగూరు ప్లాంట్ల పనులు

భెల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం, మణుగూరులో సైతం పవర్ ప్లాంట్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. కొత్తగూడెం ప్లాంట్ నుంచి ఈ డిసెంబర్ నాటికి కొన్ని యూనిట్లలో, మణుగూరులో మొత్తం నాలుగింటిలో రెండుయూనిట్లలో వచ్చే ఏడాది మార్చినాటికి విద్యుత్పత్తి ప్రారంభమవుతుందని చెప్పారు. కృష్ణానది పరీవాహక ప్రాంతంలో భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శ్రీశైలం, నాగార్జుసాగర్ డ్యాంలకు నీటి ప్రవాహం పెరిగితే జల విద్యుత్‌ను ఉత్పత్తి చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. సమావేశంలో బీహెచ్ఈఎల్ ఈడీ గోపాలకృష్ణ, జీఎం మనోజ్‌షా, జెన్‌కో డైరెక్టర్ రాధాకృష్ణ, ఈడీలు లక్ష్మయ్య, అజయ్, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం విద్యుత్‌సౌధలో సమీక్ష నిర్వహిస్తున్న జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు

బీటెక్ విద్యార్థులూ బీఎడ్‌కు అర్హులే

■ రేపు ఎడ్‌సెట్-2017 కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: బీటెక్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ పూర్తిచేసిన విద్యార్థులకు బీఎడ్ కళాశాలల్లో ప్రవేశాలు పొందడానికి అవకాశం కల్పిస్తూ.. జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్సీటీఈ) ప్రకారం తాజా నిబంధనల ప్రకారం విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య జీవో విడుదలచేశారు. బీటెక్ మ్యాథ్స్‌తో బీటెక్ పూర్తిచేస్తే గణితం మెథడాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో పూర్తిచేస్తే ఫిజికల్ సైన్స్ మెథడాలజీ కోర్సులకు అర్హులు. బీటెక్‌లో ఆయా విభాగాల్లో 55 శాతం మార్కులను అర్హతగా పేర్కొన్నారు. డిగ్రీలో బీఏ/బీకామ్/బీఎస్సీ/బీఎస్సీ హోం సైన్స్/ బీసీఏ/ బీబీఏం కోర్సుల్లో పీజీ పూర్తిచేసిన విద్యార్థులను అర్హులుగా పరిగణించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 40 శాతం మార్కులు సాధించాలి. కాలేజీల్లో సీట్ల భర్తీకి వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ సోమవారం విడుదల చేస్తామని ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 10లోగా తొలివిడుత కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు.

నేటి నుంచి ఉద్యాన మహోత్సవం -2017

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో తొలిసారిగా ఉద్యాన మహోత్సవం జరుగనున్నది. హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులోని పీపుల్స్‌ప్లాజా వద్ద ఐదు రోజులపాటు జరిగే ఉద్యాన మహోత్సవం-2017లో ఉద్యానశాఖ 110 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నది. పండ్లు, కూరగాయలు, పూల సాగులో ఆధునిక సాగు పద్ధతులు, సాంకేతిక అంశాలపై ప్రదర్శనలుంటాయి. శనివారం ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ కార్యదర్శి సీ పార్థసారథి తమ శిక్షణాసంస్థ కార్యాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. శాఖ కమిషనర్ ఎల్ వెంకట్రామ్‌రెడ్డి, జీఎం సుభాషిణి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. వ్యవసాయ, ఉద్యానశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు ఉత్సవాన్ని ప్రారంభిస్తారని పార్థసారథి తెలిపారు. ఒక్కొక్క జిల్లా నుంచి 100 మంది చొప్పున, రోజుకు 6 జిల్లాల నుంచి రైతులు ఈ ఐదు రోజుల్లో మొత్తం సుమారు 3వేల మంది ఈ ప్రదర్శనను తిలకించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ ప్రదర్శనలో కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంతోపాటు జాతీయ ఉద్యాన బోర్డు(ఎన్‌హెచ్‌బీ), అపెడా, క్రైడా, నాబార్డ్, టీఎస్ ఆయిల్‌ఫెడ్, ఐఐహెచ్ఆర్, స్పైస్, ఖాదీ గ్రామోదయ్, కేంద్రీయ పట్టు అభివృద్ధి సంస్థ, తెలంగాణ వ్యవసాయ శాఖ, జిల్లా శాఖలతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి వివిధ సంస్థలు పాల్గొంటాయన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ఉద్యానశాఖ పాత్ర నినాదంతో హరిత తెలంగాణ, రైతుల ఆదాయం రెట్టింపు లక్ష్యంతో ఈ ఉద్యాన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఉద్యానశాఖ కమిషనర్ ఎల్ వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. ఈ ఉత్సవం రోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు పాలిహౌజ్‌ల సాగుకు 95 శాతం, సూక్ష్మసేద్యానికి 100 శాతం సబ్సిడీ స్ప్రింక్లర్లు అందిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

వాణిజ్యపంటల కొనుగోలుపై జీఎస్టీ వద్దు

■ మంత్రి ఈటలను కోరిన వ్యాపారులు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వాణిజ్యపంటల కొనుగోలు విషయంలో జీఎస్టీలో రివర్స్ టాక్స్ పద్ధతిని ఉపసంహరించాలని ట్రేడర్లు ప్రభుత్వాన్ని కోరారు. కొనుగోళ్లపై కాకుండా అమ్మకాలపై పన్నులు విధించాలని తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి బచ్చు భాస్కర్ విజ్ఞప్తిచేశారు. పసుపు, మిర్చి, పత్తి వ్యాపారులతో ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్, రెవెన్యూ శాఖ (వాణిజ్య పన్నులు,ఆబ్కారీ) ముఖ్యకార్యదర్శి సోమేశ్‌కుమార్ శనివారం సచివాలయంలో సమావేశమయ్యారు. వచ్చేనెలలో హైదరాబాద్‌లో జరిగే కౌన్సిల్ సమావేశంలో ఈ విషయంపై చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

హైకోర్టు అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌గా కే లక్ష్మణ్



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఉమ్మడి హైకోర్టులో సహాయ సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ)గా కే లక్ష్మణ్ నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని రాష్ట్రపతి ఆమోదించడంతో కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మూడేండ్లపాటు, లేకుంటే తదుపరి ఆదేశాలు జారీచేసేవరకు లక్ష్మణ్ ఏఎస్‌జేగా కొనసాగుతారు. ఉమ్మడి హైకోర్టులో కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ (హైదరాబాద్ బెంచ్)లో కేంద్ర ప్రభుత్వం కక్షిదారుగా దాఖలయ్యే వ్యాజ్యాల్లో కేంద్ర ప్రభుత్వం తరపున అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపిస్తారు.

రుణ వితరణ లక్ష్యాన్ని చేరుకుంటాం

■ స్త్రీనిధి ఎండీ జీ విద్యాసాగర్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: స్త్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ 2017-18 సంవత్సరానికి నిర్దేశించుకున్న రూ.1800కోట్ల రుణప్రణాళిక లక్ష్యాన్ని చేరుకుంటామని స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ జీ విద్యాసాగర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ చివరినాటికి రూ.724 కోట్ల రుణవితరణ పూర్తిచేస్తామని, రూ.450కోట్ల రుణవితరణ ఇప్పటికే చేపట్టినట్టు వివరించారు. శనివారం సెర్ప్ కార్యాలయంలో నిర్వహించిన బ్యాంకు ఎగ్జిక్యూటివ్‌బోర్డు సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు వేయి గ్రామసమాఖ్యల్లో సోషల్ ఆడిట్ పూర్తిచేసినట్టు విద్యాసాగర్ రెడ్డి చెప్పారు. సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, సెర్ప్ సీఈవో పౌసుమి బసు, ప్రత్యేక ఆహ్వానితులు టీసీఎస్ రెడ్డి పాల్గొన్నారు.



శుక్రవారం హైదరాబాద్‌లోని టీహబ్‌లో నేపాల్ ప్రధానమంత్రి షేర్‌బహదూర్ దేవ్‌బాతో రాష్ట్ర ఐటీశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ తదితరులు



శుక్రవారం ఫలక్‌నుమా ప్యాలెస్‌లో నేపాల్ ప్రధానికి బతుకమ్మ జ్ఞాపికను అందజేస్తున్న ఎంపీ కల్వకుంట్ల కవిత. చిత్రంలో రాష్ట్ర గవర్నర్ నరసింహన్ కూడా ఉన్నారు.



శనివారం తిరుమలలో నేపాల్ ప్రధానికి శ్రీవారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తదితరులు

టీ హబ్‌పై నేపాల్ ప్రధాని ప్రశంసలు

నేపాల్‌లోనూ స్టార్టప్‌లను ప్రోత్సహించాలని నిర్ణయించామని వెల్లడి.. ఇలాంటి కేంద్రం ఏర్పాటుకు సహకరించండి: షేర్ బహదూర్ దేవ్‌బా

హైదరాబాద్/తిరుమల, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆవిష్కరణల కేంద్రం టీ హబ్ దేశ విదేశీ ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకుంటున్నది. తాజాగా నేపాల్ ప్రధానమంత్రి షేర్‌బహదూర్ దేవ్‌బా టీహబ్‌ను సందర్శించి ప్రశంసలు కురిపించారు. దేశ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌కు విచ్చేసిన నేపాల్ ప్రధాని.. తన అధికార బృందంతో కలిసి టీహబ్‌ను సందర్శించారు. దేవ్‌బాకు రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆవిష్కరణల కేంద్రం గురించి దేవ్‌బా అడిగి తెలుసుకున్నారు. ఇంక్యుబేటర్ కేంద్రం ఆవిష్కర్తలకు పెద్దఎత్తున ప్రోత్సాహన్ని ఇచ్చే రీతిలో ఉందని కొనియాడారు. నేపాల్‌లోనూ స్టార్టప్‌లను ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని, అక్కడ కూడా టీహబ్‌ను ఏర్పాటుచేయాలని ప్రధాని ఆకాంక్షించారు. త్వరలోనే నేపాల్ అధికారులు, పారిశ్రామికవేత్తలు హైదరాబాద్‌లో పర్యటించి తెలంగాణ ప్రభుత్వంతో చర్చిస్తారని, స్పష్టమైన రోడ్ మ్యాప్ ప్రకటించనున్నారని జయేశ్‌రంజన్ తెలిపారు. టీ హబ్‌ను వీలైనంత త్వరలో నేపాల్‌లో ఏర్పాటుచేసేందుకు సుముఖంగా ఉన్నట్టు ఆ దేశ ప్రధాని చెప్పారని వివరించారు. అనంతరం నేపాల్ ప్రధాని ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను కూడా సందర్శించి, అక్కడ మొక్క నాటారు. కేంద్రం పనితీరు తదితరాల గురించి అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై నేపాల్ ప్రధాని ఆసక్తి

రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా ఆసక్తి కనబరిచారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న వివిధ పథకాలను నేపాల్ ప్రధానికి గవర్నర్ నరసింహన్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో శుక్రవారం వివరించారు. నేపాల్ ప్రధాని సతీమణి అర్జు రణదేవ్‌బా సహా 40 మందికి శుక్రవారం రాత్రి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో తెలంగాణ ప్రభుత్వం విందు ఇచ్చింది. ఈ విందులో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉప ముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, మహమూద్ అలీ, ఎంపీలు కేశవరావు, జితేందర్‌రెడ్డి, కే కవిత, విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, డీజీపీ అనురాగ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేపాల్ ప్రధాని షేర్ బహదూర్‌తో గవర్నర్ నరసింహన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం సులభతర వాణిజ్య విధానంలో ఏ విధంగా ముందంజలో ఉంది. ఆన్‌లైన్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవడానికి తీసుకుంటున్న చర్యలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలు, ఇతర శాఖల్లో అమలవుతున్న కంప్యూటర్ ఎయిడెడ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ డాక్యుమెంట్స్ (కార్డ్) విధానాల గురించి వివరించారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, తెలంగాణకు హరితహారం వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల విశిష్టతను నేపాల్ ప్రధానికి గవర్నర్ వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ నరసింహన్ సతీమణి విమలా నరసింహన్ నేపాల్ ప్రధాని దంపతులకు జ్ఞాపికను బహూకరించారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నేపాల్ ప్రధాని

తిరుమల శ్రీవారిని నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా శనివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ఏపీ సమాచారశాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఘనస్వాగతం పలికారు. రోడ్డు మార్గం ద్వారా తిరుమల చేరుకున్న ఆయనకు పద్మావతి అతిథిగృహం వద్ద టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. షేర్ బహదూర్ దేవ్‌బా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని, నేపాల్, భారత్ సంస్కృతులు దాదాపు ఒకేలా ఉంటాయన్నారు. డోక్లాం విషయంపై చైనా, భారత్ సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

ముప్పై ఒక్క జిల్లాలు.. ముచ్చటైన రహదారులు

తెలంగాణ అనుసంధానానికి ట్రాక్


రాజధాని నుంచి జిల్లా కేంద్రాలు, మండలాలు, ముఖ్య పట్టణాలకు రహదారులు

రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా రాష్ట్రంలో నూతన రహదారి వ్యవస్థ ఏర్పాటుకానున్నది. 31 జిల్లాల్లోని అన్ని ముఖ్య పట్టణాలను కలుపుతూ రోడ్లను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర సర్కారు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయించిన ప్రభుత్వం 'తెలంగాణ రహదారుల అభివృద్ధి కార్యక్రమం' (ట్రాక్) పేరుతో ప్రతిపాదనల్ని సిద్ధంచేసింది. ఇది పూర్తయితే 31 జిల్లాల్లో 425 మండలాలకు రహదారి సౌకర్యంతోపాటు, 164 పారిశ్రామిక మండళ్లు, 87 పర్యాటక కేంద్రాలు, 91 వ్యవసాయ మార్కెట్లు రోడ్లతో అనుసంధానమవుతాయి. శనివారం ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ ఇంజినీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో తెలంగాణ రహదారుల అభివృద్ధి కార్యక్రమాన్ని రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షించారు. ముఖ్యకార్యదర్శి సునీల్‌శర్మ, ఈఎన్సీ రవీందర్‌రావు, లీ కన్సల్టెంట్స్ ప్రతినిధులు, ఇతర రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు. రహదార్ల అభివృద్ధికి లీ అసోసియేట్స్ రూపొందించిన 'ట్రాక్'పై చర్చ జరిగింది. ఈ పథకం పూర్తయితే తెలంగాణకు కలిగే లాభాలు, పూర్తి చేసేందుకు కావాల్సిన నిధులు, ఇందుకయ్యే సమయం తదితరాలపై క్షుణ్ణంగా చర్చించారు. బంగారు తెలంగాణ అభివృద్ధిలో రహదారుల పాత్ర కీలకమని, రహదారి వ్యవస్థతో రాష్ట్రాన్ని కలిపేందుకు 'ట్రాక్'కు రూపకల్పన చేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని ముఖ్య పట్టణాలను కలిపేలా ప్రణాళిక రూపొందించామని, హైదరాబాద్ ఔటర్‌రింగురోడ్డు, రీజినల్ రింగురోడ్డులకు అదనంగా మరో రెండు రింగురోడ్లు, తెలంగాణ బంగారు వలయం, బంగారుమాల క్యారిడార్, ఉత్తర-దక్షిణ క్యారిడార్, తూర్పు-పడమర క్యారిడార్ వంటివాటితో పాటు రేడియల్ రోడ్లను నిర్మిస్తామని తెలిపారు. ఈ పథకంలో సుమారు 5,107 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలను రూపొందించామని, అందులో నికరంగా 3,963 కిలోమీటర్ల మేరకు అభివృద్ధిచేసే ఆలోచనలున్నాయని తుమ్మల చెప్పారు. రాజధానిని జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాలను మండల కేంద్రాలకు, మండల కేంద్రాలను ఆ ప్రాంత ముఖ్య పట్టణాలతో అనుసంధానించేందుకు ప్రభుత్వం గతంలో చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా అమలుచేస్తున్నామన్నారు. బంగారు తెలంగాణలో రహదారుల పాత్రను గుర్తించిన ప్రభుత్వం ఇతర రాష్ట్రాల, దేశాల రహదారుల అభివృద్ధి తీరుతెన్నులను పరిశీలించి లీ అసోసియేట్స్ సహకారంతో విజన్ డాక్యుమెంట్ తయారు చేయించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పట్టణాలకు అనుసంధానంతోపాటు ఐదు పొరుగు రాష్ట్రాలకు చక్కటి అనుంధానం ఉండేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ సమక్షంలో సంబంధిత అధికారులతో చర్చించి పథకానికి తుదిరూపు ఇస్తామని, డిసెంబర్ నాటికి కార్యక్రమం అమలయ్యేలా నిధులు సమకూర్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం అమలుకు ప్రత్యేకంగా రాష్ట్ర రహదారుల నిధి (ఎస్ఆర్ఎఫ్) ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.



హైదరాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో రహదారుల అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



కాళేశ్వరం ప్రాజెక్టుకు సంపూర్ణ మద్దతు

■ కుట్రల కాంగ్రెస్‌కు ఇకనైనా కనువిప్పు కావాలి
■ వచ్చే నెలలో మహారాష్ట్రలో ప్రజాభిప్రాయ సేకరణ
■ సాగునీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రజలు, రైతులు, అన్ని వర్గాల వారు ముక్తకంఠంతో మద్దతు ప్రకటించినందున ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు కనువిప్పు కలుగాలని మంత్రి హరీశ్‌రావు ఆకాక్షించారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యల నివారణ, ఆకుపచ్చ తెలంగాణ సాకారం కావాలంటే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి తీరాల్సిందేనంటూ ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణలో నినదించారన్నారు. దీంతో ప్రజలంతా ప్రభుత్వ పక్షాన ఉన్నట్టు తేటతెల్లమైందన్నారు. ఈ నెల 24 నుంచి మూడ్రోజులపాటు కాళేశ్వరం ప్రాజెక్టుపై చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ శనివారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో మంత్రి హరీశ్‌రావు శనివారం ఒక ప్రకటన విడుదలచేశారు. తెలంగాణ రైతుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తాగునీటి ప్రాజెక్టులతోపాటు సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తున్న ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌ను ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారని మంత్రి తెలిపారు. ప్రజాక్షేత్రం వదిలిపెట్టి హరిత ట్రిబ్యునల్స్, కోర్టుల చుట్టూ తిరుగడం ఇకనైనా మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సలహా ఇచ్చారు. 15 జిల్లాల్లోనూ ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా ముగిసిందన్నారు. మొదటిసారిగా ప్రభుత్వం అత్యంత ప్రజాస్వామికంగా అందరి అభిప్రాయాలు నమోదు చేసిందని తెలిపారు.

అన్ని జిల్లాల్లో స్వేచ్ఛగా..

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలైన 15 జిల్లాల్లోనూ ప్రజలు విస్తృతంగా పాల్గొనే అవకాశం కలిగిందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో అత్యధికంగా 106 మంది తమ అభిప్రాయాలను తెలిపారన్నారు. ఈ ప్రాజెక్టును కట్టి తీరాల్సిందేనని ప్రజలు, రైతులులతోపాటు యాదవులు, గంగపుత్రులు, గీత కార్మికులు తదితర కుల వృత్తులవారు, రిటైర్డు ఇంజినీర్లు గట్టిగా సమర్థించారని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆయా వర్గాల ప్రజలందరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్షాల నాయకులు, కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రైతు సంఘాల ప్రతినిధులు కనీసం 30వేల మందికి పైగా పాల్గొన్నారని, వెయ్యి మందికిపైగా స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వెల్లడించారని వివరించారు. ఇకనైనా ప్రధాన ప్రతిపక్షం ప్రచారం కోసం ఆరాటపడొద్దని హితవు పలికారు. ఎన్నికల సమయంలో తప్ప ఇతర సమయాల్లో రాజకీయాలు చేయొద్దని సీఎం కేసీఆర్ పదేపదే ప్రతిపక్షాలను కోరిన విషయాన్ని గుర్తుచేశారు.

ఎస్సారెస్పీ ఫోర్‌షోర్‌లో లిఫ్టు పథకం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నిజామాబాద్ జిల్లాలోని నందిపేట మండల పరిధిలో 2,568 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు లిఫ్టు పథకాన్ని చేపట్టేందుకు అనుమతినిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. శ్రీరాంసాగర్ ఫోర్‌షోర్‌లో రూ.2.45 కోట్ల అంచనా వ్యయంతో ఈ లిఫ్టు పథకాన్ని చేపట్టాల్సిందిగా ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు వాటిని పరిశీలించిన సర్కారు రూ.2,36,50,000 అంచనా వ్యయంతో లిఫ్టు పథకాన్ని చేపట్టేందుకు పరిపాలనాపరమైన అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

దివ్యాంగుల సాధికారత
ముసాయిదా చట్టానికి సూచనలు ఇవ్వండి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకొని రూపొందించిన వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం-2016, ముసాయిదాపై సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలంగాణ వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ కమిషనర్ బీ శైలజ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ఈ ముసాయిదా వికలాంగులు, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ www.wdsc.telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని పేర్కొన్నారు.. దీనిపై అనుభవజ్ఞులైన వికలాంగ సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు సలహాలు, సూచనలను వచ్చేనెల ఏడులోగా cdwtghyd@gmail.comకు ఈ మెయిల్ చేయాలని కోరారు.

సీపీఎస్ రద్దుకు గ్రూప్-1 అధికారుల సంఘం మద్దతు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) రద్దుకు తెలంగాణ గ్రూప్-1 అధికారుల సంఘం మద్దతు ప్రకటించింది. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం ఉద్యోగులు సెప్టెంబర్ 1న తలపెట్టిన నిరసనలో తాము కూడా పాల్గొంటామని స్పష్టంచేసింది. సీపీఎస్ ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకై ప్రభుత్వం ఒక కమిటీ వేయాలని కోరింది. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయాలని తెలంగాణ గ్రూప్ 1 అధికారుల సంఘం అధ్యక్షుడు మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి హన్మంతునాయక్ శనివారం ప్రకటనలో కోరారు.

తెలుగు రాష్ట్రాల అభివృద్ధే నా ఆకాంక్ష

■ రెండు రాష్ట్రాల సీఎంలు మనసువిప్పి మాట్లాడుకోవాలి
■ ఏపీకి అన్యాయం జరుగడంతోనే రాజ్యసభలో మాట్లాడా
■ ఏపీ సర్కారు పౌరసన్మాన సభలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

అమరావతి, నమస్తే తెలంగాణ: తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలహించుకోకుండా కలిసిమెలిసి పనిచేయాలని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు సూచించారు. ఇద్దరు ముఖ్యమంత్రులు మనసు విప్పి మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. తెలుగురాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున శనివారం రాజధాని అమరావతి వెలగపూడి సచివాలయం వద్ద వెంకయ్యనాయుడుకు పౌరసన్మానం చేశారు. అనంతరం ప్రధాన మంత్రి పట్టణ గృహనిర్మాణ పథకం కింద 2.25 లక్షల గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలుగుభాషను పరిరక్షించాలని ఇరు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన తాను ఈ స్థాయికి వస్తానని ఎప్పుడూ ఊహించలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లుపై చర్చ సందర్భంగా ఏపీ తరపున ఎంపీని కానప్పటికీ జాతీయపార్టీ నాయకుడిగా ఒక రాష్ట్రంలో ఒక ప్రాంతం గురించి రాజ్యసభలో మాట్లాడడం సరికాదనిపించిందన్నారు. మూడు రోజులపాటు ఆలోచించాక రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే చూడలేక మాట్లాడానని గుర్తుచేసుకున్నారు. ఏ రాష్ట్రానికి చేయని స్థాయిలో ఏపీకి న్యాయం చేశానని వెల్లడించారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు క్రమశిక్షణకు మారుపేరని ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ చెప్పారు. వెంకయ్యది సుదీర్ఘ రాజకీయ ప్రస్థానమని, అందుకే ర్యాలీలో ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. అనంతరం ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను, మంగళగిరిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామిని గవర్నర్ దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా సత్కరించిన ఏపీ సర్కార్

గన్నవరం విమానాశ్రయంలో వెంకయ్యనాయుడుకు గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు, రాష్ట్రమంత్రులు, ప్రజలు, ప్రజాప్రతినిదులు ఘనస్వాగతం పలికారు. తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. వెలగపూడి సచివాలయం వద్ద పౌరసన్మాన సభలో వెంకయ్యను గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబు పూలమాలతో సన్మానించారు. సన్మానసభలో అభినందన సన్మాన పత్రిక, వెంకటేశ్వరస్వామి జ్ఞాపికను అందజేశారు. తనకు అపూర్వ స్వాగతం లభించడం సంతోషంగా ఉన్నదని, సన్మానం చేసిన ఏపీ ప్రభుత్వానికి వెంకయ్యనాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డుషోను చిత్రీకరించే డ్రోన్ కెమెరా ఉపరాష్ట్రపతి వాహనం సమీపంలోనే కూలిపోవడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ట్రాఫిక్ మళ్లింపుపై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో నగరవాసులను ట్రాఫిక్ బేజారెత్తించింది. ఉదయం 9-11 గంటలకు వందలాది వాహనాలు నిలిచిపోయాయి.



ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడుకు సన్మానపత్రాన్ని అందజేస్తున్న గవర్నర్, ఏపీ సీఎం తదితరులు

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరీక్షలకు ఉచిత శిక్షణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరీక్షలకు సిద్ధమయ్యే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్టు ఆ శాఖ కమిషనర్ ఆర్ లక్ష్మణ్ తెలిపారు. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 20వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, అభ్యర్థులు ఈ నెల 28నుంచి వచ్చేనెల ఆరు వరకు studycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 040-27540104 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. మైనారిటీ అభ్యర్థులకు రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 8 కేంద్రాల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ఏ షుకూర్ తెలిపారు. వివరాలకు 04023236113, 9059547211 నంబర్లను సంప్రదించాలని కోరారు.

సర్వీస్ వివాదాలపై ట్రిబ్యునళ్ల ఉత్తర్వుల అమలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ వివాదాలకు సంబంధించి పరిపాలన ట్రిబ్యునళ్లు, న్యాయస్థానాలు ఇప్పటికే జారీచేసిన ఉత్తర్వులను అమలుచేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉమ్మడి హైకోర్టు అప్పజెప్పింది. ఉత్తర్వులను నిర్ణీత తేదీలోగా అమలుచేస్తామని ఈ నెల 28లోగా తమకు ప్రమాణపత్రం సమర్పించాలని తెలిపింది. వైద్యారోగ్యశాఖలో 19 మంది ఉద్యోగులు సర్వీస్ విషయంపై 2001లో పరిపాలన ట్రిబ్యునల్ జారీచేసిన ఆదేశాలను అమలుచేయకపోవడంపై దాఖలైన వ్యాజ్యంపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది.

సేంద్రియసాగుతో రైతుల ఆదాయం రెట్టింపు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సేంద్రియసాగు రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని జాతీయ సేంద్రియ వ్యవసాయ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కృషన్‌చంద్ర అన్నారు. హైదరాబాద్‌లో 'సేంద్రియ సాగు-సేంద్రియ ధ్రువీకరణ'పై శనివారం రైతులకు నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. సేంద్రియ ఎరువులు అన్నిరకాల భూములను సారవంతం చేస్తాయని చెప్పారు. వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ కార్యదర్శి సీ పార్థసారథి, రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ అథారిటీ డైరెక్టర్ డాక్టర్ కే కేశవులు, ఉద్యాన కమిషనర్ ఎల్ వెంకట్రామ్‌రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ జీ సుదర్శన్, భాస్కర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



నమస్తే తెలంగాణ

జిందగీ పేజీ పై మీ అభిప్రాయాలు, సలహాలు తెలియజేయండి.
zindagi@ntdaily.news
www.ntzindagi.com
/nt.zindagi

హైదరాబాద్
ఆదివారం 27 ఆగస్టు 2017

WWW.NTNEWS.COM

నాకు అన్నీ ఆయనే..

డిప్యూటీ కలెక్టర్ అయిన తండ్రి.. తన కొడుకుకు ఏదో ఒక జాబ్ ఇప్పించడం పెద్ద లెక్కేం కాదు. అయినా కొడుకు ఇష్టానికే వదిలేశాడు.. అలా స్వేచ్ఛను ఇవ్వడంవల్లనే ఆయన ఇప్పుడు డిప్యూటీ కలెక్టర్‌గానే కాదు.. ప్రభాస్ శ్రీను తండ్రిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఎవరైతే ఎగతాళి చేశారో వారితోనే తన కొడుకు నటించిన సినిమాలకు వెళ్తున్నాడు. తన తండ్రి, కుటుంబం ఇచ్చిన సపోర్ట్‌తో తనదైన శైలిలో మనందరికీ హాస్యాన్ని పంచుతున్నాడు ప్రభాస్ శ్రీను. తాజాగా ఆనందో బ్రహ్మ, నేనే రాజు.. నేను మంత్రి సినిమాల్లో నటించాడు. ఈ సందర్భంగా ఆయనతో 'జిందగీ' ముచ్చట్లు.



జిందగీ: మీ పేరుకు బదులుగా అంతా ప్రభాస్ శ్రీను అంటున్నారు.. ఎలా ఫీలవుతున్నారు..?

శ్రీను: చాలా అదృష్టంగా ఫీలవుతున్నాను. ఎందుకంటే ఆడపిల్లలకు అత్తారింటికి వెళ్లిన తర్వాత ఇంటిపేరు మారుతుంది. ఇండస్ట్రీలో చాలా మందికి కూడా పేర్లు మారాయి. కానీ ఓ హీరోపేరు నా ఇంటిపేరుగా మారడం.. అది కూడా ప్రభాస్ అవ్వడం ఐయాం వెరీ లక్కీ.

- **మీరు కామిక్ విలన్‌గానే చేయడానికి కారణం ఏంటీ..?**
- కారణం ఏం లేదండి. అందంగా ఉన్నవాడికి ఓ సాఫ్ట్‌వేర్ క్యారెక్టర్ ఇస్తారు. ఎందుకంటే అతని బాడీ, అప్పీయరెన్స్, తీరు అలా కనిపిస్తాయి. నాకు కూడా అంతే. నేను కూడా కామిక్ విలన్‌గా చేయడానికి బాగుంటాను.చాలా వేరియేషన్లలో డిఫరెంట్ క్యారెక్టర్లు చేస్తుంటాను. అంతా డైరెక్టర్ ఇష్టం కదా..!

- **పూర్తిస్థాయిలో విలన్‌గా చేయడానికి అవకాశం వస్తే..?**
- కచ్చితంగా చేస్తాను. అలాంటి అవకాశాలు రావడం చాలా అరుదు కదా..? నేను కూడా వెయిటింగ్. ఏదైనా మంచి స్క్రిప్ట్ దొరికితే పూర్తిస్థాయిలో విలన్‌గా తప్పకుండా చేస్తాను.

- **సినిమాల్లో నటించే అవకాశం ఎలా వచ్చింది..?**
- నేను మొదటల్లో మధురానగర్‌లోని మధు సినిమా ఇనిస్టిట్యూట్‌లో చేరాను. అక్కడ అజయ్, నేను బ్యాచ్‌మెట్స్. తర్వాత అవకాశాలు ఏమీ రాకపోవడంతో సత్యానంద్ గారి దగ్గరైతే మంచిదని వైజాగ్ వెళ్లాం. అక్కడ ప్రభాస్ పరిచయం అయ్యాడు. 'డార్లింగ్! వర్షం సినిమాలో చిన్న క్యారెక్టర్ ఉంది. నువ్ కచ్చితంగా చేస్తున్నావ్. బ్యాగు సర్దుకుని వచ్చేయ్ అన్నాడు.' అప్పుడు నాకు బాగా జ్వరం. ఆ జ్వరంతోనే 'వర్షం'లో చేశాను. అక్కడ నుంచి నా దశ తిరిగింది.

- **ఇండస్ట్రీలో చాలా మందికి గాడ్‌ఫాదర్స్ ఉన్నారు.. మీకు ?**
- నాకు అన్నీ ఆయనే.. అతనే ప్రభాస్. దాదాపు పదేళ్లు ఆయనతో పనిచేశాను. ఆయన డేట్స్ చూసుకున్నా. సక్సెస్, ఫెయిల్యూర్, సంతోషం, బాధ అన్ని ప్రభాస్‌తోనే.

- **డైరెక్టర్ చెప్పే స్క్రిప్ట్ డైలాగులే కాకుండా మీరు సొంతంగా చెప్పిన డైలాగులు ఏమైనా ఉన్నాయా..? అవేంటీ..?**
- ఓ.. ఉన్నాయి. అవేంటంటే.. ఒక్కటి చెప్తా. సుప్రీమ్ సినిమాలో నేనూ పృథ్వీ అన్న.. 'ఇట్స్ అమెజింగ్.. జింగ్ జింగ్' అనే వాళ్లం. అది నేను చెప్పినదే. డైరెక్టర్‌కు చెప్పాను. తను కూడా బాగుందన్నారు. అది మంచి పేరు తీసుకొచ్చింది. గబ్బర్‌సింగ్‌లో కూడా పవన్‌గారిని ఇమిటేట్ చేసే 'శీను సిద్దప్ప శీను..' అనేది కూడా అప్పుడకప్పుడు అనుకున్నదే. అది పవన్ సర్ ఒప్పుకోవడం నా లక్కు.

- **ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి విజయాలను ఎంజాయ్ చేస్తున్నారా ?**
- చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నాం. ప్రొడ్యూసర్ విజయ్ నా స్నేహితుడు. అతనికి ఈ టైంలో హిట్ దొరకడం చాలా హ్యాపీ. సినిమా అంటే ఇష్టంతో పనిచేశాడు. అందుకే హిట్ వచ్చింది. డైరెక్టర్, అందులో నటించిన వాళ్లకు కూడా చాలా థ్యాంక్స్.

- **రెగ్యులర్ డైరెక్టర్లతో కాకుండా.. తేజ గారితో ఎలా అనిపించింది?**
- తేజ గారితో పనిచేయడం ఇదే ఫస్ట్ టైం. తేజ గారు కొడతారు, తిడతారు అనే రూమర్ ఉండేది. అదంతా అబద్ధం. అయన మంచి టెక్నీషియన్. హైలీ టాలెంటెడ్. ఆయన వెయ్యి కోట్లతోనూ, కోటి రూపాయలతోనూ సినిమా చేయగలరు. అంత క్వాలిటీ ఆయన దగ్గరుంది.

- **అజయ్, మీరూ ట్రైనింగ్‌లో ఒకే బ్యాచ్ కదా..! అప్పుడు ఇప్పుడు ఎలా ఉంటున్నారు..?**
- అప్పుడు ఇద్దరికీ ఏం తెలీదు. కొత్త.. ఏమవుతామో అతనికీ తెలియదు. నాకు తెలియదు. కానీ ఇప్పుడు మంచి పోజిషన్‌లో ఉన్నాం. మా పరిచయం ఎప్పుడూ ఒకేలా ఉంది. మధు ఇనిస్టిట్యూట్‌లో సర్టిఫికెట్ తీసుకున్న వాళ్లు యాక్టర్ అయ్యే చాన్స్ తక్కువ. కానీ మా ఇద్దరికీ రాలేదు. మాకు మంచి అవకాశాలు వచ్చాయి. కళామతల్లి దయ.

- **ఇండస్ట్రీని వదిలి వెళ్దామని ఎప్పుడైనా అనుకున్నారా..?**
- ఫ్యామిలీ కోసం కొన్నిసార్లు అనిపించింది. ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడం చాలా కష్టం. నిజమైన కష్టం ఇక్కడే కనిపిస్తుంది. కొన్నిసార్లు అనుకున్న నేను చేస్తున్నది కరెక్టేనా..? ఫ్యామిలీ కోసం ఏదైనా చేయాలి కదా..! వద్దులే నటించింది చాలు.. వెళ్దాం అనుకున్నా.

- **నాన్న డిప్యూటీ కలెక్టర్.. మీరు ఇండస్ట్రీకి రావడానికి వాళ్ల సహకారం ఎలా ఉంది..?**
- నా ఫ్యామిలీ సపోర్ట్ లేకపోతే నేను ఈ స్థాయిలో ఉండేవాడిని కాదు. నేను సినిమాల్లోకి వెళ్తానంటే మా నాన్న ఎర్రయ్యకు ఎంతోమంది ఎన్నో రకాలుగా చెప్పారు. కానీ ఆయనకు నాపై బాగా నమ్మకం. అందుకే ప్రోత్సహించారు. వాళ్ల మాట నిలబెట్టుకున్నా. ఇప్పుడంతా మా నాన్నను 'ప్రభాస్ శ్రీను వాళ్ల నాన్న' అంటుంటే నాకు, ఆయనకు గర్వంగా ఉంది.

- **మీ రాబోయే చిత్రాలు గురించి చెబుతారా..?**
- ఆచారి అమెరికా యాత్ర, అనుష్క, విజయ్ దేవరకొండతో సినిమాలు చేస్తున్నా.



మీ భార్య పిల్లల గురించి..?

మాది ప్రేమ వివాహం. తను చాలా కోఆపరేటివ్. మాకొక పాప. తను న్యూట్రీషియన్. నా గురించి తప్ప మరోలోకం తెలియదు. తను వచ్చాక నా డైటింగ్‌పై కొంచెం దృష్టిపెట్టా. ఉదయం లేచి షూటింగ్‌కు వెళ్లిన దగ్గర్నుంచి రాత్రి ఏ టైంలో ఇంటికి వచ్చినా చిరునవ్వుతో పలుకరిస్తుంది. నా అదృష్టం. సంపాదించి తనకు ఇవ్వడమే నాకు తెలుసు. అంతా తనే చూసుకుంటుంది.

25 రూపాయలకు కూడా నటిస్తానని స్టేట్‌మెంట్ ఇచ్చారు.. సినిమాలంటే అంత ఇష్టమా?

అవునండి. ఇచ్చాను. నాకు సినిమాలంటే చాలా కమిట్‌మెంట్ ఉంది. మనవల్ల ప్రొడ్యూసర్, డైరెక్టర్ నష్టపోకూడదు. వాళ్లు బాగుంటూనే కదా మేం బాగుండేది. కొంతమంది డబ్బులున్నప్పుడు సినిమా స్టార్ట్ చేసి.. డబ్బులు అయిపోయాక మధ్యలోనే వదిలేస్తారు. అలాంటి సమయంలో మనం తక్కువ రెమ్యూనరేషన్‌కు సినిమా చేస్తే.. మనపై నమ్మకం పెరుగుతుంది. వాళ్లు కూడా బాధ్యతగా ఫీల్ అవుతారు. అలాంటి సందర్భంలో పాతిక రూపాయలైనా చేస్తానని చెప్పా.

ప్రభాస్‌కు మిగతా హీరోలకు ఉన్న తేడా ఏంటీ..? ఆయనతో మీకున్న అనుబంధం చెప్పండి?

(బిగ్గరగా నవ్వుతూ..) ఏంటీ సార్.. నన్ను ఇండస్ట్రీ నుంచి తరిమేసే కార్యక్రమం ఏమైనా పెట్టుకున్నారా.. హ్హాహ్హా.. హ్హా... ఓకే. ఎవ్వరు తక్కువ ఎవరు ఎక్కువ అనేం చెప్పలేం. ఒక్కొక్కరిది ఒక్కోతీరు. నేను మొదట్నుంచీ ప్రభాస్‌తో కలిసి తిరిగాను కాబట్టి అతని గురించి నాకు కొంచెం ఎక్కువ తెలుసు.

INDIAN NAVY

INVITES UNMARRIED MEN AND WOMEN TO JOIN THE INDIAN NAVY AS SHORT SERVICE COMMISSION OFFICER AS PILOT/OBSERVER/ AIR TRAFFIC CONTROLLER FOR THE COURSE COMMENCING JUL 2018







DATE OF OPENING 26 AUG 2017 **LAST DATE FOR ONLINE APPLICATION- 16 SEP 2017**

1. Applications are invited from **unmarried eligible** male & female candidates for Short Service Commission (SSC) in **Pilot/Observer/ATC** entry of the Indian Navy for course commencing **Jul 2018** at the Indian Naval Academy Ezhimala, Kerala. Candidates must fulfil condition of Nationality as laid down by the Govt. of India.

ELIGIBILITY CONDITIONS

2. **Age & Educational Qualifications**.

(a) **Who can Apply**. Candidates who have passed Engineering Degree or are in the final year of Engineering Course in any discipline from a recognised university / educational institute with at least 60% marks till 5th / 7th semester, in regular / integrated course respectively. For ATC entry, additionally the candidate must have 60% aggregate marks in class X and XII and minimum 60% marks in English in class XII.

(b) **Call up for SSB**. Candidates will be issued call up for Service Selection Board (SSB) interviews based on their academic performance.

(c) **Minimum %age on joining INA**. The candidates will, however, be required to pass final examination (BE/B Tech) / Integrated Course with minimum 60% marks. The candidates failing to meet minimum %age in BE/B.Tech Degree / Integrated Course will not be permitted to join INA Ezhimala.

(d)

Ser No	Entry	Age	Vacancy	Gender
(i)	ATC	Born between **02 Jul 1993** and **01 Jul 1997**; both dates inclusive.	05	Male or Female
(ii)	Observer	Born between **02 Jul 1994** and **01 Jul 1999**; both dates inclusive.	04	Male or Female
(iii)	Pilot	Born between **02 Jul 1994** and **01 Jul 1999**; both dates inclusive.	08 (of which maximum of **02** vacancies may be tenanted by female candidates)	Male or Female (Female candidates are eligible to apply for Maritime Reconnaissance (MR) stream only, hence a maximum of **02** female candidates will only be inducted subject to they being in SSB Merit)

Commercial Pilot License (CPL) Holders having valid and current CPL issued by DGCA (India) and born between **02 Jul 1993** and **01 Jul 1999** (both dates inclusive) can apply for Pilot entry as per stipulations against Pilot Stream stated at Para 2(d) (iii) above.

Note: - (i) Only one application is to be filled by a candidate.
(ii) Candidates who are eligible for more than one branch/cadre should mention their preference in the application.
(iii) Candidates will be shortlisted for SSB based on their first preference.
(iv) However, if not shortlisted for the first preference you may be considered for alternate branch/cadre subject to availability of spare slots in SSB batches of that branch/cadre.
(v) Once shortlisted for a branch/cadre subsequent stage of selection process (SSB, Medical & Merit List) will be exclusively for the branch/cadre only.

3. **MEDICAL STANDARDS**

Ser	Branch/ Cadre	Eye Sight	Height & Weight
(a)	Pilot / Observer	Distant Vision 6/6, 6/9 Correctable to 6/6, 6/6 Should not be colour blind/night blind	162.5 cms With correlated weight, leg length, sitting height and thigh length.
(b)	ATC	Distant Vision 6/9, 6/9 Correctable to 6/6, 6/6 Should not be colour blind/night blind	Male – 157 cms Female – 152 cms With correlated weight, as per age and height.

(c) **Tattoo.** Permanent body tattoos are not permitted on any part of the body, however, certain concessions are permitted to candidates belonging to tribal areas communities as declared by the Government of India. For other candidates permanent body tattoos are only permitted on inner face of forearms i.e. from inside of elbow to wrist and on the reverse side of palm/back (dorsal) side of hand. Details in this regard are available on the naval recruitment website: **www. joinindiannavy.gov.in**

Note: - (i) All candidates recommended by SSB will have to undergo medicals as per extant rules. (ii) There will be no relaxation in Medical Standards.

THE NAVY OFFERS YOU

4. **Pay Scale & Promotions**. The promotion from Sub Lieutenant to Commander is on time scale basis subject to completion of mandatory courses, sea time & medical conditions. The Pay Scale and promotion criteria as per 7th CPC is as follows:-

RANK	PAY AS PER DEFENCE MATRIX	LEVEL	MSP
SUB LIEUTENANT (S Lt)	56100-110700	10	15500
LIEUTENANT (Lt)	61300-120900	10B	15500
LIEUTENANT CDR (Lt Cdr)	69400-136900	11	15500
COMMANDER (Cdr)	121200-212400	12A	15500

5. **Privileges**. Navy provides Free Medical Facilities for Self & Dependents, Canteen Facilities, Mess/Club/Sports Facilities, Furnished Govt. Accommodation, Car/Housing Loan at subsidised rate.

6. **Group Insurance & Gratuity**. Insurance cover of Rs. 82 lakhs for pilot/ Observer and Rs 75 lakhs for ATC (on contribution) and gratuity will be granted to an officer as per the latest rules in force. (Being revised as per 7th CPC).

7. **Leave Entitlements**. On Commission, officers are entitled to 60 days annual and 20 days casual leave every year (subject to service exigencies). Leave during training period will be as per the extant Training policy in force. They are also entitled for 40% rail concession to any place and free travel (as per extant rules) for self and dependents.

8. **Sports & Adventure**. The Navy provides facilities to play various sports. One can also learn and participate in adventure sports such as river rafting, mountaineering, hot air ballooning, hand gliding, wind surfing etc.

SHORT SERVICE COMMISSION

9. (a) **For Pilot & Observer entry**. Short Service Commission is granted for a term of 14 years. No extension will be given beyond 14 years.

(b) **For ATC**. Short Service Commission is granted initially for 10 years extendable by maximum 04 years in 02 terms (02 years + 02 years) subject to service requirements, medical eligibility, performance and willingness of candidates. No extension will be given beyond 14 years.

(c) Officers inducted under these schemes will not be given extension beyond fourteen years and will not be eligible for Permanent Commission.

10. **Duties of Officer**. Please visit website www.joinindiannavy.gov.in for information on duties of officers for respective branches/cadre.

SELECTION PROCEDURE

11. (a) SSB interviews for short-listed candidates will be scheduled from **Dec 17 to Mar 18** at Bangalore for pilot & observer, SSB interviews for ATC will be scheduled at Bangalore/Bhopal/Coimbatore/Visakhapatnam. Shortlisted candidates will be informed about their selection for SSB interview on their e-mail or through SMS (provided by candidate in their application form).

(b) The total duration of SSB interviews is five days consisting of stage I (Day one) and stage II (Four days). Stage I Tests; consist of Intelligence Tests, Picture Perception and Group Discussion Tests. Candidates who fail to qualify in Stage I will be sent back on the same day from SSB Centre. Stage II Tests consists of Psychological Tests, Group Task Tests and Interview. Successful candidates will undergo medical examination (approx 3-5 days). Candidates of Pilot entry are also required to undergo PABT (Pilot aptitude battery test) followed by Aviation medical examination. Candidates of Observer entry are also required to undergo Aviation medical examination.

(c) Candidates recommended by the SSBs, cleared PABT (for Pilot Entry) and declared medically fit will be appointed for training based on merit list and depending on the number of vacancies available.

(d), Ministry of Defence (Navy) reserves the right to short-list applications and to fix cut off percentage. No communication will be entertained on this account.

(e) Any correspondence regarding change of SSB dates be addressed to the President of the SSB on receipt of call up letter.

(f) Change of SSB Centre for interview is not permissible under any circumstances.

(g) No compensation will be paid in respect of any injury sustained to a candidate during SSB tests.

(h) Return First Class (AC III Tier/AC Chair Car) rail fare is admissible for the SSB interview, if appearing for the first time for this Commission on production of railway ticket. Candidates will carry photocopy of the first page of pass book or cheque leaf where the name, A/C No & IFSC details are mentioned, while appearing for SSB.

Training.

12. Candidates will be inducted as officers in the rank of Sub Lt. The training is tentatively scheduled to commence in the month of **end Jun 2018** at Indian Naval Academy (INA), Ezhimala. Full pay and allowances are admissible to the officers whilst under training.

13. **Pilot Entry**. Pilot candidates will undergo 22 weeks of Naval Orientation Course (NOC) at INA, Ezhimala followed by Stage I and Stage II flying training at the Air Force/Naval Establishment. On successful completion of training, the candidates will be awarded **wings**. The candidates will be entitled for flying pay and allowances only after award of wings.

14. **Observer Entry**. Observer candidates will undergo 22 weeks of Naval orientation course (NOC) at INA, Ezhimala. On completion of NOC the candidates will undergo SLT(X) Tech course followed by ab-initio training at Observer School. On successful completion of training at Observer School, the candidates will be awarded **Observer wings**. The candidates will be entitled for flying pay and allowances only after award of wings.

15. **ATC Entry** Candidates will undergo 22 weeks of Naval Orientation Course at the Indian Naval Academy, Ezhimala, Kerala followed by professional training at Air Force Academy and at various Naval Training Establishments/Units/Ships.

Note: - (a) Only unmarried candidates are eligible to undergo training. A candidate who is found to be married or marries while under training will be discharged and shall be liable to refund full pay and allowances drawn by him/her and other expenditure incurred on the candidate by the Government.

(b) They will be on probation for a period of two years which will commence from the grant of the rank of Sub Lt and will terminate after two years or on completion of their initial training (whichever is later). During probation they are liable to be discharged if their performance is unsatisfactory on professional/ medical/ disciplinary grounds.

(c) If an officer voluntarily withdraws from initial/ professional training, or resigns during the probationary period, he/she shall be required to refund the cost of training in whole or in part, as may be determined by the Govt, and all money received by him/her as pay and allowances from the Govt. together with the interest on the said money calculated at the rate enforced for Govt. loans.

How to Apply

16. Candidates are to register and fill application on the recruitment website www.joinindiannavy.gov.in. The candidates are to apply from **26 Aug 17 to 16 Sep 17**.

17. **Online (e-application)**:- Whilst filling up the e-application, it is advisable to keep the relevant documents readily available to enable the following:-

(a) Correct filling up of personal particulars. Details are to be filled up as given in the Matriculation Certificate.

(b) Fields such as e-mail address, mobile number are mandatory and need to be filled.

(c) All relevant documents (preferably in original) (mark-sheets upto 5th & 7th semester for regular & integrated course respectively, date of birth proof as per 10th or 12th, CGPA conversion formula for BE/B.Tech) / Integrated Course and a recent passport size colour photograph should be scanned in original in JPG/FITT format for attaching the same while filling up the application. If any scanned document is not legible/ readable for any reason, the application will be rejected.

(d) Print one copy of online application form. Candidates will carry application form and original certificates/documents while appearing for SSB interview.

IMPORTANT - Please read the instructions given on the website carefully before submitting your 'e-application'

Note: - **Your application is subject to subsequent scrutiny and the application can be rejected, if found INELIGIBLE/INVALID at any point of time.**

The terms and conditions given in this advertisements are subject to change and should therefore be treated as guidelines only

Details are also available on website: www.joinindian navy.gov.in

Scan this QR code to apply online

इस विज्ञापन का हिन्दी रूपान्तर वैबसाइट (www.joinindiannavy.gov.in) पर उपलब्ध है।

davp/10701/11/0028/1718

ఐఎఫ్‌జీటీబీలో జేఆర్‌ఎఫ్



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ జనెటిక్స్ అండ్ ట్రీ బ్రీడింగ్ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్‌ఎఫ్), టెక్నికల్ /ఫీల్డ్ అసిస్టెంట్, పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

ఐఎఫ్‌జీటీబీ అనేది ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ పరిధిలో పనిచేస్తున్న సంస్థ.

- మొత్తం పోస్టుల సంఖ్య: 22
- జేఆర్‌ఎఫ్-13 పోస్టులు
- ప్రాజెక్ట్ ఫెలో-1
- ఫీల్డ్ అసిస్టెంట్-7 పోస్టులు
- టెక్నికల్ అసిస్టెంట్-1
- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎమ్మెస్సీ, బీఎస్సీ, ఇంటర్‌లో ఉత్తీర్ణత. సంబంధిత రంగంలో అనుభవం ఉండాలి.
- **వయస్సు:** 2017 ఆగస్టు 29 నాటికి 28 ఏండ్లకు (టెక్నికల్/ఫీల్డ్ అసిస్టెంట్‌కు 25 ఏండ్లు) మించరాదు.
- **ఎంపిక:** రాతపరీక్ష/ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్ ద్వారా.
- **ఇంటర్వ్యూ తేదీ:** ఆగస్టు 29
- **వెబ్‌సైట్:** http://ifgtb.icfre.gov.in

అడ్మిషన్స్

మేనేజ్‌లో పీజీడీఎం ప్రవేశాలు



హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్) పీజీ డిప్లొమా ఇన్ అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ పీజీడీఎం (ఎబీఎం) కోర్సులో ప్రవేశం పొందడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

మేనేజ్‌ను 1987లో ఏర్పాటుచేశారు. ఈ సంస్థలో మేనేజ్‌మెంట్ ట్రెయినింగ్, కన్సల్టెన్సీ, మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్, రిసెర్చ్, సమాచార సేవల గురించి మెలకువలను నేర్పిస్తారు.

- **కోర్స్ పేరు:** అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ పీజీడీఎం(పీజీ డిప్లొమా)
- **అర్హతలు:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీలో 50 శాతం (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 45 శాతం) మార్కులతో ఉత్తీర్ణత.
- **ఎంపిక:** క్యాట్ పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ద్వారా
- **చివరి తేదీ:** 2018 జనవరి 31
- **వెబ్‌సైట్:** www.manage.gov.in

ఐఏఆర్ఐలో

Indian Agricultural Research Institute

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఏఆర్ఐ) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఆర్‌ఏ, జేఆర్‌ఎఫ్, యంగ్ ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

ఐఏఆర్ఐ అనేది ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్ పరిధిలో పనిచేస్తున్న సంస్థ.

- మొత్తం పోస్టులు: 10
- జూనియర్ రిసెర్చ్ ఫెలో- 4 పోస్టులు
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టులో 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ ఉత్తీర్ణత. పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. యూజీసీ సీఎస్ఐఆర్/ ఐసీఏఆర్ నెట్‌లో అర్హతలను సాధించాలి.
- యంగ్ ప్రొఫెషనల్-4 పోస్టులు
- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి సంబంధిత సబ్జెక్ట్‌లో 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ ఉత్తీర్ణత.
- రిసెర్చ్ అసోసియేట్-2 పోస్టులు
- **అర్హత:** పీహెచ్‌డీ లేదా సంబంధిత సబ్జెక్ట్‌లో 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ ఉత్తీర్ణత. యూజీసీ సీఎస్ఐఆర్/ఐసీఏఆర్ నెట్‌లో అర్హత సాధించాలి. సంబంధిత రంగంలో మూడు నుంచి ఐదేండ్ల అనుభవం ఉండాలి.
- **ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్ ద్వారా.
- **ఇంటర్వ్యూ తేదీ:** సెప్టెంబర్ 16
- **వెబ్‌సైట్:** www.iari.res.in

బీఈసీఐఎల్‌లో మానిటర్లు

బ్రాడ్‌కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బీఈసీఐఎల్) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న కంటెంట్ ఆడిటర్, సీనియర్ మానిటర్, మానిటర్ (తాత్కాలిక ప్రాతిపదికన) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

బీఈసీఐఎల్ అనేది ఒక మినీరత్న కంపెనీ. దీన్ని 1995 మార్చి 24న ఏర్పాటుచేశారు. ఈ సంస్థ రేడియో, టెలివిజన్ ప్రసారాలు, ఇంజినీరింగ్ క్షేత్రాలు, ఉపగ్రహ, కేబుల్ ప్రసారం, ప్రత్యేకమైన కమ్యూనికేషన్, పర్యవేక్షణ, రక్షణ, పోలీసు శాఖ, వివిధ పారామిలిటరీ ఫోర్సెస్‌కు సహాయపడుతుంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 42
- కంటెంట్ ఆడిటర్-1
- **అర్హత:** పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం/మాస్ కమ్యూనికేషన్‌లో ఉత్తీర్ణత. మీడియా / న్యూస్ ఏజెన్సీ రంగంలో మూడేండ్ల అనుభవం ఉండాలి.
- సీనియర్ మానిటర్-3
- **అర్హత:** పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజంలో ఉత్తీర్ణత. మీడియా / న్యూస్ ఏజెన్సీ రంగంలో మూడేండ్ల అనుభవం ఉండాలి.



- మానిటర్-38 (అస్సామీ-4,బెంగాలీ-2, గుజరాత్-1, కన్నడ-6, మలయాళం-6, మరాఠీ-3, పంజాబ్-2, తమిళ్-6, తెలుగు-6, ఉర్దూ-1, భోజ్‌పురి-1
- **అర్హత:** ఏదైనా బ్యాచిలర్ డిగ్రీలో ఉత్తీర్ణత. పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం/మాస్ కమ్యూనికేషన్‌లో ఉత్తీర్ణత. మీడియా/ న్యూస్ పేపర్‌లో ఏడాది పాటు అనుభవం ఉండాలి.
- **పే స్కేల్:** కంటెంట్ ఆడిటర్‌కు- రూ. 49,800/, సీనియర్ మానిటర్‌కు -రూ. 37,350/-, మానిటర్‌కు -రూ. 28,635/-
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 300/- (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులకు ఫీజు లేదు)
- **ఎంపిక:** రాత పరీక్ష/ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్ ద్వారా.
- **చివరితేదీ :** సెప్టెంబర్ 15
- **వెబ్‌సైట్:** www.becil.com

కోస్ట్‌గార్డ్‌లో నావిక్ పోస్టులు

- ఇంటర్ ఉత్తీర్ణులకు అవకాశం
- డిఫెన్స్ సర్వీసెస్‌లో ఉద్యోగం
- రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక
- చివరితేదీ: సెప్టెంబర్ 4
- రాతపరీక్ష: అక్టోబర్/నవంబర్‌లలో నిర్వహిస్తారు



ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ ఆఫ్ యూనియన్‌లో ఖాళీగా ఉన్న నావిక్ జనరల్ డ్యూటీ (10+2 ఎంట్రీ స్కీం) పోస్టుల భర్తీకి అర్హులైన పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

ఇంటర్ అర్హత. చాలెంజింగ్ కెరీర్, మంచి జీతభత్యాలు, ఆకర్షణీయమైన సౌకర్యాలు, అలవెన్స్‌లు. చిన్నవయస్సులో కేంద్ర కొలువు. దేశరక్షణలో ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం. వీటన్నింటి సమాహారమే ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో నావిక్ పోస్టులు. దరఖాస్తు చివరితేదీ సెప్టెంబర్ 4. ఈ సందర్భంగా నోటిఫికేషన్ వివరాలు సంక్షిప్తంగా మీకోసం....

- **పోస్టు పేరు:** నావిక్ (జనరల్ డ్యూటీ)10+2 ఎంట్రీ - 1/2018 బ్యాచ్ కింద వీటిని భర్తీ చేస్తారు.
- **అర్హతలు:** గుర్తింపు పొందిన బోర్డు లేదా సంస్థ నుంచి కనీసం 50 శాతం మార్కులతో 10+2 లేదా ఇంటర్ ఉత్తీర్ణత. ఇంటర్‌లోని మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్ట్‌ల్లో తప్పనిసరిగా కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి.
- **వయస్సు:** 18 నుంచి 22 ఏండ్ల మధ్య ఉండాలి. 1996, ఫిబ్రవరి 1 నుంచి 2000 జనవరి 31 మధ్య జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

శారీరక ప్రమాణాలు:

- ఎత్తు - 157 సెం.మీ.
- ఛాతీ - శరీరానికి తగ్గ అనుపాతంలో ఉండాలి. గాలి పీల్చినప్పుడు కనీసం 5 సెం.మీ. వ్యాకోచం తప్పనిసరి.
- బరువు - ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి.
- కంటిచూపు - 6/6, 6/9
- **ఎంపిక విధానం:** దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులను ప్రతి జోన్ పరిధిలోని సెంటర్ ప్రకారం షార్ట్‌లిస్ట్ చేస్తారు.
- షార్ట్‌లిస్ట్ పొందిన అభ్యర్థులకు రాతపరీక్షను నిర్వహిస్తారు. ఈ పరీక్ష అక్టోబర్/నవంబర్ 2017లో ఉంటుంది.
- రాతపరీక్షలో క్వాలిఫైయింగ్ మార్కులు ఆయా జోన్‌సెంటర్‌లను బట్టి ఎక్కువ, తక్కువగా ఉంటాయి.
- **రాతపరీక్ష:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. దీనిలో ఇంటర్ స్థాయిలోని మ్యాథ్స్, ఫిజిక్స్, బేసిక్ కెమిస్ట్రీ, ఇంగ్లిష్ నాలెడ్జ్ , జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ తదితర అంశాలపై ప్రశ్నలు ఉంటాయి.
- రాతపరీక్షలో క్వాలిఫై అయిన వారికి ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, ప్రిలిమినరీ మెడికల్ ఎగ్జామినేషన్‌లను నిర్వహిస్తారు.
- ఈ పరీక్షల నిర్వహణకు 2 నుంచి 3 రోజులు పడుతుంది.
- అన్ని పరీక్షలు పూర్తిచేసిన మెరిట్ అభ్యర్థుల వివరాలను జోన్‌పరిధిలోని ఖాళీలసంఖ్య ఆధారంగా డిసెంబర్ 2017/జనవరి 2018లో ఇండియన్ కోస్ట్‌గార్డ్ వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు.
- **శిక్షణ:** ఫిబ్రవరి 2018 నుంచి ప్రారంభమవుతుంది. ఐఎన్‌ఎస్ చిల్కాలో కేటాయించిన ట్రేడ్‌కు సంబంధించి సముద్రంలో ప్రొఫెషనల్ ట్రెయినింగ్‌ను ఇస్తారు.

ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్‌లో..

- 7 నిమిషాల్లో 1.6 కి.మీ. దూరాన్ని పూర్తిచేయాలి.
- 20 ఉతక్ బైటక్‌లు చేయాలి.
- 10 పుష్ అప్‌లు
- పై అన్ని పరీక్షల్లో క్వాలిఫై అయినవారికి వైద్య పరీక్షలను నిర్వహించి జూలైలో ఫలితాలను వెల్లడిస్తారు.
- **జీతభత్యాలు:** 7వ వేతన సంఘం సిఫార్సు అనుసరించి నెలకు జీతం రూ. 21,700/- వీటికి తోడు డీఏ, కిట్ మెయింటెనెన్స్ అలవెన్స్, ఇతర అలవెన్స్‌లు ఉంటాయి.
- ఉచితంగా రేషన్, దుస్తులు, వైద్యం అందిస్తారు. (కుటుంబ సభ్యులకు కూడా)
- నామమాత్రపు లైసెన్స్ ఫీజుతో వసతి సౌకర్యం కల్పిస్తారు.
- 45 రోజులపాటు ఆర్జితసెలవులు, 8 ఆకస్మిక సెలవులు,లీవ్ ట్రావెల్ ప్రత్యేక సదుపాయాలు ఉంటాయి.
- క్యాంటీన్, పలు రకాల రుణసదుపాయాలను అందిస్తారు.
- రిటైర్ అయిన తర్వాత ఈసీహెచ్‌ఎస్ మెడికల్ సౌకర్యం ఉంటుంది.
- **పదోన్నతులు:** నావిక్ నుంచి ప్రధాన అధికారి హోదా వరకు వెళ్లవచ్చు. ప్రధాన అధికారి పేస్కేల్ 7వ వేతన సంఘం సిఫార్సు అనుసరించి 47,600/- ఉంటుంది.
- **పరీక్ష కేంద్రాలు:** దేశవ్యాప్తంగా వివిధ జోన్లలోని మొత్తం 19 ఎగ్జామినేషన్ సెంటర్లలో పరీక్షను నిర్వహిస్తారు.
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంత అభ్యర్థులు ఈస్ట్ జోన్ పరిధిలోకి వస్తారు.
- ఈస్ట్‌జోన్ పరిధిలోని పరీక్ష కేంద్రాలు- సికింద్రాబాద్, మండపం, చెన్నై, విశాఖపట్నం ఉన్నాయి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్ ద్వారా.పూర్తి వివరాలతో పాటు వినియోగంలో ఉన్న ఈ-మెయిల్ ఐడీ, పర్సనల్ మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా ఎంటర్ చేయాలి. నిర్ణీత నమూనాలో అభ్యర్థి ఫొటో, సంతకాన్ని అప్‌లోడ్ చేయాలి.
- **దరఖాస్తులకు చివరితేదీ :** సెప్టెంబర్ 4 (సాయంత్రం 5 గంటలవరకు)
- **వెబ్‌సైట్:** www.joinindiancoastguard.gov.in

ఎయిర్ ఇండియాలో ఇంజినీర్లు



ఎయిర్ ఇండియా ఇంజినీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఐఈఎస్‌ఎల్) త్రివేంద్రం/ముంబైలో ఖాళీగా ఉన్న ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

ఏఐఈఎస్‌ఎల్ అనేది ఎయిర్ ఇండియా లిమిటెడ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే సంస్థ. ఈ పోస్టులను ఐదేండ్లవరకు భర్తీచేస్తారు. అభ్యర్థి ప్రవర్తనను బట్టి మరో ఐదేండ్లవరకు పొడిగిస్తారు.

- **పోస్టు పేరు:** ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్లు
- మొత్తం ఖాళీల సంఖ్య- 40 పోస్టులు (జనరల్-22, ఓబీసీ-10, ఎస్సీ-5, ఎస్టీ-3)
- బీ737-800 ఎన్‌జీ ఎయిర్‌క్రాఫ్ట్ (క్యాట్ బీ1 లైసెన్స్)-23 పోస్టులు
- బీ737-800 ఎన్‌జీ ఎయిర్‌క్రాఫ్ట్ (క్యాట్ బీ2 లైసెన్స్)-17 పోస్టులు
- **అర్హత:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్ లేదా 10+2 (మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ)లో ఉత్తీర్ణత. సంబంధిత బీ737-800 ఎయిర్‌క్రాఫ్ట్‌లో పనిచేసి ఉండాలి.
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 1000/- ఎస్సీ, ఎస్టీ, ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **ఎంపిక విధానం:**వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:**అర్హత కలిగిన అభ్యర్థులందరూ నిర్ణీత నమూనాలో దరఖాస్తును నింపి, డిమాండ్ డ్రాఫ్ట్, సంబంధిత సర్టిఫికెట్లతో డైరెక్ట్‌గా పర్సనల్ అధికారి వద్ద హాజరుకావాలి.

చిరునామా: Air India Engineering Services Limited, Maintenance Training Organization, Near Mascot Hotel, Thiruvananthapuram-695033

- **ఇంటర్వ్యూ తేదీ:** ఆగస్టు 30, సెప్టెంబర్ 14
- **వెబ్‌సైట్:**www.airindia.in

మజ్‌గావ్‌డాక్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీలు



భారత రక్షణ శాఖ పరిధిలోని మజ్‌గావ్ డాక్ షిప్ బిల్డర్ లిమిటెడ్ (ఎండీఎల్) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

భారత రక్షణ దళానికి కావల్సిన యుద్ధనౌకలను, సబ్ మెరైన్స్‌ను ఈ డాక్‌లో నిర్మిస్తారు. ఇది ప్రపంచస్థాయి కలిగిన యార్డ్.

- మొత్తం ఖాళీల సంఖ్య: 32

విభాగాలవారీగా ఖాళీలు:

- మేనేజర్/చీఫ్ మేనేజర్ (పబ్లిక్ రిలేషన్స్)-2
- అసిస్టెంట్ మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్)-2
- **అర్హత:** ఎంబీఏ, మాస్టర్ డిగ్రీ (సోషల్ వర్క్, సోషల్ వెల్ఫేర్, లేబర్ వెల్ఫేర్, పీఎం, ఐఆర్) పీజీతోపాటు రెండేండ్ల పీజీ డిప్లొమా ఉండాలి.

ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ -13

- **విభాగాలు:** అడ్మినిస్ట్రేషన్, పబ్లిక్ రిలేషన్స్, ఫైనాన్స్
- **అర్హత:** గుర్తింపు పొందిన సంస్థ నుంచి సీఏ, సీఎంఏలో ఉత్తీర్ణత. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. ఈఆర్‌పీ ఎన్విరాన్‌మెంట్‌లో పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సీనియర్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్)-13

- **అర్హతలు:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో నాలుగేండ్ల బీఈ/బీటెక్ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత. గేట్ 2015/2016 స్కోర్‌లో ఉత్తీర్ణత సాధించాలి.
- **వయస్సు:** సీనియర్ ఇంజినీర్స్‌కు 30 ఏండ్లు (ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ 28 ఏండ్లు) మించరాదు. సెంట్రల్ గవర్నమెంట్ రూల్స్‌ను అనుసరించి ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు, పీహెచ్‌సీలకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 340/-, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీలకు ఫీజు లేదు.
- **ఎంపిక:** రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ. కొన్ని పోస్టులకు కేవలం ఇంటర్వ్యూ ద్వారానే ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో. నిర్ణీత నమూనాలో ఫొటో, సంతకాన్ని అప్‌లోడ్ చేయాలి.ఆన్‌లైన్ దరఖాస్తులను ప్రింట్ తీసీ,సంబంధిత పర్సనల్ అధికారికి పంపాలి.

చిరునామా: CM (HR-CR)
Executives Recruitment Section,
2nd Floor, Mazdock House
Mazagon Dock Shipbuilders
Limited, Dockyard Road,
Mumbai - 400010

- **దరఖాస్తులకు చివరితేదీ:** ఆగస్టు 31
- **వెబ్‌సైట్:** www.mazagondock.gov.in

ఎఫ్‌సీఐలో ఖాళీలు

పంజాబ్ రీజియన్‌లోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వివిధ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న వాచ్‌మెన్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేసే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)ను 1964లో ఏర్పాటుచేశారు.

- **పోస్టు పేరు:** వాచ్‌మెన్
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 860 (జనరల్-431, ఓబీసీ-180, ఎస్సీ-249, ఎస్టీ-16,)
- **అర్హత:** గుర్తింపు పొందిన సంస్థ నుంచి ఎనిమిదో తరగతిలో ఉత్తీర్ణత.

भारतीय खाद्य निगम
Food Corporation Of India (FCI)

- **వయస్సు:** 2017 ఆగస్టు 1 నాటికి 18 నుంచి 25 ఏండ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేండ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేండ్లు, పీహెచ్‌సీ అభ్యర్థులకు పదేండ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **పే స్కేల్:** రూ. 8,100-18,070/-
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 250/-, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ, ఎక్స్‌సర్వీస్‌మెన్, మహిళా అభ్యర్థులకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.
- **ఎంపిక:** ఆబ్జెక్టివ్ రాతపరీక్ష, పీఈటీ ద్వారా.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో. ఆన్‌లైన్‌లో దరఖాస్తు నింపేటప్పుడు నిర్ణీత నమూనాలో ఫొటో, సంతకాన్ని అప్‌లోడ్ చేయాలి. మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీని ఎంటర్ చేయాలి.
- **దరఖాస్తులకు చివరితేదీ:** సెప్టెంబర్ 20
- **పరీక్ష తేదీ:** త్వరలో ప్రకటిస్తారు.
- **వెబ్‌సైట్:** www.fciregionaljobs.com

సీఎస్ఐఆర్ - నెట్



- ఎమ్మెస్సీ, ఎంబీబీఎస్, బీఈ, బీటెక్, బీఫార్మా చేసిన వారికి అవకాశం
- ప్రతిష్ఠాత్మక సంస్థల్లో పరిశోధనలకు జేఆర్‌ఎఫ్
- అసిస్టెంట్ ప్రొఫెసర్/డిగ్రీ లెక్చరర్ పోస్టుల కోసం లెక్చరర్‌షిప్
- డిసెంబర్ 17న పరీక్ష

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ (సీఐఎస్ఆర్) - యూజీసీ సంయుక్తంగా దేశంలోని యూనివర్సిటీ లేదా కాలేజీల్లో పరిశోధన లేదా లెక్చరర్లుగా పనిచేయడానికి ప్రతి యేటా నిర్వహించే సీఎస్ఐఆర్ -నెట్ నోటిఫికేషన్ విడుదలైంది.

వివరాలు:

దేశంలోని యూనివర్సిటీల్లో, అనుబంధ కాలేజీల్లో లెక్చరర్లుగా చేరేందుకు, సైన్స్ రంగాలో పరిశోధనలు చేసేందుకు ఈ పరీక్ష అర్హత కల్పిస్తున్నది. సీఐఎస్ఆర్ - యూజీసీ నిర్వహించే నేషనల్ ఎలిజిబులిటి టెస్ట్ (నెట్) ద్వారా జేఆర్‌ఎఫ్, లెక్చరర్‌షిప్ పేరుతో ఏడాదికి రెండుసార్లు ఈ పరీక్షను నిర్వహిస్తున్నది.

- **సబ్జెక్టులు:** మొత్తం ఐదు సబ్జెక్టుల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. అవి...
- కెమికల్ సైన్సెస్
- ఎర్త్, అట్మాస్ఫియరిక్, ఓషియన్ అండ్ ప్లానెటరీ సైన్సెస్
- లైఫ్ సైన్సెస్
- మ్యాథమెటికల్ సైన్సెస్
- ఫిజికల్ సైన్సెస్
- **అర్హతలు:** ఎమ్మెస్సీ లేదా తత్సమాన డిగ్రీ ఉత్తీర్ణత. లేదా ఇంటిగ్రేటెడ్ బీఎస్- ఎంఎస్ లేదా నాలుగేండ్ల బీఈ/బీటెక్ లేదా బీఫార్మా, ఎంబీబీఎస్‌లో జనరల్, ఓబీసీ అభ్యర్థులు కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులకు పై అర్హత పరీక్షలో కనీసం 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.

నోట్: ఫలితాల కోసం ఎదురుచూస్తున్న వారు లేదా ఎమ్మెస్సీ లేదా తత్సమాన కోర్సుల ఫైనల్ ఇయర్ పరీక్షలు రాయనున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే వారు నిర్ణీత గడువులోగా పైన పేర్కొన్న మార్కులతో రెండేండ్ల లోగా అర్హత సాధించాలి.


- బీఎస్సీ (ఆనర్స్) లేదా తత్సమాన డిగ్రీ లేదా ఇంటిగ్రేటెడ్ ఎంఎస్ - పీహెచ్‌డీలో ప్రవేశాలు తీసుకొన్న అభ్యర్థులు కనీసం 55 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులైనవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే పీజీ కోర్సును రెండేండ్లలో పూర్తిచేయాలి.
- **వయస్సు:** 2017 జూలై 1 నాటికి జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్‌ఎఫ్) పరీక్షకు 28 ఏండ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ (నాన్ క్రిమిలేయర్ లేయర్), పీహెచ్‌సీ, మహిళా అభ్యర్థులకు ఐదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- లెక్చరర్‌షిప్ కోసం నెట్ రాసేవారికి ఎటువంటి గరిష్ఠ వయోపరిమితి లేదు.

పరీక్ష విధానం:

- బహుళైచ్ఛిక ప్రశ్నలతో కూడిన పరీక్ష డిసెంబర్ 17న నిర్వహిస్తారు.
- మొత్తం 200 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు.
- పరీక్షను ఉదయం 9 నుంచి 12 గంటల వరకు. మధ్యాహ్నం సెషన్‌లో 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తారు.
- పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. అయితే సబ్జెక్టుల వారీగా విధానం మారుతుంది.

పరీక్ష కేంద్రాలు:

- బెంగళూరు, భావనగర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, కొచ్చిన్, ఢిల్లీ, గుంటూరు, గువాహటి, హైదరాబాద్, ఇంఫాల్, జమ్ము, జంషెడ్‌పూర్, జోర్హట్, కరైకూడి, కోల్‌కతా, లక్నో, నాగ్‌పూర్, పిలానీ, పుణె, రాయ్‌పూర్, రూర్కీ, శ్రీనగర్, తిరువనంతపురం, ఉదయ్‌పూర్, వారణాసి.
- **ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ. 1,000/-
- ఓబీసీ (నాన్ క్రిమిలేయర్) - రూ. 500/-
- ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ - రూ. 250/-
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **ఫీజు చెల్లించడానికి చివరితేదీ:** సెప్టెంబర్ 15
- **దరఖాస్తుకు చివరితేదీ:** సెప్టెంబర్ 16
- ఆన్‌లైన్‌లో కాపీ ప్రింట్‌ను సెప్టెంబర్ 23లోగా ఢిల్లీలోని కార్యాలయానికి పంపాలి.
- **పరీక్షతేదీ:** డిసెంబర్ 17
- **వెబ్‌సైట్:** www.csirhrdg.res.in


SMT.ANITHA PRESENTS
SRI VENKATESHWARA CREATIONS
A 'DIL' RAJU PRODUCTION
SEKHAR KAMMULA'S
ఫిదా
RAJU SHIRISH
HARSHITH REDDY
తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న
BLOCKBUSTER


ఈ చిన్న సినిమాని చూసి నేను సపోర్ట్ చేస్తున్నాను.
- మీ 'దిల్' రాజు
వెళ్ళిపోమాకే
a FEEL GOOD film
written & directed by ali mohammed
2nd
SEPTEMBER
RELEASE


వారం వారం కలెక్షన్ల ప్రభంజనం సృష్టిస్తున్న
జయ జానకి నాయక
MIRYALA SATHYANARAYANA REDDY
PRESENTS
DWARAKA
CREATIONS
జయ జానకి నాయక
MIRYALA RAVINDER REDDY BOYAPATI SREENU
DEVI SRI PRASAD
CHITYALA SAIKUMAR REDDY


AKS ENTERTAINMENT
శరభ
THE GOD
ASHWANI KUMAR SEHDEV SURESH KAPADIA N NARASIMHA RAO
RAMANA SALWA KOTI SAI MADHAV BURRA KOTAGIRI VENKATESWARA RAO RAM-LAXMAN
KIRAN KUMAR MANNE LAKSHMINARAYANAN.A.S SEAN FOOT (NEW ZEALAND) VAMSI - SHEKAR
COMING SOON



శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి జలమయమైన నగరంలోని అసెంబ్లీ రోడ్డు



శుక్రవారం అర్ధరాత్రి పంజాగుట్ట ప్రాంతంలో జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్న కమిషనర్ జనార్దన్‌రెడ్డి

గ్రేటర్‌ను ముంచెత్తిన వాన

- అత్యధికంగా శేరిలింగంపల్లిలో 12.8 సెం.మీ.
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- తక్షణమే స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఓ వైపు గణనాథుడి మండపాల్లో పూజా కార్యక్రమాలు జరుగుతుండగా, మరోవైపు వరుణ దేవుడు భారీ వర్షంతో నగరాన్ని ముంచెత్తాడు. శుక్రవారం రాత్రి ఎనిమిది గంటలనుంచి ఎకధాటిగా నాలుగు గంటలపాటు కురిసిన భారీ వర్షంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జీహెచ్ఎంసీ సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగి తెల్లవార్లూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. దీంతో కొన్ని లోతట్టు ప్రాంతాల్లో మినహా అన్ని చోట్ల తెల్లవారేసరికి సాధారణ పరిస్థితి నెలకొన్నది. అత్యధికంగా వెస్ట్‌జోన్ ప్రాంతంలోని శేరిలింగంపల్లి మండలంలో 12.8 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా, కూకట్‌పల్లిలో 12.7, ఉప్పల్‌లో 11.6 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. నగరంలోని చాలాప్రాంతాల్లో పది సెంటీమీర్లకన్నా అధిక వర్షపాతం నమోదుకావడం విశేషం. వర్షం కారణంగా కూకట్‌పల్లిలోని గాయిత్రీనగర్, ఆల్విన్‌కాలనీ, దీప్తిశ్రీనగర్, మియాపూర్, పంజాగుట్ట మోడల్‌హౌస్ తదితర ప్రాంతాల్లో ఇండ్లు, సెల్లార్లలోకి నీరు చేరింది. వరద కారణంగా నగరంలోని 395 ప్రాంతాలు జలమయమవగా, ఇందులో 27 ప్రాంతాల్లో ఇండ్లు, సెల్లార్లలోకి నీరు చేరినట్టు జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదులు అందాయి. ముంపు ప్రాంతాల్లో చాలావరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వర్షం కారణంగా 65 ప్రాంతాల్లో చెట్లు కూలగా, ఐదుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడంతో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వర్షం కారణంగా ఎగువ నుంచి వస్తున్న వరదలకు హుస్సేన్‌సాగర్‌లోకి భారీగా నీరు చేరింది. జలాశయం పూర్తి నీటినిల్వ సామర్థ్యం 513.41 మీటర్లు కాగా, శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి 513.37 మీటర్లకు చేరినట్టు అధికారులు తెలిపారు. నగరంలోని కైతలకుంట, మదీనగూడ, నాచారం, విప్రోలేక్, మియాపూర్‌లోని పటేల్‌చెరువు తదితర చెరువులు అలుగుపోస్తున్నాయి. జీహెచ్ఎంసీకి చెందిన 121 మాన్సూన్ బృందాలు, 50కిపైగా స్టాటజిక్ బృందాలు, 19 సెంట్రల్ ఎమర్జెన్సీ బృందాలు రాత్రికి రాత్రే కమిషనర్ డాక్టర్ బీ జనార్దన్‌రెడ్డి నేతృత్వంలో రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేసి ప్రజలనుంచి వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టారు. వర్షం కారణంగా నీట మునిగిన లోతట్టు కాలనీలు అయిన దీప్తిశ్రీనగర్, మదీనగూడ తదితర ప్రాంతాల్లో బాధితులకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు అందజేశారు. డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సైతం రాత్రంతా బోరబండ, బంజారాహిల్స్ ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించడంతోపాటు కంట్రోల్‌రూమ్‌కు చేరుకొని ప్రజలనుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరిస్తూ సహాయక సిబ్బందికి తగిన ఆదేశాలు జారీచేశారు. శనివారం సాయంత్రం కూడా నగరంలో భారీ వర్షం కురువడంతో రహదారులు జలమయమయ్యాయి.



గడ్డి అన్నారం ప్రాంతంలో ఇండ్లల్లోకి చేరిన వరద నీరు



జలమయమైన బేగంబజార్ రోడ్డు

వాతావరణం చూసుకొని బయటకు వెళ్లాలి: కమిషనర్ జనార్దన్‌రెడ్డి

వాతావరణశాఖకు చెందిన వెబ్‌సైట్‌లో గంట ముందే వర్షం సమాచారం వస్తుందని, బయటకు వెళ్లేవారు అవకాశముంటే సమాచారం తెలుసుకొని వెళ్తే మంచిదని జీహెచ్ఎంసీ కమిషనర్ డాక్టర్ బీ జనార్దన్‌రెడ్డి సూచించారు. దీనివల్ల చాలావరకు ఇబ్బందులు తప్పుతాయన్నారు. కమిషనర్ శనివారం రాత్రివరకూ కంట్రోల్‌రూమ్‌లో కూర్చొని నగరంలో వరద పరిస్థితిని సమీక్షించారు. సహాయక సిబ్బంది సమాచారాన్ని జీహెచ్ఎంసీ వెబ్‌సైట్‌లో ఉంచాలని, శుక్రవారం రాత్రి సహాయక చర్యలకు అందుబాటులోకిరాని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నతాధికారులకు సెలవులు రద్దుచేస్తూ ఇదివరకే ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసినందున జీహెచ్ఎంసీ సహా ఆయాశాఖల ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.





శుక్రవారం ఉదయం ఖైరతాబాద్ మహాగణపతి తొలిపూజలో పాల్గొని మాట్లాడుతున్న గవర్నర్ నరసింహన్. చిత్రంలో మంత్రి తలసాని తదితరులు. (ఇన్‌సెట్) మహాగణపతి పూజ అనంతరం మాట్లాడుతున్న నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత



శుక్రవారం ప్రగతిభవన్‌లో వినాయకుడి పూజలో పాల్గొన్న కేసీఆర్ సతీమణి శోభ, కేటీఆర్ కుమారుడు హిమాంశు, కుమార్తె అలేఖ్య

కొలువుదీరిన చండీ కుమారుడు

- మహాగణపతికి గవర్నర్ దంపతుల తొలిపూజ
- వచ్చే ఏడాది ఎకో ఫ్రెండ్లీ గణేశుడి ఏర్పాటు: గవర్నర్ నరసింహన్

ఖైరతాబాద్/కవాడిగూడ: రాష్ట్రంలోనే అత్యంత ప్రముఖమైన ఖైరతాబాద్ మహాగణపతి శుక్రవారం కొలువుదీరాడు. వినాయక చవితి సందర్భంగా ఖైరతాబాద్‌లోని చండీ కుమార అనంత మహాగణపతికి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ దంపతులు తొలిపూజ నిర్వహించారు. గవర్నర్‌తోపాటు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కార్పొరేటర్ పీ విజయారెడ్డి, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి మహాగణపతికి పూజలు చేశారు. మంత్రి తలసాని, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగారి సుదర్శన్, ఉపాధ్యక్షుడు మంగళారపు మహేశ్‌యాదవ్, సింగారి రాజ్‌కుమార్ గవర్నర్‌ను సన్మానించారు. వచ్చే ఏడాది ఎకో ఫ్రెండ్లీ గణేశుడిని ప్రతిష్ఠించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరానని, దానికి వారు అంగీకరించారని గవర్నర్ చెప్పారు. ఎంపీ కవిత శుక్రవారం సాయంత్రం మహాగణపతిని దర్శించుకున్నారు. పద్మశాలి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కడారి శ్రీధర్, గౌరవాధ్యక్షుడు గుర్రం కొండయ్య, ప్రధాన కార్యదర్శి ఎలె స్వామి తయారు చేయించిన 75 అడుగుల చేనేత కండువా, యజ్ఞోపవీతాన్ని గణేశుడికి సమర్పించారు. తొలిరోజు హోంశాఖ కార్యదర్శి అనిత రాజేంద్ర, ప్రభుత్వ కార్యదర్శి, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి, హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు, సంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ వీ శ్రీధర్, ఓయూ వీసీ రామచంద్రం, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మనోహర్, జీహెచ్ఎంసీ నార్త్ జోన్ కమిషనర్ జే శంకరయ్య, గాంధీ దవాఖాన డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, రాజ్యసభసభ్యులు రాపోలు ఆనందభాస్కర్, మాజీ మంత్రి దానం నాగేందర్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ మహా గణపతిని దర్శించుకున్నారు. విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 75 అడుగుల వెండి యజ్ఞోపవీతాన్ని స్పీకర్ మధుసూదనాచారి మహాగణపతికి శనివారం సమర్పించారు. ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ శ్యామ్‌ప్రసాద్‌చౌదరి, ఐఅండ్‌పీఆర్ కమిషనర్ నవీన్ మిట్టల్ పూజలు చేశారు.

హోమియోలో పరిశోధనలు చేపట్టాలి

ఆధునికత జోడిస్తే భవిష్యత్ హోమియోదే.. జిల్లాకో 12 పడకల దవాఖాన ఏర్పాటుకు ప్రతిపాదన.. జాతీయ సదస్సులో వక్తలు

ఖైరతాబాద్: హోమియో వైద్యంలో నూతన పరిశోధనలు చేపట్టాల్సిన సమయం ఆసన్నమైన్నదని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా (విశ్వేశ్వరయ్యభవన్)లో హోమియోపతిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ జూపల్లి రామేశ్వర్‌రావు, కాళోజి హెల్త్ వర్సిటీ వీసీ డాక్టర్ బీ కరుణాకర్‌రెడ్డి, న్యూఢిల్లీ సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హోమియోపతి అధ్యక్షుడు డాక్టర్ రాంజీ సింగ్‌జీ, రీసెర్చ్ ఇన్ హోమియోపతి డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజ్‌కే మంచాందాజీ, తెలంగాణ ఆయూష్ డైరెక్టర్ డాక్టర్ ఏ రాజేందర్‌రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ ఎస్ వేణుగోపాలాచారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ లోగోను జూపల్లి రామేశ్వర్‌రావు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ హోమియోపతితో ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయవచ్చని, రూబెల్లా, తట్టు వంటి వ్యాధుల నివారణకు పరిశోధనలు చేయాలన్నారు. హోమియోకు ఆధునికతను జోడిస్తే భవిష్యత్ అంతా ఈ వైద్యరంగం సొంతమవుతుందన్నారు. ప్రతి జిల్లాలో 10-12 పడకల దవాఖానల నిర్మాణంలో కోసం సీఎం కే చంద్రశేఖర్‌రావుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పరిశోధనల పెంపునకు



హోమియోపతి జాతీయ సదస్సులో పాల్గొన్న అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ జూపల్లి రామేశ్వర్‌రావు, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ వేణుగోపాలాచారి తదితరులు

కృషి చేస్తామన్నారు. ఆయుష్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సీఎం జీవో జారీ చేశారని, కరీంనగర్, వరంగల్‌లో కొత్త వైద్యశాలలు నెలకొల్పేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. హెచ్ఐవీ వ్యాధి పరిశోధనపై డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్స్‌పై డాక్టర్ ప్రఫుల్ బర్వాలియా, హీమోఫిలియాపై డాక్టర్ తపస్ కుందు ప్రసంగించారు. సదస్సు సందర్భంగా వివిధ హోమియో మందుల సంస్థలు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశాయి. ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వ ఆయూష్ విభాగం అసిస్టెంట్ అడ్వయిజర్ డాక్టర్ చింతా శ్రీనివాసరావు, హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ గౌరవ సలహాదారు డాక్టర్ శివశంకర్ కూనపరెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ పీ సంపత్‌రావు, కన్వీనర్ డాక్టర్ కే గోపాలకృష్ణ, కార్యదర్శులు డాక్టర్ జీ దుర్గాప్రసాదరావు, కే శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు సైబర్ నేరగాళ్ల అరెస్ట్

- తక్కువ ధరకే విమాన టికెట్లంటూ రూ.1.28 లక్షలు వసూలు
- ముగ్గురి అరెస్ట్.. పరారీలో ప్రధాన సూత్రధారి

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లేందుకు ఓ వెబ్‌సైట్‌ను బ్రౌజ్ చేసిన తొమ్మిది మందిని సైబర్ నేరగాళ్లు తక్కువ ధరకే విమాన టికెట్లు అందిస్తామని నమ్మించి రూ.1.28 లక్షలు కొల్లగొట్టారు. బాధితుల ఫిర్యాదుతో సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు శనివారం ముగ్గురు నిందితులను ఢిల్లీలో అరెస్ట్ చేశారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ కేపీహెచ్‌బీకి చెందిన కామేశ్వరరావు మరో తొమ్మిది మందితో కలిసి ఉత్తర భారతంలోని పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు పలు టూరిస్టు సంస్థలకు సంబంధించిన వెబ్‌సైట్లను సెర్చ్ చేశారు. ఆ వెబ్‌సైట్లలోని విమాన టికెట్లను అత్యంత తక్కువ ధరకు ఇచ్చే వాణిజ్య ప్రకటనల లింక్స్‌ను కూడా కామేశ్వరరావు జూలై 19న సెర్చ్ చేశారు. ఈ సెర్చ్‌లో కామేశ్వరరావు ఫోన్ నంబర్లను నమోదు చేయడంతో అదే రోజు సాయంత్రం రాహుల్‌పాఠక్ పేరుతో ఓ వ్యక్తి ఫోన్ చేసి 'యాత్ర.కామ్ నుంచి మాట్లాడుతున్నాను.. మీరు పుణ్యక్షేత్రాల సందర్శనకోసం బ్రౌజ్ చేశారు కదా.. మీకు అత్యంత తక్కువ ధరకు విమాన టికెట్లను అందిస్తా' అని నమ్మించాడు. ఇందుకు నగదును డిపాజిట్ చేయాలని కోరాడు. అతను చెప్పిన ధరలకు సంతృప్తి చెందిన కామేశ్వరరావు రూ.1.28 లక్షలను రాహుల్‌పాఠక్‌కు చెందిన బ్యాంక్ ఖాతాలో జమ చేశాడు. తర్వాత రాహుల్‌పాఠక్ yatrabooking.@outlook.com మెయిల్ నుంచి ఎయిర్ ఇండియా విమాన టికెట్లను పంపించాడు.



బాధితుడు ఎయిర్‌ఇండియాకు చెందిన ఈ టికెట్ల పీఎన్ఆర్(ప్యాసింజర్ నేమ్ రికార్డు) తో సరిచూసుకోవడంతో అది ఫేక్ అని తేలింది. రాహుల్‌పాఠక్ ఫోన్‌కు ఎన్నిసార్లు ట్రై చేసినా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. ఆ తర్వాత బాధితులను మభ్యపెట్టడానికి వరుణ్ అనే వ్యక్తి ప్రయత్నిస్తూ పలు మెయిల్స్ పెట్టాడు. అనుమానం రావడంతో బాధితుడు కామేశ్వరరావు పోలీసులను ఆశ్రయించారు. ఢిల్లీలో పది రోజులపాటు మాటు వేసిన పోలీసులు శనివారం ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న సూరజ్‌నందన్ అగర్వాల్, సౌరభ్ సింగ్, నిరంజన్‌కుమార్‌ను అరెస్ట్ చేసి నగరానికి తీసుకువచ్చి రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు అమిత్ 2016 నుంచి యాత్రికులను మోసం చేసేందుకు ఢిల్లీలో ఏకంగా కాల్ సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. కామేశ్వరరావు మాదిరిగానే వెబ్‌సైట్లను సెర్చ్ చేసిన వారిని మాయమాటలతో నమ్మించి డబ్బులు వసూలు చేస్తాడు. ఇలా ఒక్కసారి నగదు వసూలు చేయగానే ఆ ఫోన్ నంబర్లను తీసేసి, ఆఫీసును మరో చోటికి మారుస్తాడు. బ్యాంక్ ఖాతాల కోసం ఒక లావాదేవికి రూ.20 వేల నుంచి రూ.6 వేల వరకు అధికారులకు ఇస్తూ ఏజెంట్ల ద్వారా బాధితుల నగదును బదిలీ చేసుకుంటాడు. అమిత్ పరారీలో ఉన్నాడు.



మూడుచింతలపల్లిలో ఒకే వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి పూజలు చేస్తున్న గ్రామస్తులు

మూడుచింతలపల్లిలో ఒకే వినాయకుడు

శామీర్‌పేట: మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం మూడుచింతలపల్లివాసులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సీఎం కే చంద్రశేఖర్‌రావు పర్యటన తర్వాత మూడుచింతలపల్లివాసులు పాలనా విధానంలో కొన్ని మార్పులు చేసుకుంటూ గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించారు. సీఎం కేసీఆర్‌కు ఇచ్చిన మాట మేరకు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఇంటికి ఎనిమిది మొక్కల చొప్పున పంపిణీ చేయడంతోపాటు గ్రామస్తులంతా ఒక్కటై 'ఒకే ఊరు ఒకే మాట' అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఊరంతా ఒక్కటై ఒకే వినాయక మండపం ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేశారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఒకే వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి చిన్నాపెద్దా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఒకే ఊరు.. ఒకే వినాయకుడిగా సాధించిన విజయాన్ని సీఎం కేసీఆర్‌కు అంకితం చేస్తున్నట్టు సర్పంచ్ పద్మాలక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ మురళిగౌడ్ ప్రకటించారు.

శేరిగూడలో నేడు కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీ పర్యటన

- బీడీఎల్‌లో రెండో దశ భవన నిర్మాణానికి శంకుస్థాపన



శనివారం రాత్రి బేగంపేట విమానాశ్రయంలో కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీకి స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రులు దత్తాత్రేయ, సుజనాచౌదరి

ఆదిబట్ల: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని శేరిగూడ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)కు కేంద్ర రక్షణ, ఆర్థికశాఖల మంత్రి అరుణ్‌జైట్లీ ఆదివారం పర్యటించనున్నారు. ఇందుకు శనివారం రాత్రి ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు. బేగంపేట వినామాశ్రయంలో కేంద్ర మంత్రులు దత్తాత్రేయ, సుజనాచౌదరిలు జైట్లీకి స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం 9 గంటలకు అరుణ్‌జైట్లీ హెలకాప్టర్‌లో బేగంపేట విమానాశ్రయం నుంచి శేరిగూడలోని బీడీఎల్‌కు చేరుకుంటారు. బీడీఎల్‌లో నూతనంగా నిర్మించే రెండో దశ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఇక్కడ తయారు చేయనున్న మిస్సైల్స్ యూనిట్‌ను పరిశీలించనున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో ఆక్టోపస్, ఎన్ఐజీ పోలీసులు ఇక్కడి బీడీఎల్‌ను ఆధీనంలోకి తీసుకున్నారు.

రోడ్ నంబర్-45 కారిడార్‌కు గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: జూబ్లీహిల్స్ రోడ్ నంబర్-45 నుంచి దుర్గంచెరువు వరకు ప్రతిపాదిత నాలుగులేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరుచేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. దుర్గం చెరువుపై నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జికి అనుసంధానంగా దీన్ని నిర్మించాలని నిర్ణయించారు. రూ.82.14 కోట్ల వ్యయంతో ప్రతిపాదిత ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఇదివరకే టెండర్లు ఆహ్వానించగా, ఎం వెంకటరావుకు చెందిన ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పనులు దక్కించుకున్నది. దీనికి ప్రభుత్వ అనుమతికోసం పంపగా, ఈ మేరకు అనుమతులు జారీ అయ్యాయి. ప్రీకాస్ట్ పీఎస్‌సీ టెక్నాలజీ ద్వారా దీన్ని నిర్మించాలని నిశ్చయించారు.


శంషాబాద్‌లో ఖతార్ విమానం అత్యవసర ల్యాండింగ్

- కో-పైలట్‌కు అస్వస్థత, దవాఖానకు తరలింపు



శంషాబాద్: దోహా నుంచి రోమ్ వెళ్తున్న ఖతార్ ఎయిర్‌లైన్స్ విమానం శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా దిగింది. ఎయిర్‌పోర్టు అధికారవర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఖతార్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం 225 మంది ప్రయాణికులతో దోహా నుంచి రోమ్‌కు బయలుదేరింది. హఠాత్తుగా మార్గమధ్యంలో విమానం కో-పైలట్ ఆండ్రికి గుండెపోటు వచ్చింది. వెంటనే విమాన సిబ్బంది సమీపంలోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు విమానసర్వీసెస్ ఆపరేషన్ అధికారులను సంప్రదించారు. అధికారుల అనుమతితో శంషాబాద్ విమానాశ్రయంలో తెల్లవారుజామున 4 గంటలకు అత్యవసరంగా దించారు. అస్వస్థతకు గురైన పైలట్‌ను జూబ్లీహిల్స్‌లోని అపోలో దవాఖానకు తరలించారు.

ASHOK REDDY MARRIAGE BUREAU
అన్ని కులాల వధువు, వరుడు పెండ్లి సంబంధాలకై
(FOR LOCAL & ABROAD MATCHES)
Contact: CHERUKUPALLY ASHOK REDDY (Nizamabad)
Email: careddy1955@gmail.com
H.No. 6-210/3; Opp: Andhra Bank, Near Mudugullu, Durga Estates, Suchitra Junction, Secunderabad-67
040-42007758 ; 9652535757 ; 9618012936





నమస్తే తెలంగాణ కళ్యాణమస్తు
...మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు



శ్రీ పద్మశాలి మ్యారేజ్ బ్యూరో
Regd. No. 864/2009
E-mail: sripadmashalimarriages@gmail.com
పద్మశాలి కులస్థులకు మాత్రమే ప్రత్యేక శ్రద్ధతో సంబంధములు కుదుర్చబడును.

దాసి దయానంద్
5-265, Opp: గ్రీన్ బావర్చి రెస్టారెంట్, HMT రోడ్, చింతల్, హైదరాబాద్-54.
8019960999, 9603308999
9030895678, 040-42024047

భాగ్యలక్ష్మీ రెడ్డి మ్యాట్రిమోని
రెడ్డి వధూవరులకు ప్రత్యేకముగా చూడబడును
H.O : తార్నాక హుడా కాంప్లెక్స్,
Konala Bhagyalakshmi Reddy, M.A.
Ex. Vice-President:
Telangana Marriage Links.
Cell: 9246960888,9030315599.
Whatsapp: 9866044439
bhagyalakshmireddymatrimoni@gmail.com



వధువు కావలెను
★రెడ్డి డాక్టర్: 28Yrs, 5'6", MS, Govt. Doctor, 50,000 PM, Property 50 Crores వరునికి తగిన వధువు కావలెను. 9248064777.
★రెడ్డి : 29Yrs, 5'8", MS, SWE, USA, 110 KAP, Property 10 Crores వరునికి USA వధువు కావలెను. 9246960888.
★రెడ్డి : 28Yrs, 5'8", MS, S/W/E, USA, 115 KPA వరునికి తగిన వధువు కావలెను. 9030315599.
★రెడ్డి : 28Yrs, 5'8", MS, S/W/E, USA, 110 K PA Property 4 Crores వరునికి తగిన వధువు కావలెను. 9248064777.
★రెడ్డి : 27Yrs, 5'7", B.Tech(IIIT), Central Govt. Job, 60,000 PM వరునికి తగిన వధువు కావలెను. 9246960888.
★రెడ్డి : 29Yrs, 5'8", BE, MBA, S/W/E, 12 Lakhs PA Property, 50 Crores వరునికి తగిన వధువు కావలెను. 9030315599.
★రెడ్డి : 31Yrs, 5'8", B.Tech, S/W/E, 12 Lakhs PA వరునికి తగిన వధువు కావలెను. 9248064777.
★రెడ్డి : 30Yrs, 5'8", M.Pharmacy, Research Scientist, 75,000/- PM వరునికి తగిన వధువు కావలెను. 9246960888.
★రెడ్డి : 27Yrs, 5'8", B.Tech, S/W/E, 60,000 PM వరునికి తగిన వధువు కావలెను. 9030315599.
★రెడ్డి : 29Yrs, 5'8", B.Tech, MBA, 4 Lakhs PM వరునికి తగిన వధువు కావలెను. 9248064777.

వరుడు కావలెను
★రెడ్డి డాక్టర్ : 31Yrs, 5'3", MBBS, MD, Doctor, USA వధువుకు USA డాక్టర్ వరుడు కావలెను. 9030315599.
★రెడ్డి : 26Yrs, 5'4", MS, USA, 70 KPA వధువుకు USA వరుడు కావలెను. 9246960888.
★రెడ్డి : 29Yrs, 5'5", M.Tech, MS, S/W/E, USA, 90 K PA వధువుకు USA వరుడు కావలెను. 9248064777.
★రెడ్డి : 24Yrs, 5'6", ME, B.Tech, Govt, Job, 55,000/- PM వధువుకు Govt. Job వరుడు కావలెను. 9030315599.
★రెడ్డి : 25Yrs, 5'5", MCA, S/W/E, 7.5 Lakhs PA వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888.
★రెడ్డి : 29Yrs, 5'2", M.Pharmacy, 5 Lakhs PA వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777.
★రెడ్డి : 24Yrs, 5'2", B.Tech(VIT), S/W/E, 8 Lakhs PA వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599.
★రెడ్డి : 26Yrs, 5'2", B.Tech, S/W/E, 20 Lakhs PA వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888.
★రెడ్డి : 27Yrs, 5'3", B.Tech, S/W/E, 6.5 Lakhs PA వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777.
★రెడ్డి : 25Yrs, 5'1", M.Pharmacy, Coder, 15,000/- PM వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888.


తెలంగాణ రెడ్డీలకు మాత్రమే
కేవలం తెలంగాణలోని రెడ్డి వివాహ సంబంధాలు కుదుర్చగల ఏకైక వివాహ వేదిక. కీసరి మోహన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, బర్కత్‌పుర, హైదరాబాద్. ఫోన్: 040-27555006, 9246573006, 9348067006
E-mail:keesarimb@gmail.com, www.keesarimarriages.com
Timing: 10 am to 5.00 pm. Tuesday Holiday.
మా బ్రాంచ్: B.N.రెడ్డి నగర్ రోడ్, సాగర్ రోడ్, చైతన్యనగర్, ఫేజ్-2, రోడ్ నం.4, హైదరాబాద్.
Native Place:తిరుగండ్లపల్లి (గ్రా), మర్రిగూడ (మం), నల్గొండ (జి)

వధువు కావలెను
★రెడ్డి: (Now in Hyd) 30/ 5'10"/ BE/ MS/ Australia/PR/120K/12 Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బర్కత్‌పుర.
★రెడ్డి: 30/ 5'8"/ BE/ MS/ USA/ 12LP/A/Hyd/ 50 Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్. Ph No. 9246573006.
★రెడ్డి: 30/ 5'9"/ BE/ 15 LP/A/ 16 Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బర్కత్‌పుర. Ph No. 9246573006.
★రెడ్డి: 29/ 5'10"/ BE/ 10LP/A/ 5 Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్. Ph No. 9246573006.
★రెడ్డి: 33/ 5'8"/ B.Sc/ M.Sc/ 6LP/A/ 10 Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బర్కత్‌పుర. Ph No. 9246573006.
★రెడ్డి: 30/ 5'7"/ B.Sc/ MCA/ 16LP/A/ Hyd/ 3 Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్. Ph No. 9246573006.
★రెడ్డి: 29/ 6'0"/ MBBS/ MD/ Paediatrics/ 25 Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బర్కత్‌పుర. Ph No. 9246573006.
★రెడ్డి: 28/ 5'7"/ B.Pharmacy/ M.Pharmacy/ 5LP/A/ 3 Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్. Ph No. 9246573006.
★రెడ్డి: రెండో పెళ్లి: 45/ 5'10"/ MBA/ Govt. Job/ 9LP/A/ 2 Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బర్కత్‌పుర. Ph No. 9246573006.
★రెడ్డి: రెండో పెళ్లి: 32/ 5'11"/ BE/ MS/ USA/ 105K/ Citizen/ 6 Cr వరుడికి తెలంగాణ వధువు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్. Ph No. 9246573006.


వరుడు కావలెను
★రెడ్డి : 25/ 5'5" / BE/ 3 LP/A/ 2 Cr వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బర్కత్‌పుర. Ph No. 9246573006.
★రెడ్డి : 27/ 5'4" / BArch/ 6LP/A/ 2 Cr వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్. Ph No. 9246573006.
★రెడ్డి : 26/ 5'5" / BE/ 9LP/A/ 1 Cr వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్. Ph No. 9246573006.
★రెడ్డి : 27/ 5'8" / BE/ 3LP/A/ 50L వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బర్కత్‌పుర. Ph No. 9246573006.
★రెడ్డి : 26/ 5'2" / BE/ 6LP/A/ 1 Cr వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్. Ph No. 9246573006.
★రెడ్డి : 26/ 5'6" / BE/ 6LP/A/ 2 Cr వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బర్కత్‌పుర. Ph No. 9246573006.
★రెడ్డి : 25/ 5'2" / MBBS/ Steps Prepared/ 1 Cr వధువుకి తెలంగాణ USA వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్. Ph No. 9246573006.
★రెడ్డి : 28/ 5'4" / B.Sc/ M.Sc/ 3LP/A/ 50L వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బర్కత్‌పుర. Ph No. 9246573006.
★రెడ్డి : 26/ 5'4" / BE/ 5LP/A/3 Cr వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్. Ph No. 9246573006.
★రెడ్డి : రెండవపెళ్లి: 30/ 5'3" / B.Com/ MBA/ 3LP/A/50L వధువుకి తెలంగాణ వరుడు కావలెను. సంప్ర|| కీసరి మోహన్ రెడ్డి, బర్కత్‌పుర. Ph No. 9246573006.


కళ్యాణ వేదికలు

★T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D. Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273
★శ్రీకృష్ణ కొమురెల్లి మ్యారేజ్ బ్యూరో ప్రత్యేకంగా యాదవులకు, కురుమలకు, లేట్, 2వ & ఇతర కులముల సంబంధాలు చూడబడును. సంప్ర|| రాంగోపాల్‌'X' రోడ్స్, Hyd. 9701552985. Mail ID:avula.ramulu@yahoo.com
★రజక మ్యారేజ్ బ్యూరో: Drs., Engrs., A.E., Bank, J.T.O., Teachers, USA, Kamala Pandu, New Bowenpally, Sec-bad-11. kp.rajaka@gmail.com. Ph: 9676673789, 9949871493.
★కేవలం మేరు(దర్జి) కులస్థులకు మాత్రమే చూడబడే ఏకైక సంస్థ. మొదటి, 2వ లేటు మ్యారేజెస్‌కై Dr., Engg., Govt సంబంధాలు కలవు. Ph: 9494252545.
★SC మ్యారేజ్ బ్యూరో:మాల, మాదిగ & క్రిస్టియన్ మరియు 2వ సంబంధాలు చూపబడును. ECIL, హైదరాబాద్-62. Cont: 9440883866, 7032117247.
★జై ముదిరాజ్ – జై జై ముదిరాజ్. ముదిరాజ్ కులములకు ప్రత్యేకం. Engrs/S.W/Banks/ MS పెళ్లి సంబంధముల కొరకై సంప్రదించండి Ph: 9848057130, 9247563192
★కేవలం ''ముదిరాజ్'' తెలంగాణ అన్ని జిల్లాలలోని 1వ, 2వ, లేట్, Govt. Jobs, Software Jobs, దేశ, విదేశీ సంబంధాలకై సంప్ర. 9948270986.
★గౌడ మ్యారేజ్ బ్యూరో:Hyd 10సం|| అనుభవం గౌడ కులస్తులకు మాత్రమే. మీ అమ్మాయి/ అబ్బాయి.డాక్టర్స్/ఇంజినీర్స్/NRI/బిజినెస్/Pvt జాబ్స్ పెళ్ళి సంబంధాలకై సంప్ర: 9440454842


వధువు కావలెను

★పద్మశాలి: కుల కట్న ప్రసక్తి లేదు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు 44 వయస్సు, 4.7 ఎత్తు, ఒక పాప కలిగిన వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా సరే. డైరెక్ట్‌గా కన్సల్టెంట్ చేయవచ్చు. ఫోన్:8522889018
★ మేరు (దర్జి) : 2వ, 37Y, 5'3", ప్రభుత్వ టీచరు, హైదరాబాద్‌లో సొంత ఇల్లు కట్న ప్రసక్తి లేదు. వయస్సు 25 నుండి 32 సం||లు వధువు కావలెను. Ph: 8801491731.
★గంగపుత్ర, బేస్త: Age: 29, Ht: 5'.10", MBA, Business, 30,000/-PM వరునికి తగిన వధువు కావలెను. Direct సంప్రదించవలేయును. సెల్: 8179613892.
★రెడ్డి/37/Govt/60,000PM/వరునికి మొదటి సంబంధం రెడ్డి వధువు కావలెను, కట్న ప్రసక్తి లేదు, నో బ్రోకర్స్, డైరెక్ట్ కాంటాక్ట్ సెల్: 8106891549


వరుడు కావలెను

★ గౌడ్స్:విడో(1989) (Age:28), H:5'4" ఫెయిర్ M.Sc. (Organic Chemistry) B.Ed, (Physical Science) Pvt. Job-JL Chemistry, Salary 12,000/- Note: నో బ్రోకర్స్. Cont: 9542763198
★కేవలం కులపట్టింపులేని వారికి మాత్రమే. వ:57 సం. విడో 2nd మ్యారేజ్ ఆర్థికంగా స్థిరపడిన వధువుకి వరుడు కావలెను. ఇల్లరికం ఐనా OK. వ: లిమిట్ 58-65 సం. పెన్షనర్స్ కూడా సంప్ర:అర్జెంటుగా కావలెను. 7396570769
★ముస్లిం వివాహ వేదిక:అందమైన అమ్మాయి MBBS Govt. డాక్టర్, 24/5.4 కొరకు MBBSఅబ్బాయికావలెను. వివిధ సంబంధాల కోసం MML-Nalgonda, సెల్: 9948855612
★SC మాల/డైవర్సీ/33/KGBV టీచర్ పిల్లలు లేని వధువుకి Govt / Bussiness/ ప్రైవేట్ ఎంప్లాయ్ కావలెను, డైరెక్ట్‌సెల్: 9059799760, 9440967387

గమనిక: "కళ్యాణమస్తు" ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటన దారులకు సంబంధించిన హామీలకు పత్రిక బాధ్యత వహించదు. ప్రకటనల అన్ని విషయాలలో వధూ వరులు, పెండ్లి పెద్దలే నిర్ణయాలు తీసుకోవాలి. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

4 లైన్ల ప్రకటనకు 400/-
ప్రతి అదనపు లైనుకు 100/-
కళ్యాణమస్తు
8-2-603/1/7, 8, 9, Krishnapuram, Road. No.10 ,Banjara Hills, Hyderabad - 500034.
8096677819

www.avinashreddy.com
రెడ్డి వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి:
690, RoadNo.3, BanjaraHills, Hyd.
Tuesday Holiday, Timings: 10 AM to 5 PM.
avinash11818@gmail.com
9848011818
9393311818

వధువు కావలెను
★Reddy BE, MS, 24, 5' 11" 90K, USA, H1, Rich. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★Reddy H1, BE,MS, USA, 27, 5'11" SWE, Handsome. Cont: Road-3, BanjaraHills, Hyd.93933 11818. www.avinashreddy.com
★ Reddy MicroSoft, 28, 6', BE, 30 L P/A, Handsome Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

వరుడు కావలెను
★Reddy BE(NIT), 25, 5' 5" USA, Rich, Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★Reddy BE, 23, 5' 1", SWE, Hyderabad, Fair Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★Reddy BE,MBA, 28, 5' 4", SWE, 90 K, USA. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
అమెరికా వివాహ సంబంధాలకు సంప్రదించండి
690, Road No-3, BanjaraHills
(TV 9: Opp: Colony)
HYDERABAD
D.V. Koti Reddy
9848011818
9393311818

★ Reddy BE (IIT), MTech (IIT), 28, 5' 6" 20 L P/A, SWE. Cont: Road - 3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★REDDY BE, 29, 6', 100 K, SWE,10 CRORES. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy MPT, 34, 6' Doctor, Hyd, Handsome. Cont: Road- 3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com.
★ REDDY BS, 26, 5' 10", 105 K, USA, HANDSOME. Cont: Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy MS, 25, 5' 3", 4 Crores, Hyd. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy BE, 23, 5' 7", 9.35 L P/A, 6 Crores Fair & Slim. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy BE, 24, 5' 1" , IBM, Rich Family, Fair. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy BE, MTech, 24, 5' 6", HR, Fair & Slim. Cont: Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥
రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, abroad Matches Fast Settlement: (For Reddy's Only) cont: K.C. Reddy, Address: 106, A.K. Enclave, Phase-II, 8-2-350, Road No.3, Banjara Hills (Near A.P.Furniture Mall), Hyderabad. Ph:9849321309 / 9347807015
Email: kcreddy43@gmail.com

వధువు కావలెను
★Reddy/ Business/ B.Tech/MBA *32/ 6'/ 40Cr *30/ 5'10"/ 100Cr *29/ 5'8"/ 225Cr *27/ 5'8/ 200Cr *30/ 5'10"/ 300Cr *28/ 6'/ 200Cr *29/ 5'10"/ 200Cr *Cont: K.C.Reddy-Ph:9849321309
★Reddy/ Business/ B.Tech/26/5'6"/120Cr *27/ 5'9"/ 70Cr *34/ 5'7"/ 100Cr *25/ 5'9/ 30Cr *33/ 5'5"/ 60Cr *30 /5'10"/ 50Cr *40/ 6'/ 100Cr *Cont: K.C.Reddy, Hyd-Ph:9849321309
★Reddy/ B.Tech/ MS/H1/USA *28/ 5'11'/ 60Cr *33/ 5'10"/ 70Cr *25/ 5'6"/ 30Cr *30/ 5'11'/ 30Cr *29/5'7"/70Cr *27/ 5'8"/ 30Cr *Cont: K.C.Reddy-Hyd. Ph:9849321309/ 9347807015.
★Reddy/ B.Tech(IIT) BITS/ MS/ USA H1*31/6'/ 150/30Cr *31/ 5'11"/105K/ 4Cr *27/5'10"/ 25Cr *India *29/ 5'9"/ 16K/yr *30/ 5'10"/ 21 L yr *K.C.Reddy - Hyd. Ph:9849321309
★Reddy/ Divorcee *USA/ 38/ 5'8"/ 30Cr *42/ 5'10"/10Cr *India *B.Tech/ 37/ 5'9"/60 Cr *34/ 6' MDS/41/ 5'11'/10Cr *Cont K.C.Reddy - Hyd. Ph: 9849321309/ 9347807015
★Reddy/ MBBS/ MS (Sur) both Parents- Doc/ 28/5'11/ V.Smart/ 50Cr. (Prop) *Cont: K.C.Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.
★Reddy/ MBBS/PG *28/6'/ 15Cr *29/ 5'10"/ DM/ 50Cr *30/5'7"/50Cr *30/6'/25Cr *27/ 6'/ 50Cr* 28/5'9"/25Cr* 29/5'8"/50Cr * Cont: K.C.Reddy-Hyd. Ph:9849321309/9347807015.
★Reddy/MBBS/ Res-Doc-USA *27/ 6'/ 50Cr *35/5'6"/50Cr *30/6' *30/5'7" *29/5'7" *30/5'7" *26/5'7" * Cont: K.C.Reddy-Hyd.Ph:9849321309/ 9347807015.
★Reddy/Australia, *B.Tech/ MS/ Citizen/ 28/5'9"/30Cr *PR/30/5'8"/25Cr/ 6L/Rents*Cont: K.C.Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015.
★Reddy/B.Tech/MS/ H1/ USA* 29/ 5'7"/ 150K/ 70Cr *27/5'8"/100K/ 30Cr *31/ 6'/ 150K/ 30Cr *28/5'11"/60Cr *Cont: K.C.Reddy-Hyd. Ph:9849321309/9347807015.

వరుడు కావలెను
★Reddy/ B.Tech/ 29/ 5'6"/ 200Cr *27/ 5'3"/ 50Cr *27/5'7"/ 50Cr *27/ 5'6"/ 100Cr *30/5'4"/ 70cr *5' 2 1/2"/100Cr. *Cont K.C.Reddy - Bureau - Hyd - Ph:9849321309
★Reddy/ MBBS/ PG/ 27/5'7"/100Cr *28/5'5"/ 50Cr *22/5'5"/15Cr *28/5'7"/25Cr *USA/25/ 5'7"/50Cr *25/5'5"/120Cr *DDS/29/5'3"/100Cr *Cont K.C.Reddy - Bureau - Hyd - Ph:9849321309
★Reddy/ B.Tech/ MS/H1/USA *IIT/BITS/ 25/5'7"/ 30Cr *26/5'2"/ 5Cr *26/5'6"/10Cr *25/5'4"/3Cr *26/5'2"/20Cr *26/5'5"/ *Cont K.C.Reddy - Hyd - Ph:9849321309/ 9347807015
★Reddy/ US-CITIZEN/GC *26/5'6" *MS 30Cr/5'2" *22/ 5'6" *Doc/25/ 5'5"/ 120Cr *28/ 5'5"/ 25Cr *28/5'5"/ 10Cr *29/5'6" *30/5'2"/ *Cont K.C.Reddy - Hyd - Ph:9849321309
★Reddy/ B.Tech/ MS/H/USA/RICH *24/ 5'4'/ 10Cr *27/ 5'4"/ 30Cr *24/5'5"/ 10Cr *25/ 5'6"/ 60Cr *28/5'5"/ 20Cr *Cont K.C.Reddy - Hyd - Ph: 9849321309/9347807015
★Reddy/ B.Tech/RICH *27/ 5'5'/ 40Cr *27/ 5'5"/ 25Cr *27/5'6"/ 25Cr *27/ 5'3"/ 20Cr *27/5'3"/ 30Cr * 28/5'5"/10Cr *25/5'1"/ 20Cr *33/5'7"/20Cr *Cont K.C.Reddy - Hyd - Ph: 9849321309
★Reddy/ Most Beautiful *B.Tech/26/ 5'4"/6Cr *25/5'5"/ 20Cr * 25/ 5'5"/10 Cr *25/ 5'5"/ 5Cr *27/5'5"/ 20Cr *27/ 5'3"/20Cr *25/ 5'7"/30Cr *Cont K.C.Reddy - Hyd - Ph: 9849321309
★Reddy/ IAS/28/5'5" *28/5'3"/ Cont. K.C.Reddy -Marriage bureau - Road No- 3, Banjarahills- Hyd- Ph: 9849321309/ 9347807015.
★Reddy/ (CHRISTIAN) B.Tech/24/ 5'5'/ 15Cr *25/5'7"/ 30Cr *29/5'6"/5Cr *25/5'6"/ 10Cr *Cont. K.C.Reddy -Mar- Bureau-Hyd- Ph: 9849321309/ 9347807015
★Reddy/ (DIVORCEE) B.Tech/USA/ 27/ 5'2'/ 4Cr *30/5'6"/ 4Cr *34/5'3"/10Cr *31/5'5" *36/5'2"/ Indica * 28/5'5"/5Cr *36/5'7"/130 K/M *30/5' 2 1/2/ 10Cr *Cont. K.C.Reddy Ph: 9347807015


REDDY MARRIAGE BUREAU
పరిచయం మా వంతు పరిశీలన మీ వంతు
అందమైన రెడ్డి వధూవరులకు సంప్రదించండి
M. Yadagiri Reddy
Plot No. 34, Above:Canara Bank, Phase-I, Ganesh Temple Road, Vanasthalipuram, Hyderabad-70. E-mail: myreddy54@gmail.com
040-24021085, 9985199188

జై విశ్వకర్మ | జై జై విశ్వకర్మ
శ్రీ విరాట్ మ్యాట్రిమోని
విశ్వబ్రాహ్మణ వివాహ వేదిక
మీరు మెచ్చిన మీకు నచ్చిన చక్కని సాంప్రదాయ వివాహ సంబంధాల ప్రత్యేక సంస్థ
040-32531235, 9063720789
www.sriviratmatrimony.com

కుమ్మర కళ్యాణ వేదిక
కుమ్మరి కులస్తుల పెళ్లి సంబంధాల కోసం సంప్రదించండి
దేవరుప్పల యాదగిరి కుమ్మర
బడంగ్‌పేట్, హైదరాబాద్ జిల్లా
Cell: 9640972206

పద్మశాలి కుల బాంధవులకు శుభవార్త!!!
స్థాపితం: 1986 నుండి నామ మాత్రపు ఫీజుతో సేవలందిస్తున్న సంస్థ వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు వారి ఆధ్వర్యములో **పద్మశాలి పరిణయ పరిచయ వేదికను ది: 27-08-2017 ఆదివారం** రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఏర్పాటు చేస్తున్నారు. కావున వివాహ సంబంధాలు కావాల్సినవారు తప్పక విచ్చేయగలరు.
సంప్ర: పద్మశాలి భవన్, నారాయణగూడ, హైదరాబాద్
www.padmashaliindia.com, info@padmashaliindia.com
Ph: 040-24765557, 24765558, 24765559

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి.
H.O : తార్నాక హుడా కాంప్లెక్స్,
srisowbhagya.hyd@gmail.com,
Konala Bhagyalakshmi Reddy, M.A.
Ex. Vice-President:
Telangana Marriage Links.
Cell: 9246960888,9030315599.



వధువు కావలెను
★కాపు : 25Yrs, 5'9", M.Tech, S/W/E, 12 Lakhs PA వరునికి వధువు కావలెను. 9248064777.
★మున్నూరుకాపు : 30Yrs, 5'5", MBA, S/W/E, 95,000/- PM వరునికి వధువు కావలెను. 9246960888.
★పద్మశాలి : 26Yrs, 5'7", M.Tech(IIT), S/W/E, 16 Lakhs PA వరునికి వధువు కావలెను. 9030315599.
★గౌడ్స్ : 30Yrs, 5'6", MCA, Govt, Job, 40,000 PM వరునికి వధువు కావలెను. 9248064777.
★ముదిరాజ్ : 29Yrs, 5'6", B.Tech, S/W/E, 80,000 PM వరునికి వధువు కావలెను. 9246960888.
★గంగపుత్ర : 28Yrs, 5'8", B.Tech, S/W/E, 10 Lakhs PA వరునికి వధువు కావలెను. 9030315599.
★విశ్వబ్రాహ్మణ : 25Yrs, 5'11", B.Tech, S/W/E, 11.5 Lakhs PA వరునికి వధువు కావలెను. 9248064777.
★నాయీబ్రాహ్మణ : 30Yrs, 6Ft, MS, (UK), Manager, 70,000 PM వరునికి వధువు కావలెను. 9246960888.
★హిందూమాల : 28Yrs, 5'9", B.Tech, MBA, 12 Lakhs PA వరునికి వధువు కావలెను. 9030315599.
★హిందూమాదిగ : 26Yrs, 5'8", MBA, Manager, 12 Lakhs PA వరునికి వధువు కావలెను. 9248064777.

వరుడు కావలెను
★కాపు : 27Yrs, 5'4", B.Tech, S/W/E, 6.6 Lakhs PA వధువుకు వరుడు కావలెను. 9246960888.
★మున్నూరుకాపు : 23Yrs, 5'6", M.Tech, S/W/E, 7 Lakhs PA వధువుకు వరుడు కావలెను. 9248064777.
★పద్మశాలి : 25Yrs, 5'2", B.Tech, S/W/E, 8.5 Lakhs PA వధువుకు వరుడు కావలెను. 9030315599.
★గౌడ్స్ : 27Yrs, 5'3", M.Tech, S/W/E, 15,000 PM వధువుకు వరుడు కావలెను. 9246960888.
★ముదిరాజ్ : 29Yrs, 5'4", M.Sc, M.Ed., Lecturer, 20,000 PM వధువుకు వరుడు కావలెను. 9248064777.
★గంగపుత్ర : 23Yrs, 5'2", B.Tech, Govt. Job, 50,000 PM వధువుకు వరుడు కావలెను. 9030315599.
★విశ్వబ్రాహ్మణ : 24Yrs, 5'2", B.Tech, S/W/E, 4 Lakhs PA వధువుకు వరుడు కావలెను. 9246960888.
★నాయీబ్రాహ్మణ : 28Yrs, 5'6", M.Com, Consultant, 3.5 Lakhs PA వధువుకు వరుడు కావలెను. 9248064777.
★హిందూమాల : 25Yrs, 5'5", B.Tech, S/W/E, 35,000 PM వధువుకు వరుడు కావలెను. 9030315599.
★మాదిగ క్రిస్టియన్ : 24Yrs, 5'4", Degree వధువుకు వరుడు కావలెను. 9246960888.

స్వప్న వివాహ వేదిక (మాదిగ ప్రత్యేకత)
★ గణేష్ టెంపుల్, సికింద్రాబాద్ స్టేషన్,
Cell No.: 9392897111,
(Email: snvivahavedica@gmail.com)
Time: 10 am to 7pm Tuesday Holiday
కేవలం మాదిగ దేశ, విదేశ, మొదటి, లేటు, 2వ, డాక్టర్స్, ఇంజనీర్స్, MBA, PG, డిగ్రీ & అన్ని తరగతుల వారికి వివాహ సంబంధాలు త్వరగా కుదర్చగల నమ్మకమైన సంస్థ 'స్వప్న వివాహ వేదిక'.



వధువు కావలెను
★మాదిగ: 1990, 5'6", కలర్ Fair IIT మద్రాస్ IIM, Ilyear గల వరునికి MBBS, MD IIM గల వధువు కావలెను. 9392897111/ 7032568011(WAP).
★మాదిగ: 1994, 5'8", కలర్ M.Fair Q: డిగ్రీ Job Pvt Emp జీతం: 15,000 P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9392897111/ 7032568011(WAP).
★మాదిగ: 1987, 5'8", కలర్ Fair Q: MBA (IIT Bombay) Job SWE జీతం: 17LK P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9392897111/ 7032568011(WAP).
★మాదిగ: 1987, 5'5", కలర్ Fair Q: MBBS, PG IInd Year MD గల వరునికి తగిన వధువు కావలెను. 9392897111/ 7032568011(WAP).
★మాదిగ: 1987, 5'7", Fair Q: MBBS, Job Medical Officer in (Railways) జీతం: 90K P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9392897111/ 7032568011(WAP).
★మాదిగ: 1989, 5'11", కలర్ Fair Q: MBBS, Job Medical Officer in Air India LTD. జీతం: 65,000 P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9392897111/ 7032568011(WAP).
★మాదిగ: 1984, 5'11", కలర్ Fair Q: MBBS, DNB (Anesthesia) Job Doctor జీతం: 1,20,000 P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9392897111/ 7032568011(WAP).
★మాదిగ: 1985, 5'9", కలర్ Fair Q: DIploma & Degree Job Business జీతం: 50,000 P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9392897111/ 7032568011(WAP)
★మాదిగ 2వ సంబంధం: 1987, 5'3", కలర్ M.Fair Q: Degree Job PVt Emp జీతం: 15,000 P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9392897111/ 7032568011(WAP)
★మాదిగ 2వ సంబంధం: 1980, 5'8", కలర్ Fair Q: MA Job Govt Emp జీతం: 30,000 P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9392897111/ 7032568011(WAP)

వరుడు కావలెను
★మాదిగ: 1992, 5'2", కలర్ M. Fair Q: B.Tech (Civil) M.Tech Net Job Asst Exe Engineer R.W.S & S జీతం: 60,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9392897111/ 7032568011(WAP).
★మాదిగ: 1990, 5'6", కలర్ Fair Q: M.B.B.S MD 1st Year గల వధువుకి తగిన వరుడు కావలెను. 9392897111 / 7032568011(WAP).
★మాదిగ: 1991, 5'3", కలర్ Fair Q: MBBS గల వధువుకి తగిన వరుడు కావలెను. 9392897111/ 7032568011(WAP).
★మాదిగ: 1988, 5'2", కలర్ Fair Q: BDS, MDS గల వధువుకి తగిన వరుడు కావలెను. 9392897111/ 7032568011(WAP).
★మాదిగ: 1991, 5'1", కలర్ Fair Q: B.Tech, IIT Job M.Tech, IIT Job SWE జీతం 10LK P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9392897111/ 7032568011(WAP)
★మాదిగ: 1989, 5'3", కలర్ Fair Q: B.E, M.B.A, IIM Job SWE జీతం 12LK P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9392897111/ 7032568011(WAP)
★మాదిగ: 1991, 5'4", కలర్ Fair Q: M.Tech (PE) Job Asst Professor జీతం 20,000 P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9392897111/ 7032568011(WAP)
★మాదిగ: 1985, 5'7", కలర్ V.Fair Q: B.Tech, ECE Job SWE జీతం 30,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9392897111/ 7032568011(WAP)
★మాదిగ: 1984, 5'4", కలర్ Fair Q: M.Com, Job PVT Emp జీతం 15,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9392897111/ 7032568011(WAP)
★మాదిగ: 1980, 5'2", కలర్ Fair Q: MA. Job UDC at Eme in Govt Emp జీతం 40,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9392897111/ 7032568011(WAP)

www.prabhakarreddymatrimony.com

FREE REGISTRATION, ALL CASTES 1ST, 2ND లేట్ మ్యారేజ్
Email: prabhakarpinnama@gmail.com
Branches: 31 అన్ని జిల్లా కేంద్రాలలో మ్యారేజ్ బ్యూరో నిర్వహించుటకు ఆశక్తి ఉన్నవారు సంప్రదించగలరు.
Contact No: 9391198332, Whats App: 9059430595

వధువు కావలెను
★రెడ్డి డైవర్సీ: 33Y/5'9"/Fair, B.Tech, MBA, SWE-USA, 80K, అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595.
★రెడ్డి డైవర్సీ: 30Y/5'8"/Fair, B.Tech, MBA, SWE-USA, 100K, వెల్‌సెటిల్డ్ అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595.
★రెడ్డి డైవర్సీ: 29Y/5'8"/Fair, MBA, MNC - Emp & 6lac P/A, వెల్‌సెటిల్డ్ అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★పద్మశాలి డైవర్సీ: 33Y/ 5'9"/ Fair, MBBS, MS (Ortho) Doctor 25 Crores ఆస్తి గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★క్షత్రియ డైవర్సీ : 35Y/ 5'7"/ Fair, Intermediate Govt Emp 20,000/- P/M అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595.
★పద్మశాలి డైవర్సీ: 37Y/ 5'7"/ Fair, MCA, MBA, Business 1లక్ష P/M అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★వెలమ డైవర్సీ: 34Y/ 5'8"/ Fair, B.Tech/MBA SWE 1లక్ష P/M 3కోట్ల ఆస్తిగల అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★వైశ్య డైవర్సీ: 28Y/ 5'8"/ Fair, BE (ECE)- SWE 70,000/- P/M 5కోట్ల ఆస్తిగల అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★బలిజ డైవర్సీ: 37Y/ 5'6"/ Fair, Degree Business 50,000/- P/M అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★రెడ్డి డైవర్సీ: 39Y/ 5'8"/ Fair, M.Sc, BEd, Govt Teacher 54,000/- వెల్‌సెటిల్డ్ అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★మాదిగ డైవర్సీ: 30Y/ 5'7"/ Fair, MBA, Bank Emp, 30,000/- P/M అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★కమ్మ లేట్ మ్యారేజ్: 39Y/ 5'8"/ Fair, Intermediate Pvt Emp/- 20,000/-P/M 10లక్షల ఆస్తి గల అబ్బాయికి 1వ 2వ అమ్మాయి కావలెను. 9059430595
★పద్మశాలి డైవర్సీ కుల పట్టింపులేదు: 33Y/ 5'9"/ Fair, MBBS, MS (Ortho) Doctor 25లక్షల ఆస్తి గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★మున్నూరుకాపు డైవర్సీ: 32Y/ 5'7"/ Fair, B.Sc, MNC Emp/- 3.5 Lac P/A అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★గౌడ్‌లేట్ మ్యారేజ్: 37Y/ 5'6"/ Fair, PG, BEd, Sarpanch 20,000/-P/M 1కోటి ఆస్తి గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★మాల లేట్ మ్యారేజ్: 31Y/ 5'7"/ Fair, Masters Govt Emp 60,000/- వెల్‌సెటిల్డ్ అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★రెడ్డి డైవర్సీ: 31Y/ 5'9"/ Fair, B.Tech -SWE -ENG USA 80K గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★రెడ్డి డైవర్సీ: 30Y/ 5'8"/ Fair, MBA, -Pvt Bank Emp 40,000/- PM గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★రెడ్డి డైవర్సీ: 45Y/ 5'9"/ Fair, MBA, Central Govt Emp 80,000/- PM గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595
★పద్మశాలి డైవర్సీ: 32Y/ 5'9"/ Fair, MBBS, MS (Ortho) 25కోట్ల ఆస్తి గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 9059430595

వరుడు కావలెను
★రెడ్డి: 29Y/ 5'5"/ Fair, B.Tech MS -USA, SWE-USA, డైవర్సీ అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332.
★రెడ్డి డైవర్సీ: 32Y/ 5'4"/ Fair, B.Tech SWE -Australia అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★రెడ్డి డైవర్సీ: 30Y/ 5'7"/ Fair, MCA, SWE - Cap Gemini 6Lac P/A అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★రెడ్డి డైవర్సీ: 27Y/ 5'4"/ Fair, B.Tech (IT) SWE Hyd అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★కాపు డైవర్సీ: 37Y/ 5'3"/ Fair, PGDCP, SWE-USA, 100K వెల్‌సెటిల్డ్ అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★వెలమ డైవర్సీ: 32Y/ 5'3"/ Fair, MBA, MNC, EMP 30,000/- P/M అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★గంగపుత డైవర్సీ: 26Y/ 5'4"/ Fair, MBA, Pvt Emp/- 20,000/- P/M అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★గౌడ డైవర్సీ: 31Y/ 5'5"/ Fair, B.Sc, Pvt Emp/- అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★రెడ్డి డైవర్సీ: 35Y/ 5'2"/ Fair, MBBS, Medical Officer అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★బ్రాహ్మణ్ డైవర్సీ: 32Y/ 5'4"/ Fair, B.Tech, MS-USA SWE, 5Laks Own house అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★పద్మశాలి డైవర్సీ: 30Y/ 5'3"/ Fair, Degree Pvt Emp 10,000/- P/M అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★పద్మశాలి డైవర్సీ: 25Y/5'4"/ Fair, Degree Pvt Emp 10,000/- P/M అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★కమ్మ డైవర్సీ: 33Y/ 5'4"/ Fair, B.Tech IT SWE-USA, అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★మాదిగ డైవర్సీ: 29Y/ 5'3"/ Fair, MCA, MNC, Emp/- 10,000/- P/M అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★మాల డైవర్సీ: 26Y/ 5'2"/ Fair, Degree, Pvt, Emp/- 10,000/- P/M అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★వెలమ డైవర్సీ: 29Y/ 5'2"/ Fair, M.Phamacy, Job Hyd, 35లక్షల ఆస్తి గల అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★రెడ్డి లేట్ మ్యారేజ్: 40Y/ 5'4"/ Fair, MSc (Maths) SWE -USA, USA-H1B -110K గల అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★రెడ్డి డైవర్సీ: 33Y/ 5'4"/ Fair, B.Tech- MS SWE - Hyd. అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★రెడ్డి డైవర్సీ: 31Y/ 5'2"/ Fair, BE, MBA, MNC -Emp గల అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332
★వెలమాస్ డైవర్సీ: 29Y/ 5'5"/ Fair, B.Tech (IT) SWE Engineer అమ్మాయికి అబ్బాయి కావలెను. 9391198332

అక్టోబర్‌కల్లా సరికొత్త వ్యూహం

మూర్తితో సత్సంబంధాలు ■ కొత్త సీఈవో నియామకం

పాలనా ప్రమాణాల పటిష్టం ■ సంస్థ భవిష్యత్‌కు స్థిరత్వం

ఇన్ఫోసిస్ కొత్త చైర్మన్‌గా నీలేకని ప్రాధాన్యాలు



ఇన్ఫోసిస్ కొత్త చైర్మన్ నందన్ నీలేకనితో బోర్డు సభ్యులు రవి వెంకటేశన్, డీఎన్ ప్రహ్లాద్, సీఈవో ప్రవీణ్‌రావు, సీఎఫ్‌వో రంగనాథ్

బెంగళూరు, ఆగస్టు 26: ఇన్ఫోసిస్ కొత్త చైర్మన్‌గా నియమితులైన నందన్ నీలేకని.. ఇన్వెస్టర్లు, ఉద్యోగులతో సంస్థ భవిష్యత్‌పై నెలకొన్న ఆందోళనలు తగ్గించే ప్రయత్నం చేశారు. సంస్థలో కార్పొరేట్ గవర్నెన్స్ (పాలనా ప్రమాణాలు) పటిష్టపర్చడంతోపాటు వ్యాపార స్థిరత్వం కోసం కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాదు, సహ వ్యవస్థాపకులు ఎన్‌ఆర్ నారాయణమూర్తికి, బోర్డుకు మధ్య మళ్లీ సత్సంబంధాలు కొనసాగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. విశాల్ సిక్కా స్థానంలో సంస్థకు కొత్త సీఈవోను వెతుకడం తన ప్రధాన ఎజెండా అని శుక్రవారం బెంగళూరులోని ఇన్ఫోసిస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. అంతకుముందు కాన్ఫరెన్స్ కాల్స్ ద్వారా ఇన్వెస్టర్లతో మాట్లాడిన నీలేకని.. మధ్యలో జరిగిన బోర్డు సమావేశానికి సైతం అధ్యక్షత వహించారు. ఆ తర్వాత కంపెనీ బోర్డు.. మూర్తితో నెలకొన్న అభిప్రాయభేదాలు దురదృష్టకర పరిణామమని స్టేట్‌మెంట్ జారీ చేసింది.

26 ఎంట్రీ.. 62లో రీఎంట్రీ!

నందన్ నీలేకని ఇన్ఫోసిస్‌లో చేరినప్పుడు ఆయన వయసు 26 ఏండ్లు. పునరాగమనం 62 ఏండ్ల వయసులో జరిగింది. 26 అంకెను తిప్పి చదివితే 62. తన జీవితం గడిచిన 36 ఏండ్లలో పూర్తి గుండ్రంగా తిరిగిందని నీలేకని స్వయంగా ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

బోర్డు పాలనా ప్రమాణాలను పటిష్టపర్చేందుకు దీర్ఘకాలిక వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్లు నీలేకని తెలిపారు. ఇందుకోసం తగిన ప్రతిపాదనలతో అక్టోబర్‌కల్లా బోర్డు నివేదిక సిద్ధం చేయాలని నామినేషన్స్ కమిటీని ఆయన కోరారు. అంతేకాదు, సంస్థ వ్యాపార వ్యూహాన్ని సైతం పునసమీక్షించి అక్టోబర్‌లో భవిష్యత్ వ్యూహాన్ని ప్రకటిస్తామన్నారు. అయితే, 2021కల్లా సంస్థ ఆదాయాన్ని 2,000 కోట్ల డాలర్ల స్థాయికి పెంచాలన్న మాజీ సీఈవో లక్ష్యం సంగతేంటన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చేందుకు నీలేకని నిరాకరించారు. మొత్తంగా సరికొత్త వ్యూహాన్ని సిద్ధం చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిణామాలకు అనుగుణంగా కొత్త వ్యూహాన్ని నిర్దేశించనున్నట్లు ఆయన సంకేతాలిచ్చారు. కంపెనీలో పాలనా ప్రమాణాలు దిగజారాయన్న మూర్తి ఆరోపణలపై నీలేకని స్పందిస్తూ.. ఇందుకు సంబంధించిన దర్యాప్తు నివేదికలన్నింటినీ తానే స్వయంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే, మూర్తి డిమాండ్ చేసినట్లుగా పనయా డీల్‌పై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన దర్యాప్తు రిపోర్టును బయటపెడుతారా అన్న ప్రశ్నకు మాత్రం నీలేకని సమాధానాన్ని దాటవేశారు.

నీలేకనిని చైర్మన్‌గా నియమించినట్లు గురువారం సంస్థ ప్రకటించింది. దాంతో అప్పటివరకు చైర్మన్‌గా పనిచేసిన ఆర్ శేషసాయి, కో-చైర్మన్ రవి వెంకటేశన్‌లు తమ పదవులకు రాజీనామా చేశారు. సహ చైర్మన్‌గా రాజీనామా చేసినప్పటికీ రవి వెంకటేశన్ మాత్రం స్వతంత్ర డైరెక్టర్‌గా కొనసాగుతారు. విశాల్ సిక్కా, జెఫ్రీ ఎస్ లెమ్యాన్, జాన్‌ఎచ్చెమెండీలు సైతం బోర్డు పదవులకు రాజీనామా చేశారు. గతవారంలోనే సిక్కా సీఈవో పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. నారాయణమూర్తితోపాటు ఇన్ఫోసిస్‌ను ప్రారంభించిన వారిలో నీలేకని ఒకరు. 2002 నుంచి 2007 వరకు ఆయన సంస్థ సీఈవోగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత కో-చైర్మన్‌గా వ్యవహరించారు. 2009లో ఆయన ఆధార్ ప్రాజెక్టుకు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు.

నీలేకనికి అభినందనల వెల్లువ

ఇన్ఫోసిస్‌కు చైర్మన్‌గా నియమితులైన నేపథ్యంలో నందన్ నీలేకనికి ఐటీ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌తోపాటు పలు కార్పొరేట్ ప్రముఖులు అభినందనలు తెలిపారు. అందులో టెక్‌మహీంద్రా ఎండీ, సీఈవో సీపీ గుర్నానీ, మహీంద్రా గ్రూపు ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, పర్సిస్టెంట్ సిస్టమ్స్ ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మృత్యుంజయ్ సింగ్ ఉన్నారు. ఇన్ఫోసిస్ మాజీ సీఈవో క్రిస్ గోపాలకృష్ణన్, మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ పాయ్ కూడా ఆయన నియామకాన్ని స్వాగతించారు.

సంస్థను గట్టెక్కించగలడు: మజుందార్‌షా

కొత్త చైర్మన్ నీలేకని సంస్థను ఇబ్బందుల్లో నుంచి గట్టెక్కించగలరన్న నమ్మకం ఉందని ఇన్ఫోసిస్ స్వతంత్ర డైరెక్టర్ కిరణ్ మజుందార్ షా ధీమా వ్యక్తంచేశారు. కొత్త సీఈవోను వెతికే నామినేషన్స్ కమిటీకి షానే అధ్యక్షత వహిస్తున్నారు.

హెచ్‌పీలో చేరట్లేదు: సిక్కా

ఇన్ఫోసిస్ నుంచి పూర్తిగా వైదొలిగిన నేపథ్యంలో విశాల్ సిక్కా హ్యూలెట్ పక్కార్డ్‌లో (హెచ్‌పీ) చేరుతారన్న ఊహాగానాలు మార్కెట్లో చక్కర్లు కొట్టాయి. అయితే, అందులో ఏమాత్రం నిజం లేదని సిక్కా కొట్టిపారేశారు. ఎవరో కావాలనే తనను ప్రతిసారి ఇరుకున పెట్టాలని చూస్తున్నారని అన్నారు. హెచ్‌పీలో చేరబోతున్నాన్న కథనం అవాస్తవం అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతానికి తన కుటుంబ సభ్యులతోనే సమయం గడపాలని అనుకుంటున్నట్లు సిక్కా తెలిపారు.

సీఈవో పదవి సైతం మాజీకేనా!?

కొత్త సీఈవో కోసం వెతుకుతున్న ఇన్ఫోసిస్.. గతంలో సంస్థలో కీలక పదవులు పోషించిన వారిపైనా దృష్టిసారించింది. ఈ పదవికి తగిన వ్యక్తికోసం ప్రస్తుతం సంస్థ ఇంటా, బయటా వెతుకుతున్నది. సమర్థుడైన వ్యక్తికోసం అంతర్జాతీయంగా చాలా విస్తృతంగా వెతుకనున్నట్లు నీలేకని ఇన్వెస్టర్లతో అన్నారు. సంస్థలో ప్రస్తుతం పనిచేస్తున్నవారు, బయటివారితోపాటు గతంలో సంస్థలో పనిచేసిన వారిలోనూ సమర్థుడైన వ్యక్తి ఎవరైనా ఉన్నారా అని అన్వేషించనున్నట్లు ఆయన తెలిపారు. సంస్థ తాత్కాలిక సీఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న సీవోవో యూబీ ప్రవీణ్ రావు, సీఎఫ్‌వో రంగనాథ్, డిప్యూటీ సీవోవో ఎస్ రవికుమార్, బీఎఫ్ఎస్ఐ హెడ్ మోహిత్ జోషి కొత్త సీఈవో పదవి రేసులో ఉన్నారు. పూర్వ ఉద్యోగుల విషయానికొస్తే.. మాజీ సీఎఫ్‌వోలు వీ బాలకృష్ణన్, మోహన్‌దాస్ పాయ్, మాజీ బోర్డు సభ్యులు అశోక్ వేమూరి, మాజీ ప్రెసిడెంట్ బీజీ శ్రీనివాస్‌లలోనూ ఎవరో ఒకరికి ఇన్ఫోసిస్ సీఈవో పదవి వరించే అవకాశాల్లేకపోలేవు.

త్వరలో నానో ఎలక్ట్రిక్ వెర్షన్!



కోల్‌కతా, ఆగస్టు 26: దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన నానో వినియోగదారులను ఆకట్టుకోలేకపోయింది. దీంతో అమ్మకాలు పడిపోయి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న సంస్థ ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా కంపెనీ సీవోవో సతీష్ బోర్వంకర్ మాట్లాడుతూ..నానో కారు విషయంలో ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించడం జరిగిందని, దీంట్లో భాగంగా ఎలక్ట్రిక్ వెర్షన్‌ను సైతం విడుదల చేసే అవకాశం కూడా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నానో ఉత్పత్తి ఆచరణయోగ్యం కావడం లేదన్నారు. సెంటిమెంట్ కారణంగా నానో ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేయడం లేదని, వాటాదారులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని ఆయన వెల్లడించారు. నానో కారును ఉత్పత్తి చేయడానికి గుజరాత్‌లోని సనందలో ఏర్పాటు చేసిన ప్లాంట్‌లో ప్రస్తుతం నెలకు వెయ్యి నానో కార్లు ఉత్పత్తి అవుతున్నాయి. సనంద ప్లాంట్లో ఉన్న అసెంబ్లింగ్ లైన్ లోనే నానో తోపాటు టియాగో, టైగర్‌లను ఉత్పత్తి చేస్తున్నట్లు భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఏర్పాటు చేసిన సమావేశంలో సతీష్ చెప్పారు. ఎస్‌యూవీ, కమర్షియల్ మార్కెట్లో ఒకప్పుడు సత్తా చాటిన సంస్థ ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. వచ్చే దీపావళి కంటే ముందుగానే మరో ఎస్‌యూవీని మార్కెట్లోకి విడుదల చేయాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

హోండా జాజ్‌లో సరికొత్త ఎడిషన్

గరిష్ఠ ధర రూ.8.82 లక్షలు



న్యూఢిల్లీ, ఆగస్టు 26: ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండాకార్స్.. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ జాజ్‌ను సరికొత్త ఎడిషన్‌గా మార్కెట్లోకి విడుదల చేసింది. ఢిల్లీ షోరూంలో ఈ కారు రూ.7.36 లక్షల నుంచి రూ.8.82 లక్షల మధ్యలో లభించనున్నది. పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని విడుదల చేసిన ఈ కారును అడ్వాన్స్ టెక్నాలజీతోపాటు లోపల, బయట భారీ మార్పులు చేసినట్లు, అలాగే భద్రతా ప్రమాణాలను మెరుగుపరిచినట్లు కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ అధికారి జ్ఞానేశ్వర్ సేన్ తెలిపారు. ప్రివిలేజ్ ఎడిషన్‌గా విడుదల చేసిన ఈ కారులో రెండు ఎయిర్‌బ్యాగులు, ఏబీఎస్, టచ్ ప్యానెల్ ఆటో ఏసీ, రియర్ కెమెరా వంటి ఫీచర్స్ ఉన్నాయి. వీఎంటీ ప్రివిలేజ్ ఎడిషన్ పెట్రోల్ వెర్షన్ రూ.7,36,358, డీజిల్ ఎడిషన్ రూ.8,82,302, వీ సీవీటీ పెట్రోల్ కారు ధరను రూ.8,42,089గా నిర్ణయించింది.



హైదరాబాద్‌లో లలితా జ్యువెల్లరీ షోరూం

రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా నేడు ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 26: బంగారం, వజ్ర ఆభరణాల విక్రయ సంస్థ లలితా జ్యువెల్లర్స్.. హైదరాబాద్‌లోని సోమాజిగూడలో ఏర్పాటు చేసిన అతిపెద్ద షోరూం ఆదివారం ప్రారంభం కానుంది. రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్ ఈ షోరూంను ప్రారంభించనున్నారు. 1.30 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ విక్రయ కేంద్రం.. ప్రపంచంలోని అతిపెద్ద షోరూంలలో ఒకటికానుంది. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా లలితా జ్యువెల్లర్స్ పరిమిత కాలానికి ప్రత్యేక సదుపాయాలు అందిస్తున్నట్లు ప్రకటించింది. అన్ని బంగారు నగలపై తరుగులో ఒక శాతం రాయితీ లభించనుంది. అన్ని వజ్రాభరణాలపై క్యారెట్‌కు రూ.2వేల తగ్గింపు సదుపాయం అందుబాటులో ఉండనుందని సంస్థ తెలిపింది.

జియోఫోన్‌కు పది లక్షల ప్రీ-బుకింగ్‌లు



ముంబై, ఆగస్టు 26: ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో మరో రికార్డు నమోదుచేసుకుంది. జియో ఫోన్ ముందస్తు బుకింగ్‌లు పది లక్షలకు చేరుకున్నాయని సంస్థ వెబ్‌సైట్ పేర్కొంది. ప్రస్తుతానికి సంస్థ ప్రీ-బుకింగ్ సేవలను నిలిపివేసింది. అయితే, ఈ ఫోన్ కొనుగోలు చేసేందుకు ఆసక్తి ఉన్నవారు వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు. మళ్లీ బుకింగ్ వసతి ఎప్పుడు మొదలయ్యేది త్వరలోనే ప్రకటిస్తామని సంస్థ తెలిపింది. కస్టమర్లకు ఈ 4జీ ఫీచర్ ఫోన్ ఉచితంగానే లభించనున్నప్పటికీ.. రూ.1,500 సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. మూడేండ్ల తర్వాత ఫోన్ తిరిగిచ్చి డిపాజిట్ సొమ్ము వాపసు పొందవచ్చు.

కేఐఎస్‌ఎస్‌కు డీమ్డ్ యూనివర్సిటీ హోదా

ప్రపంచంలోనే తొలి గిరిజన విశ్వవిద్యాలయం ఇదే

హైదరాబాద్, ఆగస్టు 26: కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌కు (కేఐఎస్ఎస్) డీమ్డ్ యూనివర్సిటీ హోదా లభించింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కేఐఎస్ఎస్‌కు డీమ్డ్ యూనివర్సిటీ హోదా కల్పిస్తున్నట్లుగా ఈనెల 25న ప్రకటన జారీ చేసింది. దాంతో ఈ విద్యా సంస్థ భారత్‌తోపాటు ప్రపంచంలోనే మొట్ట మొదటి గిరిజన విశ్వవిద్యాలయంగా అవతరించింది. కేఐఎస్ఎస్ కంటే ముందే ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటైంది. కానీ ఈ విశ్వవిద్యాలయం అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్నది. కేఐఎస్ఎస్ మాత్రం ప్రత్యేకంగా గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటైన విద్యా సంస్థ.

12,000 కోట్ల డీల్

డీసీసీడీఎల్‌లో పూర్తి వాటా విక్రయించిన డీఎల్‌ఎఫ్ ప్రమోటర్లు



న్యూఢిల్లీ, ఆగస్టు 26: దేశంలో అతిపెద్ద రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్‌కు చెందిన ప్రమోటర్లు అద్దె వ్యాపార విభాగ నిర్వహణ సంస్థ డీఎల్ఎఫ్ సైబర్ సిటీ డెవలపర్స్ లిమిటెడ్‌లోని (డీసీసీడీఎల్) పూర్తి వాటాను విక్రయించారు. 40 శాతం వాటాను విక్రయించడంతో కేపీ సింగ్, ఆయన కుటుంబ సభ్యులకు రూ.11,900 కోట్ల నిధులు సమకూరాయి. వీటిలో 33.34 శాతం వాటాను సింగపూర్‌కు చెందిన సావరిన్ వెల్త్ ఫండ్ జీఐసీకి విక్రయించడంతో రూ.8,900 కోట్ల నిధులు సమకూరగా, రూ.3 వేల కోట్ల విలువైన మిగతా వాటాను డీసీసీడీఎల్ కొనుగోలు చేసింది. దేశీయ రియల్ ఎస్టేట్ రంగంలో ఇదే అతిపెద్ద ఒప్పందం. వాటా విక్రయ అనంతరం ప్రమోటర్లకు పన్నులు చెల్లించిన తర్వాత నికరంగా రూ.10 వేల కోట్ల కంటే అధికంగా నిధులు సమకూరనున్నాయి. ఈ విషయాన్ని సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. రూ.26 వేల కోట్ల స్థాయిలో ఉన్న డీఎల్ఎఫ్ రుణ భారాన్ని తగ్గించుకోవడానికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడనున్నాయి. ప్రస్తుతం డీఎల్ఎఫ్ సైబర్ సిటీ డెవలపర్స్‌లో ప్రమోటర్లు 40 శాతం వాటా కలిగివుండగా, మిగతా 60 శాతం వాటా డీఎల్ఎఫ్‌కి ఉంది. విక్రయ అనంతరం డీసీసీడీఎల్‌లో డీఎల్ఎఫ్ వాటా 60 శాతం నుంచి 66.66 శాతానికి పెరుగనున్నది. అలాగే జీఐసీకి 33.34 శాతం వాటా కలిగివుండనున్నది. మొత్తం డీసీసీడీఎల్ విలువ నికరంగా రూ.35,617 కోట్లుగా లెక్కగట్టారు. డీఎల్ఎఫ్ లిమిటెడ్‌లో సింగపూర్‌కు చెందిన ప్రభుత్వ వెల్త్ ఫండ్ జీఐసీ పెట్టుబడులు పెట్టడం ఇది రెండోసారి. సెప్టెంబర్ 2015లో జీఐసీ..డీఎల్ఎఫ్‌కి చెందిన రెండు గృహ ప్రాజెక్టులలో రూ.2 వేల కోట్ల నిధులు చొప్పించింది. 27 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణం కమర్షియల్ స్థలాన్ని లీజుకు ఇవ్వడం ద్వారా డీసీసీడీఎల్‌కు ప్రతియేటా రూ.2,600 కోట్ల ఆదాయం లభిస్తున్నది.

బంగారం ధరలు

ఢిల్లీ

24 క్యారెట్లు	29,950
22 క్యారెట్లు	29,800
వెండి (కిలో)	40,200

కోడిగుడ్ల ధరలు	నెక్	హెచ్‌ఎల్‌ఎఫ్‌ఏ
హైదరాబాద్	355-00	355-00
రంగారెడ్డి	355-00	355-00
మెదక్	355-00	355-00
కరీంనగర్	357-00	---
వరంగల్	357-00	---
రిటైల్ ప్రైస్	4-15	4-15

చికెన్ ధరలు

ఫారం ధర	82.00
రిటైల్ లైవ్	97.00
డ్రెస్డ్	136.00
స్కిన్‌లెస్	160.00

కాంస్యంతో సరి

చాంపియన్‌షిప్‌లో పోరాడి ఓడిన సైనా
క్వార్టర్స్‌లోనే వెనుదిరిగిన శ్రీకాంత్


ఒకుహర


సైనా

స్వర్ణం ఆశలతో బరిలోకి దిగిన భారత స్టార్ సైనా నెహ్వాల్.. బ్యాడ్మింటన్ ప్రపంచ చాంపియన్‌షిప్ కీలక సమరంలో తడబడింది. మరో అడుగు వేస్తే కనీసం రజతమైనా దక్కే పరిస్థితుల్లో చేజేతులా ఓటమిపాలైంది. గతంలో ఆరుసార్లు ఓడించిన ప్రత్యర్థిని ఈసారి జయించలేక సెమీస్‌లోనే ఇంటిముఖం పట్టింది. ఫలితంగా కాంస్య పతకంతో సంతృప్తిపడింది.

గ్లాస్గో:

చాలినంత అనుభవం ఉన్నా.. కోర్టులో చురుకుగా కదల్లేకపోయిన భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్.. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రెండో అడుగులో తడబడింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్లో 12వ సీడ్ సైనా 21-12, 17-21, 10-21తో ఏడోసీడ్ నొజోమి ఒకుహర (జపాన్) చేతిలో పరాజయంపాలైంది. ఫలితంగా కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. రెండేండ్ల కిందట జకార్తా చాంపియన్‌షిప్‌లో రజతం నెగ్గిన సైనా.. ఈసారి దానికంటే మెరుగైన పతకాన్ని సాధిస్తారని అందరూ భావించినా చివరి నిమిషాల్లో ఒత్తిడిని జయించలేకపోయింది. మరోవైపు చివరి రెండు గేమ్‌ల్లో అత్యద్భుతమైన పోరాట స్ఫూర్తిని చూపెట్టిన ఒకుహర జపాన్ తరపున వరల్డ్ చాంపియన్‌షిప్‌నకు అర్హత సాధించిన తొలి ప్లేయర్‌గా రికార్డులకెక్కింది.

ఆరంభం అదుర్స్...

గంటా 14 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి గేమ్‌లో సైనా దూకుడును చూపెట్టింది. సూపర్బ్ రిటర్న్స్‌తో చకచకా పాయింట్లు సాధిస్తూ 9-3, 11-5 ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ దశలో వేగంగా ఆడాలన్న ఉద్దేశంతో ఒకుహర కొట్టిన షాట్లు బయటకు వెళ్లిపోవడం కూడా హైదరాబాదీకి బాగా కలిసొచ్చింది. సైనా 17-10 ఆధిక్యంలో ఉన్న దశలో ఒకుహర వీడియో రిఫరల్‌లో విఫలమైనా నెట్ వద్ద రెండు పాయింట్లు సాధించింది. కానీ నెట్ వద్ద డ్రాప్స్‌తో సైనా వరుసగా మూడు పాయింట్లతో గేమ్‌ను సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లో ఒకుహర భిన్నంగా ఆడింది. వేగవంతమైన ర్యాలీలు, బేస్‌లైన్ స్మాష్‌లు, క్రాస్ కోర్టు విన్నర్లు, అద్భుతమైన రిటర్న్‌లు, సూపర్బ్ డ్రాప్‌షాట్స్‌తో సైనాను కట్టిపడేసింది. ఫలితంగా 4-0, 8-4 ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ దశలో జపాన్ ప్లేయర్ కొట్టిన ఒకటి, రెండు షాట్స్ పక్కకు వెళ్లడంతో పుంజుకున్న సైనా 9-9తో స్కోరును సమం చేసింది. కానీ ఒకుహర పట్టువిడవకుండా క్రాస్ కోర్టు నెట్ ఫ్లిక్‌తో 11-10, 14-11లోకి వెళ్లింది. ఈ దశలో ప్రత్యర్థిని కాస్త కంగారుపెట్టిన సైనా కోలుకున్నట్లే కనిపించింది. 15-15, 17-17తో స్కోరును సమం చేసిన పట్టు బిగించే ప్రయత్నం చేసినా.. ఒకుహర బ్యాక్‌హ్యాండ్ ఫ్లిక్, ఓవర్ హెడ్ రిటర్న్స్‌తో రెండు పాయింట్లతో ముందుకెళ్లింది. ఈ దశలో సైనా కొట్టిన స్మాష్ బయటకు వెళ్లడంతో గేమ్ జపాన్ ప్లేయర్ సొంతమైంది.

చురుకుగా కదల్లేక..

నిర్ణయాత్మక మూడో గేమ్ ఆరంభంలో సైనా 3-1 ఆధిక్యంలోకి వెళ్లినా క్రమంగా వెనుకబడింది. కోర్టులో చురుకుగా కదల్లేక ప్రత్యర్థి కొట్టిన ర్యాలీలను తీయలేకపోయింది. ఫలితంగా ఒకుహర 10-3 ఆధిక్యంలోకి వెళ్లింది. తన ట్రేడ్ మార్క్ షాట్లను కూడా సరిగా సంధించలేకపోయిన హైదరాబాదీ వరుసగా నెట్‌కు కొట్టింది. ఇక అవతలివైపు ఒకుహర కచ్చితమైన షాట్లతో పాటు నెట్ వద్ద సూపర్ డ్రాప్స్‌ను ఆడింది. దీంతో సైనా ఒక పాయింట్‌కు పరిమితమైతే.. ఒకుహర వరుసగా ఐదు పాయింట్లు నెగ్గి 18-6 ఆధిక్యాన్ని సాధించింది. సైనా మరో మూడు పాయింట్లు సాధిస్తే.. ఒకుహర అద్భుతమై బేస్‌లైన్ రిటర్న్‌తో గేమ్‌ను మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. మ్యాచ్ మొత్తంలో సైనా కొట్టిన 11 పాయింట్లు వైడ్‌గా వెళ్లడం బాగా దెబ్బతీసింది.

శ్రీకాంత్‌కు చుక్కెదురు

పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్‌కు క్వార్టర్‌ఫైనల్లోనే చుక్కెదురైంది. శుక్రవారం రాత్రి జరిగిన ఈ మ్యాచ్‌లో సన్ వాన్ హో (కొరియా) 21-14, 21-18తో శ్రీకాంత్‌ను ఓడించాడు. 48 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి గేమ్‌లో 8-8తో స్కోరు సమం చేసిన తర్వాత శ్రీ వెనుకబడ్డాడు. ఇక రెండో గేమ్ ఆరంభంలో 5-16తో వెనుకబడ్డ శ్రీకాంత్.. 7 పాయింట్లు నెగ్గి 12-17కు వచ్చాడు. మళ్లీ 14-19 వద్ద వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గి 18-19తో నిలిచాడు. కానీ రెండు గేమ్ పాయింట్లను కాపాడుకున్న వాన్ మ్యాచ్‌ను ముగించాడు.

సెమీస్‌లో సింధు

మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు సెమీస్‌లోకి దూసుకెళ్లింది. శుక్రవారం రాత్రి జరిగిన క్వార్టర్‌ఫైనల్లో నాలుగోసీడ్ సింధు 21-14, 21-9తో వరుస సెట్లలో ఐదోసీడ్ సన్ యూ (జపాన్)పై నెగ్గింది. సుదీర్ఘమైన ర్యాలీలు, అద్భుతమైన స్మాష్‌లతో చెలరేగిన తెలుగమ్మాయి కేవలం 39 నిమిషాల్లోనే ప్రత్యర్థి ఆట కట్టించింది. సెమీస్‌లో గెలిస్తే సింధుకు కనీసం రజతం దక్కనుంది. సెమీస్ మ్యాచ్‌లో సింధు.. తొమ్మిదో సీడ్ చెన్ యుఫీ (చైనా) తో తలపడుతుంది.

'టాలెంట్ సెర్చ్ పోర్టల్'ను ఆవిష్కరించనున్న ఉపరాష్ట్రపతి



న్యూఢిల్లీ: ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న 'జాతీయ స్పోర్ట్స్ టాలెంట్ సెర్చ్ పోర్టల్'ను భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు సోమవారం అధికారికంగా ఆవిష్కరించనున్నారు. ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరవుతారని కేంద్ర క్రీడల మంత్రి విజయ్ గోయెల్ వెల్లడించారు. 'దేశంలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తించడంలో చాలా సమస్యలు తలెత్తున్నాయి. వివిధ క్రీడాంశాల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయి జట్లను పారదర్శకంగా ఎంపిక చేయలేకపోతున్నాం. ప్రభుత్వానికి ఇదో పెద్ద తలనొప్పిగా మారింది. అందుకే ఈ పోర్టల్‌ను తీసుకొస్తున్నాం. ఏదైనా క్రీడాంశంలో ఎవరైనా కుర్రాడు బాగా ఆడితే అతనికి సంబంధించిన ఘనతలను వివరాలను కుటుంబ సభ్యులు, టీచర్.. ఇలా ఎవరైనా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయొచ్చు. ఎనిమిదేండ్ల వయసు ఉంటే చాలు. క్రీడాకారులు సాధించిన ఘనతలను క్రీడాశాఖ, సాయ్ పరిశీలించి ఫైనల్ సెలెక్షన్ కోసం వాళ్లను దగ్గర్లోని సాయ్ సెంటర్‌కు పిలిపించి పరీక్షిస్తుంది' అని గోయెల్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు వెయ్యి మంది క్రీడాకారులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 5 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తామని గోయెల్ చెప్పారు. ఎనిమిదేండ్ల పాటు ఇది కొనసాగుతుందన్నారు. ఇంగ్లీష్‌తో పాటు ఇతర జాతీయ భాషల్లో ఈ పోర్టల్ ఉంటుందన్నారు.


సింధు

బాక్సింగ్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన బౌట్



లాస్‌ఏంజిల్స్: బాక్సింగ్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన బౌట్‌గా పరిగణిస్తున్న మే వెదర్..మెక్ గ్రెగోర్‌ల పోరులో విజేతకు బహూకరించే బెల్ట్ కూడా అమూల్యమైనదే.. ఈ బెల్టులో 1.5 కిలోల స్వచ్ఛమైన 24 కేరట్ల బంగారం, 3,360 వజ్రాలు, 600 ఇంద్రనీలాలు, 160 పచ్చలతో కూడుకుని మొసలి చర్మంతో కూడిన బెల్ట్‌ను విజేతకు అందించనున్నారు. ఇప్పటికే ఈ పోరులో తలపడుతున్న మే వెదర్‌కు దాదాపు రూ. 1280 కోట్లు లభించనుండగా.. మెక్ గ్రెగోర్‌కు రూ.400 కోట్లు దక్కనున్నాయి.

ఏఐటీఏకు క్రీడాశాఖ గుర్తింపు

న్యూఢిల్లీ: దాదాపు ఏడాది తర్వాత భారత టెన్నిస్ అసోసియేషన్ (ఏఐటీఏ)కు కేంద్ర క్రీడాశాఖ మళ్లీ గుర్తింపు ఇచ్చింది. ఈ మేరకు జాతీయ క్రీడా సమాఖ్య (ఎన్ఎస్‌ఎఫ్)గా గుర్తింపునిస్తూ అసోసియేషన్ సభ్యత్వాన్ని పునరుద్ధరించింది. ఈ మేరకు మంత్రిత్వ శాఖ.. ఏఐటీఏకు ఓ లేఖను పంపింది. 'ఏఐటీఏ ఎన్నికలను సజావుగా నిర్వహించింది. ఫిబ్రవరి 3న ప్రత్యేక సర్వసభ్య సమావేశం కూడా ఏర్పాటు చేసుకుంది. అందుకే నిలిపేసిన గుర్తింపును మళ్లీ పునరుద్ధరించాం. సీనియర్ బ్యూరోక్రాట్ ప్రవీణ్ మహాజన్‌ను అధ్యక్షురాలిగా గుర్తించాం' అని సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. గతంలో స్పోర్ట్స్ కోడ్‌ను అమలు చేయడంలో అలసత్వం వహిస్తుందన్న కారణంతో ఏఐటీఏ సభ్యతాన్ని క్రీడాశాఖ నిలిపేసింది.

పుణెరి పల్టాన్ ఉత్కంఠ విజయం


ముంబై: దీపక్ హుడా 8 పాయింట్లతో చెలరేగడంతో ప్రొ కబడ్డీ ఐదో సీజన్‌లో పుణెరి పల్టాన్ జట్టు గెలిచింది. శనివారం యు ముంబాతో జరిగిన మ్యాచ్‌లో 26-24తో పల్టాన్ నెగ్గింది. యు ముంబా జట్టులో కాశీలింగ్ ఆద్కే 7 పాయింట్లు సాధించినా జట్టు ఓటమిని తప్పించలేకపోయాడు. ఓవరాల్‌గా పుణెరి పల్టాన్ జట్టు 14 రైడింగ్, 8 ట్యాకిల్, 2 ఆలౌట్, 2 ఎక్స్‌ట్రా పాయింట్లు సాధించగా.. యు ముంబా జట్టు 13 రైడింగ్, 8 ట్యాకిల్, 2 ఆలౌట్, 1ఎక్స్‌ట్రా పాయింట్ సాధించింది. మరో మ్యాచ్‌లో పాట్నా పైరేట్స్ జట్టు.. తమిళ్ తలైవాస్ జట్టుపై 35-24 పాయింట్లతో ఘన విజయం సాధించింది. పైరేట్స్ స్టార్ రైడర్ మోను గోయత్ 11 పాయింట్లు సాధించి గెలుపులో కీలకపాత్ర పోషించాడు. తమిళ్ తలైవాస్ జట్టులో అజయ్ ఠాకూర్ 10 పాయింట్లు మినహా మిగిలినవారు రాణించలేదు.

సిరీస్‌పై భారత్ కన్ను

నేడు లంకతో మూడో వన్డే

బ్యాటింగ్ లైనప్‌లో మార్పులు!

ఓ వైపు భారత్‌ది సంపూర్ణ ఆధిపత్యం, మరోవైపు శ్రీలంకది వరుస ఓటముల నేపథ్యం. ఇప్పటికే 2-0 ఆధిక్యంలో కొనసాగుతున్న కోహ్లీసేన సిరీస్‌పై కన్నేయగా, కనీసం మూడో వన్డేలోనైనా గెలిచి సిరీస్‌లో నిలువాలన్న పట్టుదలతో లంక ఉన్నది. ఈ నేపథ్యంలో ఇరు జట్ల మధ్య కీలక పోరుకు రంగం సిద్ధమైంది.


ధోనీ
రహానే

మధ్యాహ్నం: 2.30 నుంచి సోనీ సిక్స్, సోనీ టెన్-3లో

పల్లెకెలె: సొంతగడ్డపై వరుస పరాజయాలతో చతికిలపడిన శ్రీలంక జట్టు ఇప్పుడు పరువు కాపాడుకునే ప్రయత్నంలో పడింది. ఇప్పటికే టెస్టు సిరీస్‌ను చేజార్చుకుని ఇంటా, బయటా విమర్శలు ఎదుర్కొంటున్న ఆతిథ్య జట్టు.. వన్డే సిరీస్‌లో కనీసం ఒక్క మ్యాచ్‌లోనైనా గెలువాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నది. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగే మూడో వన్డేలో భారత్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. రెండో వన్డేలో అద్భుత విజయంతో మరింత ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకున్న టీమ్‌ఇండియా ఈ మ్యాచ్‌లోనూ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నది. ఈ మ్యాచ్‌తో సిరీస్‌ను చేజిక్కించుకుని మిగతా రెండు వన్డేల్లో రిజర్వ్ బెంచ్ సత్తాను పరీక్షించుకోవాలని కోహ్లీ భావిస్తున్నాడు. దీంతో 2019 వరల్డ్ కప్ తుది జట్టు ఎంపికకు మరింత చేరువ కావాలని యోచిస్తున్నాడు.

అదే జట్టు..: ఈ మ్యాచ్ కోసం రెండో వన్డేలో ఆడిన జట్టును యథావిధిగా కొనసాగించే అవకాశాలున్నాయి. దీంతో రహానే, ఠాకూర్, కుల్దీప్, మనీష్ పాండే రిజర్వ్ బెంచ్‌కే పరిమితంకానున్నారు. బ్యాటింగ్ లైనప్‌లో ప్రయోగాలు చేయాలని కోహ్లీ భావిస్తున్నాడు. గత మ్యాచ్‌లో నిరాశపర్చిన లోకేశ్ రాహుల్, కేదార్ జాదవ్‌కు టాప్‌లో మరోసారి బ్యాటింగ్ చేసే అవకాశం ఇవ్వనున్నారు. ధవన్ సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తుండగా, రోహిత్ విజృంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. రెండో వన్డేలో ఈ ఇద్దరు శుభారంభాన్నిచ్చినా.. లంక కుర్ర స్పిన్నర్ ధనంజయ ధాటికి మిడిలార్డర్ కుప్పకూలడం భారత్‌కు ప్రతికూలంగా మారింది. మూడో వన్డేలో ఇది పునరావృతం కాకుండా చూడాలని అందరూ లక్ష్యంగా పెట్టుకున్నారు. బౌలింగ్‌లో భువీ, బుమ్రా పేస్ బాధ్యతలను పంచుకోనున్నారు. స్పిన్నర్లుగా అక్షర్, చాహల్‌ను కొనసాగించనున్నారు. కోహ్లీ, పాండ్యా భారీ ఇన్నింగ్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

జట్ల అంచనా

భారత్: కోహ్లీ (కెప్టెన్), రోహిత్, ధవన్, రాహుల్, జాదవ్, ధోనీ, హార్దిక్, అక్షర్, చాహల్, భువనేశ్వర్, బుమ్రా.

శ్రీలంక: కపుగెదెర (కెప్టెన్), డిక్‌వెల్లా, తిరిమన్నే, మెండిస్, చండిమల్, మాథ్యూస్, సిరివర్ధన, ధనంజయ, చమీరా, ఫెర్నాండో, మలింగ.

పిచ్, వాతావరణం

పిచ్ స్పిన్‌కు సహకరించే అవకాశమున్నది. మ్యాచ్‌కు అంతరాయం కల్గించేలా వర్షం పడే చాన్స్ ఉన్నది.

తరంగపై సస్పెన్షన్

రెండో వన్డేలో విజయానికి చేరువగా వచ్చి చేజేతులా ఓడిన లంక మరింత కుంగిపోయింది. దీనికి తోడు స్లో ఓవర్ రేట్ కారణంగా కెప్టెన్ ఉపుల్ తరంగపై రెండు మ్యాచ్‌ల సస్పెన్షన్ పడింది. తరంగ స్థానంలో కపుగెదెర తాత్కాలికంగా సారథ్య బాధ్యతలు చేపట్టాడు. తరంగపై వేటు, గాయంతో బాధపడుతున్న గుణతిలక స్థానంలో టెస్టు కెప్టెన్ చండిమల్, తిరిమన్నేను జట్టులోకి తీసుకున్నారు. ఓవరాల్‌గా ఒకటి, రెండు మార్పులతో లంక ఈ మ్యాచ్‌కు సిద్ధమవుతున్నది. డిక్‌వెల్లాతో కలిసి తిరిమన్నే ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశాలున్నాయి. చండిమల్ నాలుగో స్థానంలో ఆడనున్నాడు. బౌలింగ్‌లో మలింగ పరుగులు ధారాళంగా ఇస్తుండటం ఆతిథ్య జట్టుకు ప్రతికూలంగా మారింది. ఓవర్‌నైట్ హీరో ధనంజయ ఈ మ్యాచ్‌లో మరోసారి కీలకం కానున్నాడు. భిన్నమైన ఆఫ్ బ్రేక్ బంతులను సంధించే ఇతనిపై భారత్ దృష్టిసారించింది.


తరంగ

కింగ్స్‌దే క్యూ లీగ్ కప్



అహ్మదాబాద్: ఇండియన్ క్యూ మాస్టర్స్ లీగ్ టైటిల్‌ను గుజరాత్ కింగ్స్ కైవసం చేసుకుంది. శుక్రవారం ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో గుజరాత్ 3-0 తేడాతో ఢిల్లీ డాన్స్‌పై ఘనవిజయం సాధించింది. పాగెట్, దరియా సిరోటినా జోడీ గుజరాత్‌కు శుభారంభాన్ని ఇవ్వగా, మిగతా వారు అదే జోరును ఆఖరి వరకు కొనసాగించారు. మరోవైపు గుజరాత్ ఎదురుదాడికి తట్టుకోలేక ఢిల్లీ రన్నరప్‌తో సరిపెట్టుకుంది. విజేతగా నిలిచిన గుజరాత్ కింగ్స్‌కు ప్రైజ్‌మనీ కింద రూ.20 లక్షలు దక్కింది.

అమిత్, గౌరవ్ శుభారంభం



అమిత్


గౌరవ్

హంబర్గ్: భారత బాక్సర్లు అమిత్ పంగల్, గౌరవ్ బిదురీ.. ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో శుభారంభం చేశారు. తొలిసారి ఈ మెగా ఈవెంట్‌లో అరంగేట్రం చేసిన వీరిద్దరు తొలి రౌండ్‌లో తమ ప్రత్యర్థులపై అలవోకగా విజయాలు సాధించారు. 49 కేజీల బౌట్‌లో అమిత్ (49 కేజీ) 5-0తో ఫెడెరికో సెరా (ఇటలీ)పై నెగ్గాడు. ఆరంభంలో కాస్త నెమ్మదిగా పంచ్‌లు విసిరిన ఈ హర్యానా బాక్సర్.. తొలి మూడు నిమిషాల్లో ప్రత్యర్థి పుంజుకునే అవకాశం ఇచ్చాడు. రెండు, మూడు రౌండ్లలో మాత్రం అద్భుతమైన హుక్స్, స్ట్రయిట్ పంచ్‌లతో విరుచుకుపడ్డాడు. 56 కేజీల విభాగంలో గౌరవ్ 5-0తో సామ్ గుడ్‌మన్ (ఆస్ట్రేలియా)ను ఓడించాడు. ఈ ఢిల్లీ బాక్సర్ కొట్టిన అప్పర్ కట్స్‌కు ఆసీస్ బాక్సర్ కంగారెత్తిపోయాడు.

నీరజ్‌కు గాయం

డైమండ్ లీగ్‌లో నిరాశ



న్యూఢిల్లీ: భారత టాప్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా... ప్రతిష్ఠాత్మక జ్యూరిచ్ డైమండ్ లీగ్‌లో గాయపడ్డాడు. శుక్రవారం రాత్రి జరిగిన జావెలిన్ త్రో ఫైనల్ సందర్భంగా నీరజ్‌కు గజ్జలో గాయమైంది. దీంతో చివరి రౌండ్ల (4, 5)లో అతను బరిలోకి దిగలేదు. తొలి రౌండ్‌లో నీరజ్.. 83.80 మీటర్ల దూరం విసిరాడు. ఫలితంగా 8 మంది పాల్గొన్న ఈ పోటీలో ఏడోస్థానంతో సరిపెట్టుకున్నాడు. రెండో రౌండ్‌లో ఫౌల్ అయిన నీరజ్.. మూడోరౌండ్‌లో 83.39 మీటర్ల దూరం ఈటెను విసిరాడు.

ఎస్సారెస్పీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో ప్రాజెక్ట్‌లోకి ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు ఎగువన నిర్మించిన మహారాష్ట్రలోని విష్ణుపురి ప్రాజెక్టు నుంచి శనివారం 15వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్టు డీఈ జగదీశ్ తెలిపారు. ఈ జలాలు ఎస్సారెస్పీకి చేరడానికి 36 గంటల సమయం పడుతుందన్నారు. ప్రాజెక్టు చుట్టుపక్కల ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ప్రస్తుతం ప్రాజెక్టులోకి 2,054 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 18.676 టీఎంసీల వరద ప్రాజెక్టులోకి చేరింది. శనివారం రాత్రి వరకు 1068.80 అడుగులు 26.645 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఆదిలాబాద్ జిల్లాలోని సాత్నాల ప్రాజెక్టు 810 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. పూర్తి స్థాయి నీటి మట్టం 286.50 మీటర్లు కాగా ప్రస్తుతం 283.25 మీటర్లకు చేరుకున్నది. మత్తడివాగు ప్రాజెక్టుకు 600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1405 అడుగులు 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1384.50 అడుగులు 2.271 టీఎంసీలకు చేరింది. నాగిరెడ్డిపేట్ మండలం పోచారం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 1.820 టీఎంసీలు కాగా శనివారం రాత్రి వరకు 1.30 టీఎంసీల నీరు చేరింది. ఎగువ ప్రాంతం నుంచి వెయ్యి క్యూసెక్కులకు పైగా ఇన్‌ఫ్లో వస్తున్నదని అధికారులు తెలిపారు. కల్యాణి ప్రాజెక్టుకు 630 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 409.50 మీటర్లు కాగా ప్రస్తుతం 409.00 మీటర్లకు చేరుకున్నది. 330 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లిలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి మట్టం క్రమంగా పెరుగుతున్నది. శనివారం రాత్రి 5,209 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్టు ఫ్లడ్ మానిటర్ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 12.503 నిల్వ ఉందని ప్రాజక్టు అధి కారులు వివరించారు.



కడెం ప్రాజెక్టు ప్రధాన గేటు ద్వారా దిగువకు విడుదల చేస్తున్న వరదనీరు

కడెం ప్రాజెక్టు వరద గేటు ఎత్తివేత

కడెం/సారంగపూర్: నిర్మల్ జిల్లా కడెం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు (7.603టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 698.200 (7.138టీఎంసీల) వద్ద ఉంది. 6376 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నది. దీంతో 5200 క్యూసెక్కుల నీటిని ఆరో నంబర్ గేట్ ద్వారా గోదావరికి వదులుతున్నారు. స్వర్ణ ప్రాజెక్టు సామర్థ్యం 1183 అడుగులకు గాను 1179.9 అడుగుల చేరింది. ప్రస్తుతం 1100 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి 5వేల క్యూసెక్కుల నీటిని శనివారం రాత్రి విడుదల చేశారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు వచ్చి చేరడంతో అధికారులు ఒక గేటును ఎత్తి 5వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ఇన్‌ఫ్లో 5వందల క్యూసెక్కులు ఉంది. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 407 అడుగులు.

సేంద్రియ సాగు విస్తరణకు చర్యలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో సేంద్రియ సాగు విధానాలు విస్తరింపచేసేందుకు వ్యవసాయ పరిశోధనలకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, ఇందు కోసం రూ. 242 కోట్లు కేటాయించిందని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్‌గుర్తి గ్రామం వద్ద ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 4 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ రీసెర్చ్ సెంటర్, శిక్షణా కేంద్రాన్ని నిజామాబాద్ ఎంపీ కవిత, మంత్రి మహేందర్‌రెడ్డిలతో కలిసి శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రూ. 35 వేల 250 కోట్ల తో చేపట్టిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు వేగంగా జరుగాలన్నారు. ఇప్పటికే జరిగిన ఆలస్యం వల్ల రూ. 12 వేల కోట్ల అదనపు భారం పడిందని పేర్కొన్నారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిజామాబాద్ ఎంపీ కవిత మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారని, రైతులకుబాసటగా నిలుస్తున్నారని కొనియాడారు. క్షేత్ర స్థాయిలో రైతులను అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో చొరువ తీసుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వేణుగోపాల్‌రెడ్డి, ఓఎన్‌జీసీ ప్రతినిధి మిశ్రా పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత తదితరులు



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి రామచంద్రు తెజావత్ శనివారం భేటీ అయ్యారు. రాష్ట్రపతిగా ఎన్నికయ్యాక తొలిసారి మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఆలయాలు, ఆధ్యాత్మిక ప్రాంతాల చరిత్రను, విశిష్ఠతను తెలియజేసే పుస్తకాన్ని కోవింద్‌కు బహూకరించారు. తెలంగాణ రాష్ట్రం వినూత్న పథకాలను అమలుచేస్తూ ప్రజలకు మెరుగైన సంక్షేమ ఫలాలను అందిస్తున్నదని ఈ సందర్భంగా ఈ సందర్భంగా రాష్ట్రపతికి తెజావత్ వివరించారు.



వినాయక చవితి సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడికి ఎంపీ కవిత, ఆమె భర్త అనిల్ కుమార్, టీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠా గోపాల్ తదితరులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు మనుగడ ఉంటుందని ఈ సందర్భంగా కవిత అన్నారు.



చెనాక-కొర్ట ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న మంత్రి జోగు రామన్న

చెనాక-కొర్ట పనుల్లో వేగం పెంచాలి

ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి: ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలో నిర్మిస్తున్న చెనాక-కొర్ట ప్రాజెక్టు పనులను వేగిరం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, అటవీ, పర్యావరణ మంత్రి జోగు రామన్న అన్నారు. శుక్రవారం ఆయన ప్రాజెక్టు పంప్‌హౌస్ పనులను పరిశీలించారు. డిసెంబర్ చివరికల్లా రైతులకు సాగునీరు అందించాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టుతో ఐదు మండలాల్లోని 52 వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుందన్నారు.

ఓబీసీ రిజర్వేషన్లు దామాషా పద్ధతిలో పెంచాలి

- కేంద్రమంత్రి దత్తాత్రేయకు బీసీ నేతల వినతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: జాతీయస్థాయిలో ఓబీసీల రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం 27% నుంచి 50 శాతానికి పెంచాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సంఘం అధ్యక్షుడు జే శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం శనివారం కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను కలిసి, వినతిపత్రం అందజేసింది. కమిషన్‌కు ఇచ్చిన గడువును 12 వారాల నుంచి 12 నెలలకు పెంచాలని, క్రీమీలేయర్‌ను పూర్తిగా ఎత్తివేయాలని, 20 ఏండ్లలో జనాభా లెక్కలను కేంద్రం అధికారికంగా వెల్లడించాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక శాఖ, చట్టసభల్లో 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

తుపాకీతో కాల్చుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య



చంద్రయ్య (ఫైల్)

కరీంనగర్ క్రైం: కరీంనగర్ కమిషనరేట్‌లో విధులకు వెళ్లాల్సిన ఓ ఏఆర్ కానిస్టేబుల్ వెంట ఉన్న తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకొన్నారు. కొంతకాలంగా ఆయన డిప్రెషన్‌తో బాధపడుతున్నట్టు తెలిసింది. శనివారం ఉదయం కమిషనరేట్‌లోని ఏఆర్ కార్యాలయానికి వచ్చిన చంద్రయ్య కార్యాలయం వెనుక వైపునకు వెళ్లి, తుపాకీతో కాల్చుకున్నారు. బుల్లెట్ నోటిలోంచి తల వెనుక వైపు భాగానికి వెళ్లడంతోఅక్కడికక్కడే మృతిచెందారు. చంద్రయ్యకు భార్య కృష్ణవేణి, కొడుకు రాహుల్, కూతురు రవీనా ఉన్నారు. పిల్లలిద్దరూ ఇంజినీరింగ్ చదువుతున్నట్టు బంధువులు తెలిపారు.

కోటి మొక్కల సింగరేణి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ కోటి మొక్కల లక్ష్యాన్ని శనివారం చేరుకుంది. రాష్ట్రంలో 20% అడవులను 33 శాతానికి పెంచాలన్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆలోచన మేరకు ఈ ఏడాది 46 రోజుల్లోనే కోటి మొక్కల లక్ష్యానికి సింగరేణి చేరుకున్నది. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులకు సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్ అభినందనలు తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

దక్షిణ మధ్య రైల్వేలో జోరుగా స్వచ్ఛ పఖ్వాడా

హైదరాబాద్ సిటీ బ్యూరో, నమస్తే తెలంగాణ: దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమం జోరుగా కొనసాగుతున్నదని జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ తెలిపారు. ఈ నెల 16న ప్రారంభించిన స్వచ్ఛ పఖ్వాడాలో సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, గుంతకల్, నాందేడ్ డివిజన్ల పరిధిలోని స్టేషన్లు, కార్యాలయాలు, రైళ్లు, నివాస ప్రాంతాల్లో ఉద్యోగులు, సిబ్బంది కుటుంబసభ్యులు పాల్గొంటున్నారని తెలిపారు.

నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్-2లో నారాయణ విద్యార్థుల హవా

హైదరాబాద్: నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ రెండో దశ ఫలితాల్లో నారాయణ విద్యార్థులు సత్తాచాటి, మొత్తం 23 సెలక్షన్స్ సాధించారని విద్యాసంస్థల ఎండీ డాక్టర్ పీ సింధూరనారాయణ అన్నారు. అత్యుత్తమ విద్యకు, అత్యున్నత విజయాలకు నారాయణ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని తెలిపారు. పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు దేశవ్యాప్తంగా ఈ పరీక్షను రెండు దశల్లో నిర్వహిస్తారని, తుది దశలో అర్హత సాధించిన విద్యార్థులకు కేంద్రం స్కాలర్‌షిప్ అందిస్తుందన్నారు. పాఠశాలస్థాయిలో నిర్వహించే ఈ పరీక్షల్లో నారాయణ విద్యార్థులు మొదటిస్థానంలో నిలువడం ఆనవాయితీగా వస్తున్నదని చెప్పారు. టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్-2లో విజయం సాధించిన విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే పునీత్ అభినందించారు.

కాళేశ్వరంతోనే భవిష్యత్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేటలో కాళేశ్వరం ప్రాజెక్టుకు మద్దతు తెలుపుతున్న రైతులు

- 15 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి
- జై కొట్టిన వేలాది మంది రైతులు
- కాంగ్రెస్ తీరుపై అన్నదాతల ఆగ్రహం

కాళేశ్వరం ప్రాజెక్టుపై చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ శనివారంతో ముగిసింది. 15 జిల్లాల్లో వేలాది మంది రైతుల అభిప్రాయాలను అధికారులు సేకరించారు. చివరిరోజు రాజన్న సిరిసిల్ల,సిద్దిపేట, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. కాంగ్రెస్ తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ నోటికాడి ముద్దను లాగి పారేయొద్దన్నారు.

సిరిసిల్ల జిల్లాలో సంపూర్ణ మద్దతు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తే తెలంగాణ: 'మా బతుకులు మారాలంటే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాల్సిందే. అందుకు ఎన్ని కష్టాలైనా భరిస్తాం' అంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు, రైతులు ముక్తకంఠంతో నినదించారు. గంభీరావుపేట మండలం నర్మాలలో శనివారం కలెక్టర్ దేవరకొండ కృష్ణభాస్కర్ కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ జరిపారు. కార్యక్రమానికి వచ్చిన అన్ని వర్గాల ప్రజలు కాళేశ్వరం కట్టాలన్న తమ అభిప్రాయాన్ని అధికారులకు వినిపించారు. రెండు పంటలకు పెట్టుబడి ఇస్తామని, ఇప్పుడు గోదావరి నీళ్లు ఇస్తామని చెప్తున్న సీఎం కేసీఆర్‌కు ఎళ్లకాలం వెన్నంటి ఉంటామని రైతులు తేల్చి చెప్పారు. జిల్లాలోని 13 మండలాలకు చెందిన రైతులు, ప్రజాప్రతినిధులు, రిటైర్డు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యవసాయ కూలీలు సైతం భారీ సంఖ్యలో తరలివచ్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి జై కొట్టారు.

రైతుల కష్టాలు తీరుతయ్



ప్రాజెక్టు నిర్మాణంతో మా కష్టాలు తీరుతాయి. వర్షాలనే నమ్ముకుని పంటలు సాగు చేస్తున్న మా ప్రాంతం రైతులకు రెండు పంటలు పండే విధంగా సింగసముద్రం ద్వారం నీరందించడం బాగుంది.

-మర్రి వెంకట్‌రెడ్డి, రైతు, రాచర్ల గొల్లపల్లి

నీళ్లుంటేనే బతుకులు



ఏండ్లుగా కరువుతో సతమతమవుతున్న మా ప్రాంతానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఓ వరం లాంటిది. పది మందికి మంచి జరుగుతుందంటే నష్టపోయినా పర్వాలేదు. సాగు నీరు శాశ్వతంగా వస్తే లక్షల చెట్లను పెంచుకుని అటవీ ప్రాంతానికి విస్తరించుకోవచ్చు.

-రాజబోయిన ఆంజనేయులు, రైతు, నర్మాల

మంచిర్యాలలోనూ సబ్బండ వర్ణాల మద్దతు

మంచిర్యాల ప్రతినిధి, నమస్తే తెలంగాణ: మంచిర్యాల జిల్లా జైపూర్ తహసీల్దార్ కార్యాలయంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ అనుమతులపై శనివారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ఏర్పాటైతే తమ బతుకులు బాగుపడతాయని వెల్లడించారు. దీనిలో భాగంగా నిర్మిస్తున్న అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వల్ల భూగర్భ జలాలు పెరగడమే కాకుండా, మత్స్య సంపద కూడా పెరుగుతుందన్నారు. సాగునీటికి సంబంధించి వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. సాగు రెట్టింపు అవుతుందని చెప్పారు. రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని దానికి తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు.

జై కొట్టిన జయశంకర్ జిల్లా రైతులు

జయశంకర్ జిల్లా ప్రతినిధి- నమస్తే తెలంగాణ: కాళేశ్వరం ఎత్తిపోతల నిర్మాణాన్ని స్వాగతిస్తున్నామని రైతులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రైతులు ప్రకటించారు. పర్యావరణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుపై శనివారం భూపాలపల్లిలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. కలెక్టర్ మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంథని ఎమ్మెల్యే పుట్ట మధుకర్, టీఆర్ఎస్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్ రావు, కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అప్రాయాలను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా మంథని ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు నీరు ఇవ్వబోతుండటం జిల్లా రైతుల పూర్వ జన్మ సుకృతమని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పర్యావరణానికి ఎలాంటి హాని కలుగబోదని స్పష్టం చేశారు. మాజీ మంత్రి డీ శ్రీధర్‌బాబు తన అభిప్రాయాన్ని వెల్లడించే సమయంలో ఆయన ప్రభుత్వంపై విమర్శలకు దిగగానే రైతులు తీవ్రస్థాయిలో అభ్యంతరం తెలిపారు. సమావేశంలో 62మంది తమ అభిప్రాయాలను వేదిక ద్వారా నేరుగా వెల్లడించగా మరో 67మంది తమ అభిప్రాయాలను కాగితాలపై రాసి తమకు అందజేసినట్లు పర్యావరణ మండలి ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ సురేశ్‌బాబు వెల్లడించారు.

అప్పుడు ఎక్కడికి పోయారు



కాళేశ్వరం ప్రాజెక్టు పరిహారం విషయమై కలెక్టర్, జేసీ వచ్చి రైతులతో చర్చించినప్పుడు కాంగ్రెస్ నాయకులు ఎక్కడికి పోయారు. కలెక్టర్, జేసీ ప్రతిరోజు అక్కడే ఉండి రైతులతో చర్చించి ఒప్పందం చేశారు. ఇప్పుడు రాజకీయ ఉనికి కోసం కపటనాటకాలు సరికాదు. ఎలాంటి ఒత్తిళ్లు లేకుండానే పరిహార ఒప్పందం జరిగింది. మాకు ప్రాజెక్టు కావాలి. నాయకులు రాజకీయం చేయడం మానుకోవాలి.

- మోహన్‌రెడ్డి, రైతు, కన్నెపల్లి

ప్రాజెక్టులు కట్టాల్సిందే..



సిద్దిపేటలో చేతులు ఎత్తి కాళేశ్వరం ప్రాజెక్టుకు సమ్మతి తెలుపుతున్న రైతులు

సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ: 'కాళేశ్వరం ప్రాజెక్టును కట్టాల్సిందే.. బీడువారిన భూములకు గోదావరి జలాలు రావాలి మా ప్రాంతం సస్యశ్యామలం కావాలి..' అంటూ ప్రాజెక్టుల నిర్మాణానికి సంపూర్ణ మద్దతు తెలిపారు సిద్దిపేట జిల్లా రైతులు. శనివారం సిద్దిపేటలో కాలుష్య నియంత్రణ మండలి, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ పీ వెంకటరామారెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. సమావేశంలో మాట్లాడిన 106 మంది ప్రాజెక్టులు నిర్మించాలని తేల్చి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న సిద్దిపేట జిల్లాకు గోదావరి జలాలు వస్తేనే ఈ ప్రాంత రైతుల బతుకులు బాగుపడుతాయని తెలియజేశారు. వందల ఫీట్ల కొద్ది బోరు బావులు వేస్తే నీటి చుక్క రాక రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వీటన్నింటికీ పరిష్కారం కాల్వల ద్వారా నీళ్లు రావడమే ముఖ్యమన్నారు. జిల్లాలో రంగనాయక, కొమురవెల్లి, కొండపోచమ్మ రిజర్వాయర్లు పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని వివిధ వర్గాల వారు చెప్పారు. మల్లన్నసాగర్ రిజర్వాయర్‌తో ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు నల్గొండ, నిజామాబాద్ జిల్లాలకు ఎంతో ప్రయోజనకరమైనటువంటి రిజర్వాయర్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంకటరామారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినట్టు చెప్పారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారి రవికుమార్, కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ హరిరామ్, జేసీ పద్మాకర్, సిద్దిపేట ఆర్డీవో ముత్యంరెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈ ఆనంద్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రైతులు, మత్స్యకారులు, గొర్రెల కాపరులు, ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సాగునీరు లేక వలస పోయాం



పంటలకు పెట్టిన లాగోడి రాక అప్పులపాలై రైతులు బతుకుదెరువు కోసం బొంబాయి, దుబాయ్‌కు బతుకపోయింద్రు.. మా బతుకులు మారాలంటే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలె.

-గంగవ్వ,పాలమాకుల

మేము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు



మేం మల్లన్నసాగర్ నిర్మాణానికి వ్యతిరేకం కాదు. పరిహారం సమానంగా ఇవ్వాలి. భూములు కోల్పోతున్న మమ్మల్ని ప్రభు త్వం ఆదుకోవాలి.

- రంగారెడ్డి, రైతు, వేములఘాట్

పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు

కోరుట్లలో అత్యధికంగా 14.6 సెంటీమీటర్లు

నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్: వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిశాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు పలు చోట్ల వానలు పడ్డాయి. జగిత్యాల జిల్లా కోరుట్లలో అత్యధికంగా 14 .6 సెంటీమీటర్ల వర్షం కురిసిందని స్థానిక అధికారులు తెలిపారు. శుక్రవారం రాత్రి 8 గంటల తర్వాత ఏక బిగిన నాలుగు గంటల పాటు వర్షం కురిసింది. వెస్ట్ జోన్ పరిధిలోని శేరిలింగంపల్లిలో అత్యధికంగా 12.80 సెంటీమీటర్ల వాన పడింది. రంగారెడ్డి జిల్లా అంతటా వర్షం కురిసింది. ఇదిలా ఉండగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యమాపూర్ - ఫకీర్ కొండాపూర్ గ్రామాల మధ్య కాజ్‌వే పై నుంచి నీటి ప్రవాహం కొనసాగింది. దీంతో ఇరు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వికారాబాద్ జిల్లాలో వర్షాలు కురిశాయి. మోమిన్‌పేటలో అత్యధికంగా 72 మిల్లీ మీటర్ల వాన పడింది. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సరాసరి 53.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రామచంద్రాపురం, అమీన్‌పూర్‌లో అత్యధికంగా 10 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. నల్లగొండ జిల్లా వేములపల్లిలో 8.2 సెంటీమీటర్లు, నిడమనూరులో 8.2. సెంటీమీటర్ల వాన పడింది. నిర్మల్‌లో 5 సెం.మీ వర్షపాతం నమోదైంది. కామారెడ్డి జిల్లాలో 6.21 సెంటీమీటర్ల వాన పడింది. సదాశివనగర్, మాచారెడ్డి, రామారెడ్డి మండలాల్లో అత్యధికంగా 12 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దోమకొండ మండలంలో గోడ కూలి ఒక వ్యక్తి మృతి చెందగా లింగంపేట్ మండలంలో వాగులో పడి మూడు గేదెలు మృతి చెందాయి. చెరువులు, కుంటలు, జలాశయాల్లో కూడా నీళ్లు చేరుతున్నాయి. వర్షాలకు జిల్లాలోని 169 చెరువులు అలుగుపారుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 76.6మి.మీటర్ల వర్షం కురిసింది. నిజామాబాద్ జిల్లాలో సరాసరి 4 సెం.మీ వర్షం కురిసింది. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి.

మూసీ ఉధృతి.. నిలిచిన రాకపోకలు

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : భారీ వర్షంతో మూసీ పరవళ్లు తొక్కుతున్నది. హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షంతో పాటు భూదాన్‌పోచంపల్లి మండలంలో 35.6 మీ.మీ, బీబీనగర్‌లో 31.6 మీ.మీటర్ల వర్షం కురవడంతో మూసీకి వరద ఉధృతి పెరిగింది. దీంతో పిలాయిపల్లి, మక్తఅనంతారం, భట్టుగూడెం- పెద్దరావులపల్లి, జూలూరు -రుద్రవెల్లి మధ్యన రాకపోకలు నిలిచిపోయాయి. బీబీనగర్ నుంచి పోచంపల్లికి వెళ్లే అవకాశం లేకుండా పోయింది. ఓఆర్ఆర్ లేదా హైదరాబాద్ పెద్ద అంబర్‌పేట నుంచి వెళ్లాల్సి వచ్చింది. పెద్దరావులపల్లి వంతెనపై నుంచి మూసీ పరవళ్లు తొక్కుతున్నది.



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్-ఫకీర్‌కొండాపూర్ మధ్య పొంగి పొర్లుతున్న వాగు



యాదాద్రి భువనగిరి జిల్లా పిలాయిపల్లి - మక్తఅనంతారం మధ్య పొంగుతున్న మూసీ

ప్రాజెక్టుల ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, నీటి నిల్వ వివరాలు



(జూన్1 నుంచి ఇప్పటివరకు 511.841టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలిశాయి)

కృష్ణా బేసిన్

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తినీటిమట్టం (అడుగుల్లో)	ప్రస్తుతనీటిమట్టం (అడుగుల్లో)	పూర్తిసామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుతం (టీఎంసీల్లో)
ఆల్మట్టి	6871	1003	1705	1703.58	128.72	121.92
నారాయణపూర్	1145	3941	1615	1612.34	37.646	33.99
జూరాల	1446	2152	1045	1038.45	9.66	5.973
తుంగభద్ర	12968	957	1633	1620.28	100.86	58.98
శ్రీశైలం	1525	30	885	782.80	215.807	21.45
నాగార్జునసాగర్	766	766	590	500.10	312.045	115.47
పులిచింతల	7912	0	175	123.03	45.77	4.56
ప్రకాశం బ్యారేజీ	9809	9809	56.75	55.85	3.070	2.78

గోదావరి బేసిన్

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తినీటిమట్టం (అడుగుల్లో)	ప్రస్తుతనీటిమట్టం (అడుగుల్లో)	పూర్తిసామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుతం (టీఎంసీల్లో)
జైక్వాడ్	4685	240	1522	1514.93	102.732	75.58
కడెం	6376	6160	700	698.20	7.6	7.14
ఎస్సారెస్పీ	2054	377	1091	1068.80	90.313	26.65
సింగూరు	1260	245	1717.93	1710.3	29.91	19.25
నిజాంసాగర్	400	68	1405	1384.50	17.803	2.271
ఎల్లంపల్లి	5209	660	485	475.23	20.175	12.503
లోయర్‌మానేరు	0	129	920	893.45	24.07	7.313
ధవళేశ్వరం	177041	176115	45	45	2.93	2.93



చెన్నై నగరంలో కొలువుదీరిన పుచ్చకాయల గణపతి. పర్యావరణ సన్నిహితంగా వినాయకుల విగ్రహాలను రూపొందించాలన్న పిలుపు మేరకు నిర్వాహకులు మొత్తం పుచ్చకాయలతోనే ఈ వినాయకుడిని రూపొందించారు.

బీహార్‌కు 500 కోట్ల తక్షణసాయం

- ముంపు జిల్లాల్లో ప్రధాని పర్యటన
- వరదబాధిత రాష్ట్రాన్ని ఆదుకుంటామని హామీ

పూర్ణియా(బీహార్), ఆగస్టు 26: వరదలకు అతలాకుతలమైన బీహార్ రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూ.500 కోట్ల తక్షణసాయాన్ని ప్రకటించారు. వరద నష్టాల అంచనాకు త్వరలో కేంద్రబృందాన్ని రాష్ట్రానికి పంపిస్తామని, వరదలకు మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సాయం అందిస్తామని కూడా ప్రకటించారు. బీహార్‌లో వరదలకు గురైన కొన్ని జిల్లాల్లో శనివారం ఆయన పర్యటించారు. విమానంలో ప్రయాణించి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. బీహార్ సీఎం నితీశ్ కుమార్, డిప్యూటీ సీఎం సుశీల్‌మోదీ, ఉన్నతాధికారులు ఆయన వెంట ఉన్నారు. తరువాత ఆయన వారితో విమానాశ్రయంలోనే సమీక్షా సమావేశం నిర్వహించి బీహార్‌కు వీలైనంతగా సాయం చేస్తామని హామీ ఇచ్చారని ప్రధాని కార్యాలయం తెలిపింది. పంట నష్టాలను అంచనా వేసేందుకు వెంటనే సిబ్బందిని పంపించాలని బీమా కంపెనీలను ప్రధాని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల బీహార్‌లోని 19 జిల్లాల్లో వరదలు రాగా, వాటిలో 13 జిల్లాలు బాగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరదలకు మరణించినవారి సంఖ్య 418కి చేరింది. 19 జిల్లాల్లోని 1.67 కోట్ల మంది కష్టాలపాలయ్యారు. గత నెల 27న బీజేపీతో కలిసి నితీశ్‌కుమార్ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ప్రధాని మోదీ బీహార్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి.



ముంపు ప్రాంతాల పరిశీలన సందర్భంగా విమానంలో ప్రధాని మోదీకి వరద బాధిత ప్రాంతాల గురించి వివరిస్తున్న బీహార్ సీఎం నితీశ్‌కుమార్

అంతరాల్లేని సమాజమే 'డేరా' లక్ష్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 26: కుల వివక్ష, సామాజిక అంతరాలను భరించలేని వారికి ఆసరాగా నిలిచిన సంక్షేమ, ఆధ్యాత్మిక సంస్థే డేరా సచ్చా సౌదా (డీఎస్ఎస్). ఇది పంజాబ్, హర్యానాలో దళితులను, వెనుకబడినవారిని ఏకంచేసింది. వివక్షను ఎదుర్కొంటున్న వారికి ఆశ్రమాలతో భరోసా కల్పించింది. సార్వజనీన సోదరత్వమే ఈ సంస్థ లక్ష్యం. లాభాపేక్షలేని డేరా సచ్చా సౌదా సంస్థను 29 ఏప్రిల్ 1948లో మస్తానా బలుచిస్థాని అముకురెజుద్దిన్ ఖాన్ అనే సాధువు స్థాపించారు. మానవతా సిద్ధాంతం, ఆచరణతత్వం, పర్యావరణవాదం, లౌకికవాదం, డ్రగ్ రిహాబిలిటేషన్, శాకాహారమే తీసుకోవాలన్నది డీఎస్ఎస్ ఉద్దేశాలు. సంస్థ హెడ్ క్వార్టర్స్ హర్యానాలోని సిర్సా ప్రాంతంలో ఉన్నది. సంస్థలో ఎలాంటి కులాలు ఉండవు. డీఎస్ఎస్‌లో సభ్యులైన వారు ప్రార్థనలు చేసుకునేందుకు 'నామ్ చర్చా ఘర్'లను ఏర్పాటు చేశారు. ధనిక, పేద తేడాల్లేకుండా ఇక్కడ అందరినీ ఒకేవిధంగా చూస్తారు. ఫలితంగా వివక్షను ఎదుర్కొనే లక్షలాది మందికి ఇది వేదికయింది. క్రమంగా వీటిని యూనిట్‌లుగా మార్చారు. ప్రతి యూనిట్‌ను నడిపించేవారిని భంగీదాస్‌గా పిలుస్తారు. సిర్సాలో అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన దవాఖానలో సభ్యులకు వైద్యసేవలు అందుతాయి. ప్రజలకు సబ్సిడీపై నాణ్యమైన ఆహారాన్ని కూడా అందిస్తారు. డీఎస్ఎస్ ఆసియా-పసిఫిక్, మధ్యతూర్పు, ఉత్తరాది యూరోపియన్, ఉత్తర అమెరికాలోనూ పనిచేస్తున్నది. డేరా సచ్చా సౌదా ఆధ్వర్యంలో 46 ఆశ్రమాలు నడుస్తున్నాయి. దీని బ్రాంచీలు అమెరికా, కెనడా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, బ్రిటన్‌లోనూ ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆరు కోట్ల మందికిపైగా డీఎస్ఎస్‌ను అనుసరిస్తున్నారు. దీనికి సెక్రటరీ జనరల్‌గా విపస్సానా ఇన్సాన్ పనిచేస్తున్నారు. వారసుడిగా (సక్సెస్సార్) షా సత్నామ్ సింగ్ వ్యవహరిస్తున్నారు. సంస్థకు ప్రస్తుత నాయకుడిగా గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ ఉన్నారు. 'ధన్ ధన్ సద్గురు తేరా హై ఆస్రా' అనే నినాదంతో డీఎస్ఎస్ ముందుకెళ్తున్నది. భక్తుల నుంచి డబ్బుకు సంబంధించి ఎలాంటి వితరణలు స్వీకరించదు.



శుక్రవారం పంచ్‌కుల వద్ద సీబీఐ కోర్టు సమీపంలో భారీగా గుమిగూడిన డేరా బాబా మద్దతుదారులు

ఇటు నటన.. అటు ఆధ్యాత్మికం



డేరా బాబా గుర్మీత్ సింగ్‌ను హెలికాప్టర్‌లో జైలుకు తరలిస్తున్న పోలీసులు

న్యూఢిల్లీ, ఆగస్టు 26: రాజస్థాన్‌లోని శ్రీ గురుసర్ మోదియా గ్రామంలో 15 ఆగస్టు 1967లో జన్మించిన గుర్మీత్ రాం రహీం సింగ్ డేరా సచ్చా సౌదా(డీఎస్ఎస్)కు 1990 నుంచి నాయకత్వం వహిస్తున్నాడు. డీఎస్ఎస్ బాధ్యతలు స్వీకరించిన మూడో వ్యక్తి గుర్మీత్. వృత్తి రీత్యా ఆధ్యాత్మిక గురువు, సామాజిక సంస్కర్త, నటుడు, డైరెక్టర్, సింగర్ అయిన గుర్మీత్‌కు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. అందులో ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. పంజాబ్ కాంగ్రెస్ నాయకుడైన హర్మీందర్ సింగ్ జస్సి కుమార్తెను గుర్మీత్ కుమారుడు జస్మీత్ వివాహం చేసుకున్నారు.

రాజకీయ సంబంధాలు: గుర్మీత్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువగా మద్దతు తెలుపుతుండేవాడు. 2007లో జరిగిన పంజాబ్ రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాడు. 2014లో జరిగిన హర్యానా రాష్ట్ర ఎన్నికలకు ముందు గుర్మీత్‌ను పొగుడుతూ ప్రధాని మోదీ ప్రసంగించారు. అనంతరం గుర్మీత్ హర్యానా ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలిపాడు. 2015 ఢిల్లీ రాష్ట్ర ఎన్నికల్లోనూ బీజేపీకి బహిరంగంగా మద్దతు ప్రకటించాడు. 2015 బీహార్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలుపడమే కాకుండా ఆయన మద్దతుదారులు బీజేపీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. గుర్మీత్ బుల్లెట్ ప్రూఫ్ ల్యాండ్ క్రూజర్, ఖరీదైన కారుల్లో తిరుగుతాడు. పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ఆయనను అనుసరిస్తుంటారు. మూడు సినిమాల్లో నటించడంతోపాటు డైరెక్టర్‌గా, నిర్మాతగా వ్యవహరించాడు. మూడు హత్యకేసుల్లో నిందితునిగా ఉన్నాడు.

ఏటీఎంలకు చేరని కొత్త రూ.200 నోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 26: పసుపు రంగులో ఉండే కొత్త రూ.200 నోట్లు శుక్రవారం ఎంపిక చేసిన ఆర్బీఐ బ్రాంచిలకు చేరుకున్నాయి. కానీ సాంకేతిక కారణాలతో ఏటీఎంలలో అందుబాటులోకి రాలేదు. ఈ నోటు రూ.500 కంటే చిన్నదిగా ఉండటంతో.. ఏటీఎంలో కొత్త క్యాష్ హోల్డింగ్ క్యాసెట్లను అమర్చాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతున్నదని, ఇవి అందుబాటులోకి రావడానికి కనీసం నెల రోజుల సమయం పడుతుందని అధికారులు చెప్తున్నారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా నగరాలతోపాటు మరికొన్ని బ్యాంకులకు రిజర్వ్‌బ్యాంకు ఈ కొత్త నోట్లను పంపిణీ చేసింది. నోట్ల రద్దు తర్వాత ప్రవేశ పెట్టిన నాలుగో కొత్త నోటు ఇది. 1000, 500 రూపాలయ నోట్లు రద్దు చేసిన తర్వాత కొత్త 2000, 500ల రూపాయల నోట్లను ప్రవేశపెట్టారు. ఇటీవల రూ.50 నోట్లును మార్కెట్లోకి తీసుకొచ్చారు. కొత్త రూ.200 నోట్లను భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏదైనా ఒక ఇతివృత్తాన్ని తీసుకొని ముద్రిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన రూ.200 నోట్లపై సాంచి స్థూపాన్ని, పక్కనే అశోకుడి స్తంభంలోని జాతీయ చిహ్నాన్ని ముద్రించారు.

మనీ ల్యాండరింగ్ కేసులో ఖురేషి అరెస్ట్

న్యూఢిల్లీ, ఆగస్టు 26: మనీ ల్యాండరింగ్ కేసులో వివాదస్పద మాంసం ఎగుమతిదారు మోహిన్ అక్తర్ ఖురేషీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. విదేశాల్లో అక్రమంగా ఆస్తులు కలిగి ఉండటం, వాటి సమాచారాన్ని ఆదాయపు పన్ను శాఖకు తెలుపకపోవడంతో ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్ గతంలో కేసు నమోదు చేసింది. ఈ విషయంపై దృష్టి సారించిన ఈడీ ఖురేషి మనీ ల్యాండరింగ్‌కు పాల్పడినట్లు గుర్తించి తాను కూడా కేసు నమోదు చేసింది. అయితే విచారణలో భాగంగా పలుసార్లు ప్రశ్నించినప్పటికీ అతడు సహకరించడం లేదని, ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి విచారణ సందర్భంగా అరెస్టు చేశామని ఈడీ అధికారులు తెలిపారు. పన్ను ఎగవేత, మనీ ల్యాండరింగ్, అవినీతి కేసుల్లో ఐటీ, సీబీఐ విచారణలను కూడా ఖురేషి ఎదురుకుంటున్నారు.

27 మందిని చంపిన బొకొహరామ్ తీవ్రవాదులు

మైదుగురి, ఆగస్టు 26: నైజీరియాలో బొకొహరామ్ తీవ్రవాదుల హింస కొనసాగుతూనే ఉన్నది. గత బుధవారం నుంచి తీవ్రవాదులు బోర్నో రాష్ట్రంలోని పలుగ్రామాలపై విరుచుకుపడి 27 మందిని చంపారని స్థానికులు తెలిపారు. తీవ్రవాదులను అణిచివేయడానికి ప్రభుత్వం మరింత పకడ్బందీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిదేండ్ల నుంచి బొకొహరామ్ తీవ్రవాదులు 20,000లకు పైగా ప్రజలను చంపినట్లు పోలీసులు చెప్పారు.

ఉద్రిక్తతకు దారితీస్తున్న ఉత్తరకొరియా

- మూడు క్షిపణుల ప్రయోగం

టోక్యో, ఆగస్టు 26: ఉత్తరకొరియా మరోసారి వివాదానికి తెరలేపింది. కయ్యానికి కాలుదువ్వేలా కొరియా ద్వీపకల్పం, జపాన్ నడుమ శనివారం ఉదయం మూడు క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఉత్తరకొరియా, అమెరికా మధ్య మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. అమెరికా, దక్షిణాకొరియా మిలిటరీలు ఇటీవల యుద్ధ విన్యాసాలు చేసిన నేపథ్యంలో.. ఉత్తరకొరియా వీటిని ప్రయోగించింది. దాడులకు సిద్ధమని చెప్తూ బలాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నది. ఉత్తరకొరియా ప్రయోగించిన క్షిపణుల్లో ఒకటి, మూడో క్షిపణి ఆకాశంలోకి ఎగురగానే విఫలంకాగా, రెండోది కొద్దిదూరం ప్రయాణించాక పేలిపోయిందని హవాయిలోని అమెరికాకు చెందిన పసిఫిక్ కమాండ్ పేర్కొన్నది.

ఆధార్ సమాచారాన్ని తస్కరించిన సీఐఏ?

- వికీలీక్స్ ట్వీట్

చెన్నై, ఆగస్టు 26: ప్రతిష్ఠాత్మక ఆధార్ డాటాబేస్‌ను అమెరికా కేంద్ర దర్యాప్తు సంస్థ(సీఐఏ) తస్కరించిందని వికీలీక్స్ సంచలన ప్రకటన చేసింది. ఈ మేరకు శుక్రవారం ట్వీట్ చేసింది. తస్కరణకుగాను అమెరికాకు చెందిన క్రాస్‌మ్యాచ్ టెక్నాలజీస్ సహకారాన్ని తీసుకున్నదని తెలిపింది. ఆధార్ నమోదుకు ఉపయోగించిన బయోమెట్రిక్ పరికరాల్లో కొన్నింటిని క్రాస్‌మ్యాచ్ టెక్నాలజీస్ తయారు చేసిందని, ఈ నేపథ్యంలో దీని సహకారంతో ఆధార్ డాటాబేస్‌ను సీఐఏ తస్కరించిందని వికీలీక్స్ పేర్కొంది. మరోవైపు ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వ అధికారులు తోసిపుచ్చారు. ఆధార్ డాటాబేస్ తస్కరణకు గురైందన్న ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు.

బకింగ్‌హామ్ ప్యాలెస్ ముందు తల్వార్‌తో హల్‌చల్

లండన్, ఆగస్టు 26: లండన్‌లోని బ్రిటన్ రాణి ఎలిజిబెత్-2 నివాస భవనం బకింగ్‌హామ్ ప్యాలెస్ ముందు ఓ వ్యక్తి తల్వార్‌తో హల్‌చల్ చేశాడు. శనివారం భవనం ముందు నిషేధిత ప్రాంతంలోకి కారుతో చొచ్చుకొచ్చిన అతడిని పోలీసులు అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించారు. అతడు వెంటనే తన వద్ద ఉన్న తల్వార్‌తో భద్రతాసిబ్బందిపై దాడి చేశాడు. దీంతో పోలీసులు అతడిని నిలువరించి అరెస్టు చేశారు. ఈ ఘటనలో ముగ్గురు పోలీసులకు గాయాలయ్యాయి. దాడి వెనుక ఉగ్రవాద చర్య ఉన్నదా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు బ్రసెల్స్‌లో ఓ సైనికుడిపై కత్తితో దాడి చేసిన వ్యక్తిని భద్రతాసిబ్బంది హతమార్చారు. సెంట్రల్ బ్రసెల్స్‌లో భద్రతా విధులు నిర్వర్తిస్తున్న సైనికుల వద్దకు ఓ వ్యక్తి కత్తితో పరుగెత్తాడు. ఓ సైనికునిపై కత్తితో దాడి చేయగానే అప్రమత్తమైన మిగతా సైనికులు కాల్పులు జరిపారు. దీంతో అతడు హతమయ్యాడు.



ఢిల్లీలో శుక్రవారం జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో జస్టిస్ దీపక్ మిశ్రాతో కరచాలనం చేస్తున్నసుప్రీం చీఫ్ జస్టిస్ జేఎస్ ఖేహర్; తదుపరి చీఫ్ జస్టిస్‌గా దీపక్ మిశ్రా బాధ్యతలు చేపట్టనున్నారు.